302936

సుఖకరమైన పంటలకు! అధిక లాభాలకు!
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20-20
మీకు కావలసిన గ్రోమోర్ ఎరువులను ఈ బోర్డు ప్రక్కనుండే మా డిపో జాబితాలతో నేరే సంప్రదించండి.
గ్రోమోర్ ఎరువులు

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd H NO 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55. సంచిక 173

విజయవాడ, మంగళవారం 24—9—1968 THE ANDHRAPATRIKA ఉదయం *** 8 పుటలు : 12 పైసలు

కాఫీని ప్రేమించేవారికి ఒక మధురప్రసాదం..
సిరిటోన్
అప్పుడు మనోహరమైన కాఫీతో కూడ లభిస్తున్నది!
ఈ ఇన్సు అపార పరిమళం మేలుకొలిపే ఆకర్షణాలు రోజు సిరిటోన్ (కాఫీ) సంతృప్తిపరుస్తుంది.
సిరిటోన్ పుష్కలమైన కోకోతో కూడ లభిస్తున్నది.

దేశంలో తక్కువగా బియ్యం సేకరణకు ముఖ్యమంత్రులసభ సిఫార్సు

ఖరీఫ్ పంటల సేకరణ ధర తగ్గించరాదని అభిప్రాయం

రాష్ట్రాల వారీగా సేకరణ ధరలు నిర్ణయానికి

ధాన్య సేకరణ ధరలు: రాష్ట్రాలమధ్య తేడాల తగ్గింపు

వ్యవసాయ ధరల కమిషన్ సిఫార్సు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: ఖరీఫ్‌ధాన్యం సేకరణ ధరలలో వివిధ రాష్ట్రాలమధ్య తేడాలను బాగా తగ్గించాలని వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ తన నివేదికలో సూచించింది.

ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న ముఖ్యమంత్రుల సమావేశం నేడు యీ నివేదికను పరిశీలిస్తున్నది.

ధాన్యం సేకరణ ధరలు, క్వింటాలు 1కి రు 45 కోట్లు— రు 53 కోట్లు మధ్యలో ఉండాలని కమీషన్ సిఫార్సు చేసిన దానిని బట్టి, ఆంధ్ర, హర్యానా, మద్రాసు, మైసూరు, ఒరిస్సా, పంజాబ్ రాష్ట్రాలలో గత ఏడాది సేకరణ ధరలు మార్చేసీ లేకుండా అలాగే ఉండాలని అర్థం అవుతున్నది.

మిగిలిన రాష్ట్రాల విషయంలో, నాల్గు నుంచి 6 శాతం మేరకు సేకరణ ధరలు తగ్గించాలని సిఫార్సు చేయబడింది.

వివిధ రాష్ట్రాలకు ధాన్యం (స్టాండర్డ్ రకాలు) సేకరణ ధరలను కమిషన్ యీ క్రింది విధంగా సిఫార్సు చేసింది.

కడచిన 1967—68 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన ధరలు బ్రాకెట్‌లో ఇవ్వబడినవి.

ఆంధ్రప్రదేశ్ రు 46 (46), అస్సాం రు 53 (రు. 56.25), బీహార్ రు 53 (రు56 25), గుజరాత్ రు 53 (రు55), హర్యానా రు. 52.50 (రు 52.50), కేరళ రు 53 (రు 56.25), మధ్యప్రదేశ్ రు 5 2 50 (రు 56), మహారాష్ట్ర రు. 53 (రు 56) మద్రాసు రు 45 (రు.45), మైసూరు రు45 (రు45), ఒరిస్సా రు 48 (రు 48) పంజాబ్ రు 52.50 పై (రు 52 50), ఉత్తరప్రదేశ్ రు 53 (రు 56 25) పశ్చిమ బెంగాల్ రు 53 (రు 56 25)

విడివిడిగా చర్చలకు నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:

దేశంలో ఈ ఏడాది సేకరించవలసిన బియ్యంకోటాను వ్యవసాయ పరుకుల ధరల నిర్ణయ సంఘం సిఫార్సు చేసినట్లు 4 లక్షల టన్నులకు బదులు 32 లక్షల టన్నులుగా మాత్రమే నిర్ణయించాలని నేడు ఇక్కడ జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం అభిప్రాయపడింది.

ఖరీఫ్ పంటల సేకరణ ధరలు గత ఏడాదికంటే తగ్గించడానికి వీలు లేదని కూడా ముఖ్యమంత్రులు స్పష్టంచేశారు.

అయితే ఏ రాష్ట్రానికి సేకరణ ధర ఎంతగా ఉండాలనేది వచ్చేవారంలో ఆయా రాష్ట్రాల ప్రతినిధులతో కేంద్ర ఆహార మంత్రి సమాలోచనలు జరిపి నిర్ణయిస్తారు.

ముఖ్యమంత్రుల నేటి సమాలోచనలు సమాప్తమైన మీదట కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ విలేఖరులతో మాట్లాడుతూ పై విషయాలను వెల్లడించారు.

కేంద్ర ఆహారమంత్రి హెచ్చరిక

ధాన్యాలను వీలైనంత అధికంగా సేకరించడానికి గాను రైతులపై లెవీ విధించే అవకాశాన్ని పునఃపరిశీలించవలసినదిగా రాష్ట్రాలను కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్జీవన్‌రాం కోరారు.

అయితే సేకరణ విధానాన్ని నిర్ణయించుకొనే బాధ్యతను రాష్ట్రాలకే వదలి పెడ్తామన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రులు,ఆహార మంత్రుల సమావేశాన్ని నేడు ఇక్కడ శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రారంభిస్తూ, ఉత్పత్తిదారులపై లెవీ విధించడం ప్రజానురంజక చర్య కాకపోయినప్పటికీ, సేకరణ ఖచ్చితంగా జరగడానికి ఇదొకటే పద్ధతి అని వ్యవసాయ వస్తువుల ధరల నిర్ణాయక సంఘం చెప్పిన విషయంతో తాము ఏకీభవిస్తున్నామన్నారు. అయితే, సేకరణ విధానాన్ని నిర్ణయించుకునే బాధ్యతను తాము తుదకు రాష్ట్రాలకే వదలి వేయగలమన్నారు.

1970—71 నాటికి ఆహారరంగములో స్వయంపోషకత్వాన్ని సాధించలేకపోతే దేశానికి సిగ్గుచేటు అన్నారు.

ఈ లక్ష్యాన్ని సాధించడానికి రెండు రంగాలలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను కోరారు.

1. నీటి వనరులన్నిటినీ వినియోగంలోనికి తెచ్చి, ఏడాదికి రెండు అవసరమైతే మూడు పంటలు పండించి అయినా ఉత్పత్తిని పెంచడానికి కృషి జరపాలి, 2. అమ్మకానికి వీలైనంత అధికంగా ఆహారధాన్యాలను సేకరించాలి.

భారతదేశంలో వ్యవసాయ విస్తరణం వాస్తవమైనదేనని చెబుతూ, ఈ ఏడాది దేశంలో కొన్ని ప్రాంతాలలో వర్షాభావంవల్ల నెలకొన్న పరిస్థితివల్ల అధికోత్పత్తికి మరింత చప్పుడంతో చర్యలు తీసుకొనడానికి పూనుకోవాలని శ్రీ జగ్జీవన్‌రాం కోరారు.

సమంజసమైన స్థాయిలో ఆహార ధరలను స్థిరీకరణ చేయవలసిన అవసరాన్ని పేర్కొంటూ, ఇది జరుగకపోతే, ఆర్థిక వ్యవస్థకు అంతటికీ ముప్పు వాటిల్లవచ్చునన్నారు.

ఖరీఫ్ పంటలకు వ్యవసాయ వస్తు ధరల నిర్ణాయక సంఘం నిశ్చయించిన సేకరణ ధరలను ప్రస్తావించి, గత ఏడాది ధరల కన్నా ఇవి బాగా తక్కువగా లేవన్నారు. తగ్గింపులు నామమాత్రమైనవనీ, పైగా వివిధ రాష్ట్రాల మధ్య తేడాలను తగ్గించడానికి కూడా ఇవి ఉద్దేశించబడినవనీ అన్నారు.

చక్కెర విధానం

చక్కెరపై పాక్షిక కంట్రోల్ విధానం పనిచేస్తున్నతీరునుకూడా శ్రీ జగ్‌జీవన్‌రాం వివరించి, ఈ విషయంలో మరే ప్రత్యామ్నాయ విధానాన్ని అయినా చాలా జాగ్రత్తగా ఎన్నుకోవలసి ఉన్నదని హెచ్చరించారు.

క్రిందటి నెలలో వనస్పతి ఉత్పత్తిదారులు ఏక పక్షంగా ధరలు పెంచడాన్ని ప్రస్తావించి, (ఇందువల్ల ప్రభుత్వం కంట్రోల్ ధరలను నిర్ణయించింది.), సరఫరా లోటును అవకాశంగా తీసుకోనివ్వమన్నారు.

వనస్పతి పారిశ్రామికవేత్తల దృక్పథం మారితే తప్ప, ఈ వ్యాపారానికి, వనస్పతి పంపిణీకి లైసెన్సింగ్ ఇచ్చే పద్ధతిని అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

(యు.ఎస్.ఐ.)

కేంద్ర ఉక్కు, ఖనిజ, లోహాల శాఖామంత్రి శ్రీ పి. సి. చెక్కి, (ఎడమనుంచి రెండవవారు) ఈనెల 17 వ తేదీన కొత్త ఆయ సేతర లోహాల సలహామండలి సమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రధాని బ్రెజిల్ చేరిక

రియోడిజనీరో, సెప్టెంబరు 23 భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి స్థానిక కాలమానం ఉదయం 7—30 గంటలకు (భారత కాలమానం సాయంకాలం 6 గంటలకు) ఇక్కడకు చేరుకున్నారు. నేటి నుంచి ఆమె లాటిన్ అమెరికా దేశాలలో పర్యటన ప్రారంభం అవుతుంది.

శ్రీమతి ఇందిరాగాంధి నాలుగు రోజులు బ్రెజిల్‌లో పర్యటిస్తారు

విదేశాంగమంత్రి జోసే మగల్‌హాస్ పింటో ప్రధానికి స్వాగతం చెప్పారు

న్యూయార్కులో వీడ్కోలు

న్యూయార్కు, సెప్టెంబరు 23 భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి గత రాత్రి ఇక్కడనుంచి బ్రెజిల్ బయల్దేరి వెళ్లారు.

దక్షిణ అమెరికా, కారిబియన్ దేశాలలో భారత ప్రధాని పర్యటన బ్రెజిల్‌తో ప్రారంభమవుతుంది.

ఎయిర్ ఇండియా సంస్థకు చెందిన 707 బోయింగ్ విమానం (వార్టర్డ్)లో ప్రయాణం చేస్తున్న శ్రీమతి ఇందిరాగాంధి ఉరుగ్వే, అర్జెంటీనా, చిలీ, పెరూ, కొలంబియా, మెక్సికో, ట్రినిడాడ్, టొబాగో, గయానాలను కూడా సందర్శిస్తారు

శ్రీమతి గాంధి పోలీసు కాపలాతో ఇక్కడి కెనెడీ విమానాశ్రయానికి వచ్చి ఎయిర్ ఇండియాకు చెందిన మహారాజా విశ్రాంతి మందిరంలోనికి వెళ్లారు. తరువు శుభాకాంక్షలు తెలుపడంకోసం అక్కడ చేరిన భారతీయులను తదితరులను ఆమె పలకరించారు.

వాషింగ్టన్‌లోని భారత రాయబారి నవాబ్‌అలీయావర్‌జంగ్, సమితిలోని భారతీయ రాయబారి శ్రీ పార్థసారథి గార్లతో పాటు భారత ప్రధాని వెడుతున్న దేశాలకు చెందిన రాయబారులుకూడా కెనెడీ విమానాశ్రయానికి వచ్చారు

శ్రీమతి ఇందిరాగాంధి బ్రెజిల్ వెడుతూ మొన్న మధ్యాహ్నం ఇక్కడ కెనెడీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగారు

తాను ఇక్కడకు రావడం సంతోషదాయకంగా ఉందన్నారు. భారత రాయబారి తోటి యావర్‌జంగ్, సమితిలోని భారత రాయబారి శ్రీ పార్థసారథి, అమెరికా అతిథి మర్యాదల ప్రధానాధికారి శ్రీ బిడిల్ డ్యూక్ ప్రభృతులు ఆమెకు స్వాగతం ఇచ్చారు.

ముదురు గులాబీ రంగు చీర ధరించిన శ్రీమతి ఇందిరాగాంధి చేత గులాబీ పూలగుచ్చాన్ని పట్టుకుని పోటోగ్రఫర్లు పోటోలు తీసుకోడానికి కొద్ది సేపు నిలబడి, ఆనంతరం కార్లైల్ హోటల్‌కు వెళ్లారు.

విదేశీసహాయం రానిచో స్వంత వనరులపైనే 4వ ప్రణాళిక

మొరార్జీ స్పష్టీకరణ: కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల సభలో పాల్గొనేందుకు లండన్ పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23:

విదేశసహాయం అందనిచోటలో మన స్వంత వనరులపైనే నాల్గవ ప్రణాళికను రూపొందించుకోవలసి వుంటుందని ఉప ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ విలేఖరులకు తెలియజేశారు

కామన్వెల్తు దేశాల ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకై లండన్ బయలుదేరి వెళ్లడానికి ముందు శ్రీ దేశాయ్‌ని విమానాశ్రయంలో పత్రికా విలేఖరులు ఈ ఏడాది అమెరికా విదేశ సహాయం 161 కోట్ల 90 లక్షల డాలర్లకు తగ్గిస్తూ అమెరికన్ కాంగ్రెసు విధించిన కోతవల్ల భారత్ నాల్గవ ప్రణాళిక ఎంత మేరకు దెబ్బతింటుందని ప్రశ్నించారు.

శ్రీ దేశాయ్ సమాధానమిస్తూ అమెరికన్ కాంగ్రెసు విదేశీ సహాయ కార్యక్రమంలో కోత విధిస్తే, సహజంగానే ఇతర దేశాలకు అమెరికా సహాయం తగ్గగలదని అన్నారు. "నాల్గవ ప్రణాళికలో మనం అధికంగా మన సైనే ఆధారపడాలి. విదేశీ సహాయం తగ్గితే దేశంలో లభ్యమయ్యే వనరులతోటే మన కార్యక్రమం రూపొందించుకోవాలి" అని ఆయన చెప్పారు.

మీ అమెరికా పర్యటన సందర్భంలో పి.ఎల్. 480 సహాయంలో మిగిలిన భాగం సత్వరంగా అందజేయాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరతారా ? అని ప్రశ్నించగా, తాను కోరబోనని ఆయన సమాధానం చెప్పారు.

కామన్వెల్తు ఆర్థిక మంత్రుల మహాసభలో పాల్గొనేందుకు తాను లండన్ వెడుతున్నానని, ఆ తర్వాత అంతర్జాతీయ ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంకు సమావేశాలలో పాల్గొనేందుకు తాను వాషింగ్టన్ వెడతానని ఆయన తెలిపారు.

స్టెర్లింగ్ ప్రాంతాన్ని పటిష్టం చేసేందుకు భారత్ ఇచ్చే సలహా ఏమిటని ప్రశ్నించగా, ఈ సూచన చేయవలసినది బ్రిటిష్ ప్రభుత్వమని దేశాయ్ బదులు చెప్పారు. దీనికి గాను బ్రిటన్ ఈవరకే ఒక పథకాన్ని రూపొందించి, ప్రకటించిందన్నారు.

శ్రీ దేశాయ్‌కి విమానాశ్రయంవద్ద ఆయన మంత్రివర్గ సహచరులు శ్రీయుతులు వై. బి. చవాన్, జె. ఎల్. హాతీ, కె. కె. షా, కె.సి. పంత్, డాక్టర్ చంద్రశేఖర్ పెక్కుమంది పార్లమెంటు సభ్యులు, ఆర్థికమంత్రిత్వశాఖ అధికారులు వీడ్కోలు చెప్పారు.

3 పైసల మనియార్డరు ఫారాలు

డిసెంబరు 31 వరకు ఉపయోగించవచ్చునని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: 1968 జులై 1కి ముందు మూడు పైసల రేటుకు అమ్మబడిన మనియార్డరు ఫారాలు మరో మూడు నెలలపాటు అనగా డిసెంబరు 31 తేదీవరకు, తపాలాకార్యాలయాల్లో స్వీకరించబడతవని తెలుస్తున్నది.

ఎట్టి మనియార్డరు ఫారాలు ఉపయోగించినప్పుడు మనియార్డరు కమీషన్‌లో 3 పైసలు మాత్రమే తగ్గింపు జరుగుతుంది.

కచ్ తీర్పుపై స్టే నిరాకరణ

దరఖాస్తు కొట్టివేస్తూ సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23—కచ్ తీర్పును అమలు చేయకుండా స్టే ఇవ్వాలని శ్రీ శివకుమార్ శర్మ పెట్టిన దరఖాస్తును సుప్రీంకోర్టు నేడు తోసి పుచ్చింది.

శాసనం లేకుండా దేశంలోని ఏ ప్రాంతాన్ని అయినా మరో దేశానికి అప్పగించరాదన్న కారణంగా కచ్ అవార్డు వెల్లడని శ్రీ శర్మ రిట్ దరఖాస్తును దాఖలు చేశారు. దీనితో పాటుగా ఈ తీర్పు అమలుపై స్టే ఇవ్వాలన్న దరఖాస్తును కూడా ఆయన కోరారు.

భారత దేశంలోని ఏ ప్రాంతాన్నీ కూడా ఈ తీర్పు ద్వారా బదిలీ చేయడం అన్న ప్రశ్న లేదని వాదించి, స్టే పిటిషనును భారత ప్రభుత్వం వ్యతిరేకించింది.

(యు. ఎస్. ఐ.)

—:o:—

"అవిధేయత సహించనం"

కాంగ్రెసు శాసన సభ్యులకు విజలింగప్ప హెచ్చరిక

హిస్సార్, సెప్టెంబరు 23: అధిష్ఠాన వర్గాన్ని ధిక్కరిస్తున్నందుకు కాంగ్రెసు శాసనసభ్యులను అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప మందలించారు. అధిష్ఠానవర్గాన్ని వ్యతిరేకించినవారికి కాంగ్రెసులో స్థానం లేదు అన్నారు. తాము అధ్యక్షులుగా ఉన్నంత వరకు క్రమశిక్షణ లేని శాసనసభ్యులను సహించబోమని ఆయన బహిరంగసభలో పేర్కొన్నారు. ఏది ఏమి జరిగినా హర్యానా ముఖ్యమంత్రిగా శ్రీ బన్సీలాల్ ఉంటారని ఆయన చెప్పారు. బన్సీలాల్‌ను ఆయన కొనియాడారు.

తమ రాష్ట్రాలు తమ జాగీరులనుకుంటున్న శాసన సభ్యులను ఆయన మందలించారు. అలాంటి వారికి రాజకీయాలలో స్థానం లేదన్నారు.

హర్యానాలో కాంగ్రెసు విజయం బీహార్, బెంగాల్, పంజాబ్ మధ్యంతర ఎన్నికలకు మంచిదన్నారు.

చక్కెరపై పాక్షిక కంట్రోల్ విధానం కొనసాగింపు

ముఖ్యమంత్రుల సమష్టి అభిప్రాయం: చెరకు ధర పూర్చరాదనికూడా సిఫారసు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 23

చక్కెరపై కంట్రోలును పాక్షికంగా రద్దుచేసి, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాన్ని కొనసాగించడంతో పాటు లెవీ చక్కెర (అంగా రెవన్ చక్కెర) దామాషా పెంచాలని నేడు ఇక్కడి ముఖ్యమంత్రుల సమావేశంలో సమిష్టి అభిప్రాయంవ్యక్తమైంది.

ఈ ఉమ్మడి అభిప్రాయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టిలోఉంచుకుని ఈ వారంలో చక్కెరపై తన విధానాన్ని ప్రకటిస్తుందని కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

చెరకు కనీస ధర ఇప్పటి మాదిరిగానే మణుగుకు రు 2 75 చొప్పున లేదా క్వింటాల్‌కు రు 7 37 చొప్పున కొనసాగుతుంది.

ఉస్మానియా గౌరవ డిగ్రీ

ముఖ్యమంత్రి నిరాకరణ

హైదరాబాదు, సెప్టెంబరు 23 : వచ్చే నెలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని విశ్వవిద్యాలయం వారు తమకు ఇవ్వజూపిన గౌరవ డిగ్రీని స్వీకరించేందుకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిరాకరించారు.

విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా. డి. ఎస్. రెడ్డి, ముఖ్యమంత్రి ఈ సందర్భంలో వ్రాసిన ఒక లేఖను నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో చదివి వినిపిస్తూ, ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాలు ఇవ్వజూపిన డిగ్రీలను స్వీకరించడానికి కూడా ముఖ్యమంత్రి నిరాకరించారని తెల్పారు.

రాష్ట్ర పోలీసు అధికార్ల క్రీడల సమావేశం

హైదరాబాదు, సెప్టెంబరు 23 : ఆంధ్రప్రదేశ్ పోలీసు అధికారుల క్రీడల సమావేశం సెప్టెంబరు 27నుంచి 29వరకుఇక్కడజరుగుతుంది 19 నుంచి 21 వరకు జరగవలసిన ఈ సమావేశాన్ని కేంద్ర సిబ్బంది సమ్మె దృష్ట్యా వాయిదా వేశారు.

బర్తరఫ్ నోటీసులు

హైదరాబాద్‌లో

హైదరాబాదు, సెప్టెంబరు 23 : గత గురువారం నాడు జరిగిన సమ్మెలో పాల్గొన్నందుకుగాను యిక్కడ అకౌంటెంట్ జనరల్ ఆఫీసులో పని చేస్తున్న రెండువందల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులకు రిజిస్టర్డ్ నోటీసులు జారీ అయినవని, అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

అంతర్రాష్ట్ర గజదొంగ అరెస్టు

హైదరాబాద్, సెప్టెంబరు 23.

17 నెలల్లు దోషిగా శిక్ష పొందిన ఒక అంతర్ రాష్ట్ర దొంగను సికింద్రాబాద్ పరిశోధక పోలీసులు గత రాత్రి అరెస్టు చేశారు. ఇళ్ళల్లోకి చొరబడడానికి ఉపయోగించే పరికరాలను అతని వద్దనుంచి స్వాధీనపర్చుకోవడం జరిగింది.

ఆ దొంగపేరు షేక్‌ఇబ్రహీం. అతను మద్రాసుకు చెందినవాడు. అతనికి మారు పేర్లు చాలా వున్నాయి. నిన్న ఒక యింటికి

(మిగతా 1 వ కాలంలో)

కొస్తావెంట మత్స్య సంపద పరిశీలన

కోనసీమనుంచి కృష్ణాపట్నం వరకు సర్వే: మంత్రి శ్రీ సత్యనారాయణరావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 23

కోనసీమ నుంచి కృష్ణాపట్నం వరకు సముద్రతీరంలో చేపలు పట్టే అవకాశాల గూర్చి సర్వే జరిపించవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని మత్స్య శాఖ మంత్రి శ్రీ వెనిశెట్టి సత్యనారాయణరావు నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఈ సర్వే ఆరు మాసాలలో ముగుస్తుందని, అప్పటికి 600 పైచిల్లు ఆంధ్రప్రాంత సముద్రతీరంలో మూడింట రెండు వంతుల సర్వేపూర్తి అవుతుందని మంత్రి అన్నారు. శ్రీకాకుళంనుండి కోనసీమవరకు సర్వేపూర్తి అయింది.

దివిసీమలో మత్స్య పరిశ్రమాభివృద్ధి పథకం ఒకటి రూ48 లక్షల ఖర్చుఅయేది తయారయిందని వ్యవసాయ ఫైనాన్సింగ్ కార్పొరేషన్ మూడింట రెండు వంతుల మొత్తాన్ని అప్పుగా ఇస్తుందని రేపల్లెతాలూకాకూడా యీ పథకంలో భాగం ఉండగలదని అయన చెప్పారు.

ఈ పథకంవల్ల 20 వేల మంది ప్రజలకు 10 గ్రామాలలో 20 మైళ్ళ సముద్ర తీరం కు ఉపయోగ పడగలదని ఆయన అన్నారు.

భీమునిపట్నాన్ని చేపల పట్టడానికి ఉపయోగించే రేవుగా అభివృద్ధి చేయదలచామని కేంద్రప్రభుత్వంతో యీ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నామని అన్నారు.

కృష్ణాపట్నం లైట్ హౌస్

కృష్ణాపట్నం దగ్గర లైటుహౌసును కేంద్రప్రభుత్వం నిర్మిస్తుందని, కొత్తపట్నం, నిజాంపట్నం లేక కొత్తపల్లి దగ్గర జాలరులకు ఉపయోగపడే లైటుహౌసులు ప్రభుత్వం కట్టదలచిందని ఆయన పేర్కొన్నారు.

జాలరులకు పని కల్పించడానికి పస్తావిర్మాణాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. బంధ్రదపురం, కడియంలలోగల పరిశోధన కేంద్రాలలో మూడు కొత్తరకాల చేపలను సృష్టించారని వని మామూలు చేపలకన్నా మూడవ వంతు స్వరువిలో వృద్ధి పొందుతాయని మంత్రి చెప్పారు.

కాకినాడలో నడవల నిర్మాణం జరుగుతూ సాగుతున్నదని, 350 నడవలు కట్టారని భారత దేశంలో యితర రాష్ట్రాల వారికాక డెన్మార్క్, సింగపూర్ దేశాలు కూడా ఆ నడవలను కొంటున్నాయని ఒక నడవ ఖరీదు రూ: 50 వేలు నుండి లక్ష వరకుఉండని చెప్పారు. నడవలకు కావలసిన యంత్రసామగ్రిని విదేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నామని అన్నారు.

కమిషనర్ నిరంకుశధోరణిపై స్థాయీ సంఘం తీర్మానం

హైదరాబాద్ కార్పొరేషన్ వ్యవహారంలో 13మంది సభ్యుల సంయుక్త ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 23: మునిసిపల్ కమీషనర్‌పై అవిశ్వాస తీర్మానం చేయడానికి సదుపాయం ఏదీ లేదని స్థాయీ సంఘం వారికి తెలుసునని కార్పొరేషన్ స్థాయీ సంఘం సభ్యులు 13 మంది ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ఆగస్టు 31 న స్థాయీ సంఘం ఆమోదించిన తీర్మానం నిష్ప్రయోజనరహిత్య తీర్మానం కాదని, కమీషనర్ నిరంకుశ చర్యకు సంఘం విచారం వ్యక్తపరచిందని వారు పేర్కొన్నారు.

సంఘం వారు అడిగిన సమాచారం అందచేయడానికి నిరాకరించడం ద్వారా ఎన్నికయిన సంఘానికి పోటీ శక్తిగా కమీషనర్ వ్యవహరించారన్నారు.

కార్పొరేషనుకు సంబంధించిన ఆర్థిక ప్రయోజనాల విషయంలో స్థాయీ సంఘం చట్టబద్ధమైన హక్కులకు వ్యతిరేకంగా కమీషనర్ వ్యవహరిస్తున్నారన్నారు.

మదింపు చేయడానికి నిజాం ఆస్తులు విలువలు అడుగగా కమీషనర్ అందచేయలేదన్నారు. ఆస్తిపన్ను తిరిగి అంచనా వేయడంపై అధికారులచేస్తున్న పని విషయమై నివేదిక సమర్పించవలసిందని అడుగగా అది కోర్టు వ్యవహారాలకు సంబంధించినదని పేర్కొంటూ సమాధానం పంపలేదన్నారు. తరిగి మదింపుచేసే కార్యక్రమానికి సంబంధించి కింది అధికారులకు తన అధికారాలనిచ్చే కమీషనర్ అధికారాలను ఉపసంహరిస్తూ స్థాయీ సంఘం చేసిన తీర్మానాన్ని ఇంతవరకు అమలుపరచలేదన్నారు.

కమిషనర్ వైఖరితో స్థాయీ సంఘం వారు విసికివేశారన్నారు.

శ్రీయుతులు ఎం. భీష్మదేవ్, రామదాసు, ఎం.ఎ.బసీర్,ఎం.బి.కుమార్, ఎం. బాలయ్య, టి. గోవిందసింగ్, ఎస్. యాదగిరి, ఎం. రామచంద్రయ్య, బి. ఎస్. రాజు, బాలరాజు, సైయద్ రహమాన్‌అలీ, పి. శ్రీనివాసరావు, ఎస్. ఇల్లయ్యలు సంయుక్త ప్రకటన పై సంతకాలు చేశారు.

ఏలూరు మునిసిపాలిటీ

పన్నులు విధింపు ఏకపక్షమై ప్రకటన

ఇందువలన యావన్మంది ప్రజలకు తెలియజేయడ మేమనగా 1965 ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 81 వ సెక్షనుక్రింద చదువబడు 114 వ సెక్షను ననుసరించి అడ్వర్టయిజుమెంటు పన్నును విధించుటకు ఏలూరు మున్సిపల్ కౌన్సిల్‌వారు 1965 మున్సిపాలిటీ చట్టము, 83 వ సెక్షను క్రింద 15—5—68 తేదీనగల తమ 23 వ నెంబరు తీర్మానములో ప్రతిపాదించియున్నారు. సదరు కౌన్సిల్ యొక్క అభిప్రాయమును చట్టములోని 81(2) నిబంధన ననుసరించి స్థానికంగాను, దరిమిలా 7—6—68 తేదీగల ఆంధ్ర పత్రిక దినపత్రికలోనూ, ప్రకటన తేదీ అగాయతు ఒక నెలలోగా ఆక్షేపణలు లేక సలహాలు మున్సిపల్ కౌన్సిల్ పరిశీలనార్థము కోరుతూ ప్రకటించియున్నారు. ఆక్షేపణలు ఏవీకూడా రానందున కౌన్సిల్ 21—8—68 తేదీతోగల తమ 90 వ నెంబరు తీర్మానములో 18—12—67 తేదీతోగల జి. ఒ. 770 ఎం. ఎ లో నిర్ణయించిన పన్నులను నుళ్లీ తెలియ పర్చువరకు ఈ క్రింది షెడ్యూలులోని లేట్ల ప్రకారము 1—4—68 నుంచి విధించుటకు తీర్మానించి యున్నారు.

మునిసిపల్ ఆఫీసు, ఏలూరు } (సం.) ఎం. ఎ. రషీద్, సెక్రటరీ.

షెడ్యూలు

నెం	విషయాలు	సంవత్సరానికివున్న లేట్లు
1	భూమిమీద, ఇండ్లు, భవనములమీద, గోడలు, బోర్డింగులు, ప్రేమ ప్రస్థిచ్చరులు మున్నగువాటిపై విద్యుత్ ప్రకాశములేని ప్రకటనలకు—	
	(ఎ) 1—00 చ. మీటరు పరిమాణములోపు.	రు. 12—00
	(బి) 1—00 చ. మీటరు మించి 2—50 చ. మీటరుల పరిమాణము లోపు.	రు. 18—00
	(సి) ప్రతి అదనపు 2—50 చ. మీటర్లకు గాని, అందలి భాగమునకుగాని.	రు. 18—00
2	ఎద్దులతో, గుర్రములతో లేక ఏ యితర జంతువులతో లాగబడే వాహనములమీద, మనుష్యులచే, సైకిళ్లు, మరి ఏ యితర వాహనములచే లేక ట్రాములకారుచే మోయబడు దీపాలంకరణకాని ప్రకటనలకు—	
	(ఎ) 5 చ. మీటర్ల పరిమాణమువరకు.	రు. 60—00
	(బి) ప్రతి అదనపు 5 చ. మీటర్లు లేక అంతకు తక్కువ.	రు. 60—00
3	వాహనములచే మోయబడు దీపాలంకరణ ప్రకటనల బోర్డులకు—	
	(ఎ) 5 చ. మీటర్ల పరిమాణము వరకు.	రు. 120—00
	(బి) ప్రతి అదనపు 5 చ. మీటర్లు లేక అంతకు తక్కువ.	రు. 120—00
4	ఇరువైపుల మనుష్యులుండి మోయబడే దీపాలంకరణ కాని ప్రకటనల బోర్డులకు—	
	(ఎ) 1—00 చ. మీటరు విస్తీర్ణము మించని ప్రతి ఒక బోర్డునకు.	రు. 18—00
	(బి) 1—00 చ. మీటరు మించి 2—50 చ. మీటర్ల విస్తీర్ణము వరకు గల ప్రతి ఒక బోర్డునకు.	రు. 30—00
	(సి) ప్రతి ఒక బోర్డునకు అదనపు ఒక చ. మీటరు లేక అందలి భాగమునకు.	రు. 12—00
5	ఇరువైపుల మనుష్యులుండి మోయు ఒడే దీపాలంకరణ గల ప్రకటనల బోర్డులకు—	
	(ఎ) ఒక చ. మీటరు విస్తీర్ణము మించని ప్రతి ఒక బోర్డునకు.	రు. 24—00
	(బి) ఒక చ. మీటరు విస్తీర్ణము మించి 2—50 చ. మీటర్ల విస్తీర్ణము వరకు గల ప్రతి బోర్డునకు.	రు. 36—00
	(సి) ప్రతి అదనపు ఒక చ. మీటరు లేక అందలి భాగమునకు.	రు. 24—00
6.	భూమిమీద, ఇండ్లు, భవనములమీద, ప్రేమల పైన, బోర్డులమీద, గోడలమీద, స్థంభములమీద, కట్టడములు వగైరాలమీద, దీపాలంకరణ గల ప్రకటనలు—	
	(ఎ) 0—20 చ. మీటరు పరిమాణమువరకు.	రు. 12—00
	(బి) 0—20 చ. మీటరు మించి 2—50 చ. మీటర్ల పరిమాణము వరకు.	రు. 30—00
	(సి) 0—50 చ. మీటరు మించి 2—50 చ. మీటర్ల పరిమాణము వరకు.	రు. 36—00
	(డి) ప్రతి అదనపు 2—50 చ. మీటర్లు లేక అందలి భాగమునకు.	రు. 36—00
7	పబ్లిక్ ప్రదేశములలో లాంతర్లు, స్థంభాలద్వారా గాని ఆ మాదిరి ఏ యితర సాధనములవలనగాని ప్రజలకు తెరపై ప్రదర్శింపబడు ప్రకటనలకు—	
	(ఎ) 0—50 చ. మీటరు పరిమాణము వరకు.	రు. 48—00
	(బి) 0—50. మీటరు మించి 2—50 చ. మీటర్ల పరిమాణము వరకు.	రు. 60—00
	(సి) ప్రతి అదనపు 2—50 చ. మీటరు లేక అందలి భాగమునకు.	రు. 60—00
8	వీధులకు అడ్డముగా పైన వ్రేలాడదీయు దీపాలంకరణ లేని ప్రకటనలు—	
	(ఎ) ఒక చ. మీటరు పరిమాణము వరకు.	రు. 12—00
	(బి) ఒక చ. మీటరు మించి 2—50 చ. మీటర్ల పరిమాణము వరకు.	రు. 18—00
	(సి) ప్రతి అదనపు 2—50 చ. మీటర్లు లేక అందలి భాగమునకు.	రు. 18—00
	షరా—సెక్రటరీ గారిచే నిర్ణయించబడిన ప్రదేశము పన్నుగాక 8—వ అయిటమునందు చూపబడిన పన్ను అదనము.	
9	అడ్వర్టయిజరు పేరుకలిగిగాని లేక "అద్దెకు యివ్వబడును" అను ప్రకటన ప్రాపి దీపాలంకరణకాని ఖాళీ బోర్డు ఉంచుటకు—	
	(ఎ) ఒక చ. మీటరు పరిమాణము వరకు.	రు. 6—00
	(బి) ఒక చ. మీటరు మించి 2—50 చ. మీటర్ల పరిమాణము వరకు.	రు. 10—00
	(సి) ప్రతి అదనపు 2—50 చ. మీటరు లేక అందలి భాగమునకు.	రు. 10—00
10	వేలము జరుగు ప్రదేశములలోని బోర్డులు కాకుండా వేలముజరుగు ప్రదేశముయొక్క పరిసర ప్రాంతములో ఒకటన్ని, మునిసిపల్ లాంపుపోస్టునకు ఒకటన్ని, వెరశి రెండు బోర్డులకు వేలందారులకు పర్మిషను ఇచ్చుటకు మునిసిపల్ లాంతరు స్తంభముపై బోర్డులకు ప్రదర్శించడానికి అద్దెతో కలిపి.	రు. 144—00
1	అచ్చువేయబడిన ప్రకటనలు ప్రదర్శించినందులకు—	
	(ఎ) 60—76 సెం.మీటరు × 91—44 సెం.మీ. మొదటి వందకు.	రు. 48—00
	తరువాత వందకు.	రు. 24—00
	ప్రతి అదనపు వందకు.	రు. 18—00
	(బి) పై సైజులకంటే పెద్ద ప్రకటనలకు దామాషా ప్రకారం పెంచిన రేటు విధించబడును.	

ఎలక్ట్రిక్ సర్కిట్లను ఆన్ చేయుటకు రు. 320 వెంటనే ప్రసిద్ధి పొందిన ప్రఖ్యాతి 'రెలి క్విక్' 3 బ్యాండ్ ఆల్ వరల్డ్' పోర్టబుల్ ట్రాన్సిస్టర్ రు. 10 వంతున సెలవరి వాయిదాలపై చెల్లించి పొందండి. నేడే వ్రాయండి.
ATLASCO - (APM-22)
P. O. Box 1329, Delhi-6

ట్రాన్సిస్టర్లు

కో లవలేటివ్ ఏడ్జస్టుపై రు. 20/—లకే రు. 330 విలువగల ఆల్‌వరల్డ్ పోర్టబుల్ 3 బ్యాండ్, ట్రాన్సిస్టర్ సంపాదించుటకు నేటనే దరఖాస్తు చేయండి. Ceylon Traders (APM-11) Post Box 1257, Delhi-6.

ట్రాన్సిస్టర్

నెలకు 10/— వంతున వాయిదాపద్ధతిన జపాన్ మోడల్ ఆల్‌వరల్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ పొందండి. నెల రు. 265/— Capital Traders (APM) P.B.1477, Delhi-6

ఏజంట్లు కావలెను

ఇంగ్లీషు టెరిన్ పాంటు గుడ్డలకు పూర్తి కాలం మరియు పిరమిడాలంలో పనిచేయగల కమీషన్ ఏజెంట్లు కావలెను. వివరాలకు వేయండి.
Impex India(AP)PB1045, Delhi-6

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5—50 (1 కోక్కోకశాస్త్రం (2 సుఖ్ త్ (3 కుంజన పద్మతులు (4 84 ఆసనములు 5 రూపవతి పోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/—. పోస్టేజి, పాకింగు ఉచితం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS.
(WAT-7) Beat No. 13. Aligarh.

హోమియోపతి కోర్సు పోస్టుద్వారా చదివి, M. D. H. Diploma పొందండి. ఉచిత ప్రాస్పెక్టస్ కొరకు వివరములకు:
Hind Homeopathic College. (A.P.M.), Sonepat (Haryana).

విద్యా విషయం

విజయ ట్యుటోరియల్ కాలేజి
కొత్తపేట —బట్టలబజారు — గుంటూరు—1
తెలుగు నికారద పరీక్షలు డిసెంబరు 14, 15 తేదీలలో జరుగును. పరీక్ష ఫీజు రూపాయి రేటుఫీజుతో అక్టోబరు 20 వరకు స్వీకరి చబడును. [illegible]

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన [illegible] డబ్బు వ. డి. పనులకు రిజిస్టర్డ్ గుత్తదారులు కర్టర్లనుండి, సీలుగల కవరులు పంపబడును ఈ క్రింద సంతకముదారునిచే సీలు చేయబడిన కోటేషనుదారునిచే సీలు చేయబడిన కోటేషనులు కోరబడుచున్నవి. కంట్రాక్టు ఫారము— కె 2.

1. పనిపేరు: చిత్తూరు (ఆంధ్రప్రదేశ్) నందున్న డయరీ బిల్డింగ్ కాంపౌండులోనికి రోడ్లు ఏర్పాటు చేయుట (నిర్వ పని.)
2. కంట్రాక్టు యొక్క సుమారు విలువ: రు. 20,500.
3. ధరావత్తు సొమ్ము డిపాజిట్ : రు. 515.
4. టెండరు డాక్యుమెంటు ఖరీదు : రు. 5.15 పై.
5. పూర్తి కావలసిన కాలము : 2 నెలలు
6. టెండరు డాక్యుమెంట్లకు దరఖాస్తులు అందుకొను ఆఖరు తేది : 30—9—68.
7. ధరావత్తుతో పంపబడిన టెండర్లను అందుకొను ఆఖరుతేది : 9—10—68 తేది 3 గంటలవరకు.
8. రిమార్కులు : టెండర్లు అదేదినము ఆయా టెండరర్ల యెదుట లేక వారి ప్రతినిధుల యెదుట సా. 3—30 గంటలకు తెరువబడును.

(1) రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు మరియు ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేట్ దాఖలుపర్చిన తరువాతనే టెండరు డాక్యుమెంట్లు జారీ చేయబడును.

(2) టెండరు డాక్యుమెంట్లకు దరఖాస్తులు అందుకొనుఆఖరుతేదీ30—9—68

(3) టెండరు డాక్యుమెంట్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు, లాలాగూడా పోస్టు, లాలాపేట, సికిందరాబాద్—17నుండి ఆఫీసు పనివేళలో తేది 25—9—68 నుండి 5—10—68 వరకు పనిదినములలో యీనాడైనమాపాంచ వచ్చును.

(4) పైన తెలిపిన ధరావత్తు సొమ్ము మరియు ఈ క్రింద తెలిపిన ఖాతాకు ఖజానాలో డిపాజిట్‌చేసి, అందుకు సంబంధించిన జరిబిన్‌లో చలాన్ టెండరు నెమ్మాయిలు జతపర్చి సమర్పించవలెను.

హెడ్ ఆఫ్ అకౌంట్: "ఎ. డిపాజిట్సు అండర్ అడ్వాన్సెస్— సర్టు —II అడ్వాన్సు నాట్ బేరింగ్ ఇంటరెస్ట్ —అదర్ డిపాజిట్సు అదర్ అకౌంట్ ఆఫ్ డిపార్టుమెంటల్ అండ్ అడిషినల్ డిపాజిట్సు, సివిల్ డిపాజిట్సు, రిమ్యూనరేటివ్ డిపాజిట్సు, ఎర్నెస్ట్ మని డిపాజిట్సు ఆఫ్ కంట్రాక్టర్స్ ఫర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు సికిందరాబాద్—17 ఏరియా వర్క్ యూనిట్"

కే. రామకృష్ణారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.
ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్ట్,
సికిందరాబాద్ (ఎ. పి.)

కేంద్రమంత్రివర్గ పునర్నిర్మాణం

పార్లమెంటు శీతాకాల సమావేశం తర్వాతనే జరగగల అవకాశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 20 రాత్రి లాటిన్ అమెరికా దేశాలలో మూడు వారాలపాలు పర్యటించడానికి బయలు దేరి వెళ్లినతరువాత, మంత్రివర్గ పునర్నిర్మాణం విషయమై ఇటీవలి కాలంలో రాజధానిలో చెలరేగిన పదంతులు, కనీసం వ్రస్తులానికి చల్లబడిపోయాయి.

మంత్రివర్గ పునర్నిర్మాణం గురించి ప్రధాని ప్రకటన చేయడంతో సదుపుంకోసం ఆశించిన నారు జానియర్ మంత్రులు ఆశాభంగం చెందారు.

ప్రస్తుతం కొనసాగిస్తున్న సూచనలప్రకారం పార్లమెంటు శీతాకాలపు సమావేశం తర్వాతవరకు మంత్రివర్గ పునర్నిర్మాణం జరిపే అవకాశాలు గోచరించడంలేదు. మంత్రివర్గంలో మార్పులు జరిగితే దీర్ఘకాలక ప్రభావంగల మార్పులు అనివార్యమవుతాయని అంచనా వల్లనే ప్రధాని ఒక నిర్ణయానికి రాలేక సతమతమవుతున్నారని తెలుస్తున్నది.

వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖలను కలిపివేయాలని, ప్రభుత్వ రంగసంస్థలను కొత్త మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలన్నభావం యున్నప్పుడు వున్నది. వాణిజ్య పరిశ్రమల శాఖ లను కలిపి వేయాలని పరిపాలనా సంస్కరణల సంఘం సూచించివున్నది.

మంత్రివర్గ పునర్నిర్మాణం అంటూ జరిగితే ప్రస్తుతం వున్న మంత్రిత్వ శాఖలలో ఒకటి రెండింటిని రద్దుపరచి కొందరు జూనియర్ మంత్రులను తీసుకొనడం కొందరు సీనియరు మంత్రులను ప్రమోట్‌చేయడంతో బాటు సవరణలపై జమార్పులు చేయాలని శ్రీమతిగాంధి ఆదుర్దాపడుతున్నట్లు అభిజ్ఞవర్గాల వారు చెపారు.

గతవారంలో పార్లమెంటు సెంట్రల్ హాలులో ఆంధ్ర కెమిస్ట్రీమంత్రి శ్రీ వి. బి. రాజుపేరు ప్రముఖంగా వినవచ్చినిదిగాని, పార్లమెంటుకు చెందని వారిని శ్రీమతిగాంధి ఏమి మంత్రివర్గంలోకి తీసుకోగల అవకాశం లేదని అనే ఆలోచన సరళిని సన్నిహితంగా ఎరిగిన వారు గట్టిగా చెబుతున్నారు. అంతేకాక ఈ వరకే ఆంధ్రకు చెందిన ముగ్గురు సహాయ మంత్రులు, ముగ్గురు ఉపమంత్రులు ఉన్నారు నారు అంటున్నారు.

[illegible] పంపబడిన [illegible] ప్రధాని సెంట్రల్ సచివాలయపు [illegible] కొత్తమంత్రులను చెప్పుకొనుటం లేదనా ఉన్నారు పదవి స్థానాలని సెంచడం పై ప్రధాని నిరర్థం చేసే అవకాశాలు లేవు.

అంధ్రలో సంస్థస్థాయిలోను ప్రభుత్వ స్థాయిలోను శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వం క్రింద కాంగ్రెస్ పని చేస్తున్న తీరుపట్ల ప్రధాని, ఉపప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడు పూర్తి సంతృప్తి వెలిబుచ్చారు. ఇటీవలి కాలంలో ఆంధ్ర ముఖ్యమంత్రి నలభలను అధిష్ఠానవర్గంలోను కేంద్ర ప్రభుత్వ స్థాయిలోనూ ప్రశంగా వినడం జరిగింది.

కాంగ్రెస్ కార్యవర్గానికి కేంద్ర ఎన్నికల సంఘానికివున్నికకావడంతో శ్రీ బ్రహ్మానందరెడ్డి స్థాయి, పలుమారు పెరిగింది.

మంత్రివర్గ పునర్నిర్మాణ సమస్యను అధికోణంనుంచి పరిశీలించి చూస్తే పునర్నిర్మాణం ఎప్పుడు జరిగినా దీర్ఘకాలిక ప్రభావంగల మార్పులు జరుగుతాయని ఈ మార్పులు శ్రీమతిగాంధికి చక్కగా తెలుసునని చెప్పవచ్చు.

భారత ప్రతినిధి వర్గం రష్యా పయనం

బొకారోపై చర్చలకు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23—బొకారో ఉక్కుకర్మాగారం పరికరాలరవ్వు, చేరవేత ప్రణాళికను త్వరితం చేసే విషయంపై చర్చకుగాను నలుగురు సభ్యులు గల ప్రతినిధివర్గం నిన్న యిక్కడనుంచి సోవియట్ యూనియన్ బయలుదేరి వెళ్లినది.

ఈ ప్రతినిధి వర్గానికి భారీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ కె. డి. హుసేన్ నాయకత్వం వహిస్తారు. సోవియట్ భారీ పరిశ్రమలమంత్రితోను, ప్రామిషిఎక్స్‌పోర్ట్, టియాష్‌ప్రొమాష్ ఎక్స్‌పోర్ట్ సంస్థల అధికారులతోను ప్రతినిధివర్గం చర్చలు జరుపుతుంది. (యు.ఎన్.ఐ.)

ఎస్. ఎస్. పి. తో విలీనం సమస్య

పి.ఎస్.పి లో విభేదాలు లేవట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: సంయుక్త సోషలిస్టు పార్టీతో విలీనం విషయమై తమ పార్టీలో విభేదాలు వున్నాయన్న వార్తను ప్రజాసోషలిస్టు పార్టీ సంయుక్త కార్యదర్శి సురేంద్రమోహన్ మొన్న ఖండించారు.

భారత ప్రతినిధి వర్గం రష్యా పయనం

బొకారోపై చర్చలకు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23—బొకారో ఉక్కుకర్మాగారం పరికరాలరవ్వు, చేరవేత ప్రణాళికను త్వరితం చేసే విషయంపై చర్చకుగాను నలుగురు సభ్యులు గల ప్రతినిధివర్గం నిన్న యిక్కడనుంచి సోవియట్ యూనియన్ బయలుదేరి వెళ్లినది.

ఈ ప్రతినిధి వర్గానికి భారీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ కె. డి. హుసేన్ నాయకత్వం వహిస్తారు. సోవియట్ భారీ పరిశ్రమలమంత్రితోను, ప్రామిషిఎక్స్‌పోర్ట్, టియాష్‌ప్రొమాష్ ఎక్స్‌పోర్ట్ సంస్థల అధికారులతోను ప్రతినిధివర్గం చర్చలు జరుపుతుంది. (యు.ఎన్.ఐ.)

352 క్వింటాల్స్ బియ్యం స్వాధీనం

సూర్యాపేట పేట నిజామాబాద్‌లలో

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 23: నిఘా విభాగంవారు మొన్న సూర్యాపేట, నిజామాబాద్‌లలో దాడులు జరిపి 35,500 రూపాయల విలువైన 352 క్వింటాల్స్ బియ్యం స్వాధీనపర్చుకున్నారు.

నిఘావిభాగం ఎస్. పి. శ్రీ జి. గురునాథరావు మొన్నటిరోజుల మాట్లాడుతూ, సూర్యాపేట పేటలోని ఒక బియ్యమిల్లు తన నిల్వలను ప్రకటించలేదని, అవసరమైన రిజిస్టర్లను కూడా ఉంచలేదని పేర్కొన్నారు. అనధికారికంగా గోదాములో నిల్వవుంచిన 343 క్వింటాల్స్ బియ్యం తమ సందర్భంగా స్వాధీనం చేసుకోబడింది.

సూర్యాపేట, నిజామాబాద్‌లలో మొత్తం 5 గురిని అరెస్టు చేయడం జరిగింది.

పి. ఎల్. 480 క్రింద దిగుమతి చేసుకొనవలసిన ధాన్యం

అమెరికా అధికారులతో మెరోత్రా చర్చించే సూచన: 23న లండన్‌మీదుగా ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: సోమవారం నాడు లండన్‌మీదుగా వాషింగ్టన్ వెడుతున్న ఉపప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ పి. ఎల్. 480 క్రింద ఈ ఏడాదిలో మిగిలిన కాలానికిగాను దిగుమతి చేసుకోవలసిన ఆహార ధాన్యాల విషయమై అమెరికా అధికారులతో చర్చించే అవకాశం ఉన్నది.

ఈ సంవత్సరం మొత్తం మీద దిగుమతి చేసుకోవలసిన 75 లక్షల టన్నుల ఆహార ధాన్యాలలో సుమారు 37 లక్షల టన్నులు జూన్‌మాసాంతానికి దిగుమతి చేసుకోవడం జరిగింది.

రాష్ట్రాలకు, ప్రత్యేకించి నవంబరు, డిసెంబరు మాసాలలో కేంద్రం సరఫరా చేయవలసివున్న ధాన్యం సరఫరా చేయనిచేసేందుకు, అవాంతరనిల్వలు తరిగిపోకుండా చూడుకునేందుకు రాబోయేకొద్దిమాసాలలో పి. ఎల్. 480 క్రింద సుమారు 35 లక్షల టన్నుల ధాన్యాలు దిగుమతి చేసుకోవలసి ఉంటుందని భావించబడుతోంది.

దేశంలో ఆహార ధాన్యాల సంబంధించినంతవరకు ఈ ఏడాది పరిస్థితి అనుకూలంగానే ఉండగలదనుకొంటున్నాను. ఖరీఫ్‌పంటకాలంలో 6న్నరకోట్ల టన్నుల ఆహార ధాన్యాలు సంపుతాయని వ్యవసాయ సరకుల ధరల నిర్ణయ సంఘం అంచనా వేసింది. సంవత్సరం ప్రమాణం ఈ సంవత్సరాంతంలో [illegible] పంగాల్, బీహార్ రాష్ట్రాలలో పరిస్థితి "సానియా" వర్షాల పైన, మధ్యలో తక్కువ ఋతుపవనాలపైన ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఈ అంచనాలాలో వరకు పూర్తిగా నిజమని ఆహారశాఖ భావిస్తున్నది. వర్షాలు మొత్తం మీద సంతృప్తికరంగానే కురిసినా, ఏవి సంట గత సంవత్సరం కంటే బాగా పండగలదని, అనావృష్టి మూలంగా ఆంధ్ర, మైసూరు రాష్ట్రాలతో కొంతమేర తగ్గినా పరిస్థితి మెరుగుగానే ఉండ వచ్చునని భావిస్తున్నారు.

మరిన్ని ఆహార్యాలను సమకూరించుటంలో [illegible] అమెరికా, గమనార్హ రాష్ట్రాలలో పంటలు దెబ్బతిన్నాయి. [illegible] ఏ మేరకు పంటలు ఎదిగి వస్తాయో అనేదానికి ఆధారాలు తరువాత కాలేదు.

మరిన్ని ధాన్యాలను సంబంధించి కొత్త పద్ధతి అవసరం దృష్ట్యా పి. ఎల్. 480 క్రింద దిగుమతులలోమరిన్ని సడలింపులు కావాలని కోరుతారు.

నేపాల్ మంత్రి రాజీనామా

కాఠ్మాండూ, సెప్టెంబరు 23: నేపాల్ ఫారెస్టు శాఖ మంత్రి శ్రీ రాజేంద్ర దేవకోట రాజీనామా చేశారని, అయన [illegible] నేపాల్ రేడియో ప్రకటించింది.

కూలీలకు గురైన కేంద్ర సిబ్బందికి ద్రవ్య సహాయం

పీటర్ ఆల్వారిస్ ప్రకటన

బొంబాయి, సెప్టెంబరు 22: సెప్టెంబరు 19 న జరిగిన కేంద్ర సిబ్బంది సమ్మె సందర్భంగా దేశంలోని వివిధప్రాంతాలలో జరిగిన పోలీసు కాల్పులకు గురైన వారికి సహాయం సమకూర్చటంకోసం ఒక నిధిని నెలకొల్పుతున్నట్లు కేంద్ర సిబ్బంది సమిష్టి కార్యాచరణమండలి కార్యదర్శి శ్రీ పీటర్ ఆల్వారిస్ మొన్న ప్రకటించారు.

ఆరుగురు ఒక ప్రకటన చేస్తూ, కాల్పుల ఫలితంగా మరణించినవారి కుటుంబాలకు తక్షణం కనీసం 3 వేల రూపాయలు సమకూర్చాలని మండలి ఉద్దేశిస్తున్నదని, తీవ్రంగా గాయపడినవారికి కూడా సహాయం సమకూర్చబడుతుందని తెలియజేశారు.

అక్టోబరు 31లోగా న్యూఢిల్లీలోని మండల కార్యాలయానికి వివరాలు సంపవలసిందని, సుందరి తరపున శ్రీ ఆల్వారిస్ ప్రజలందరి విజ్ఞప్తి చేశారు. (యు. ఎన్. ఐ)

352 క్వింటాల్స్ బియ్యం స్వాధీనం

సూర్యాపేట పేట నిజామాబాద్‌లలో

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబరు 23: నిఘా విభాగంవారు మొన్న సూర్యాపేట, నిజామాబాద్‌లలో దాడులు జరిపి 35,500 రూపాయల విలువైన 352 క్వింటాల్స్ బియ్యం స్వాధీనపర్చుకున్నారు.

నిఘావిభాగం ఎస్. పి. శ్రీ జి. గురునాథరావు మొన్నటిరోజుల మాట్లాడుతూ, సూర్యాపేట పేటలోని ఒక బియ్యమిల్లు తన నిల్వలను ప్రకటించలేదని, అవసరమైన రిజిస్టర్లను కూడా ఉంచలేదని పేర్కొన్నారు. అనధికారికంగా గోదాములో నిల్వవుంచిన 343 క్వింటాల్స్ బియ్యం తమ సందర్భంగా స్వాధీనం చేసుకోబడింది.

సూర్యాపేట, నిజామాబాద్‌లలో మొత్తం 5 గురిని అరెస్టు చేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ కొత్త రైలుమార్గాలు

తిరుపతి సభలో ముఖ్యమంత్రి అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

తిరుపతి, సెప్టెంబరు 23 — కొవ్వూరు — భద్రాచలం — భద్రాచల్లి, ఒంగోలు — నూజెళ్ల — సికింద్రాబాద్ మార్గాలను నాలుగు పట్టణాలకో చొప్పున తీరాలని ఒక ప్రాంతాన్ని విరంతరం అర్థిస్తూ చేయటం న్యాయం కాదని తిరుపతి—రేణిగుంట బ్రాడ్‌గేజ్ ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సమస్యలవల్ల ప్రజల దృష్టిపోతే పాలన అదుపులో వుంచటం ఏ ముఖ్యమంత్రికీ సాధ్యం కాదని కూడ ఆయన అన్నారు. అటు సంట ఎరిస్థితి ఉమరుతెచ్చి పెట్టి పద్దని అయన కోరారు.

రేణిగుంట —తిరుపతి (లూర్పు) బ్రాడ్‌గేజ్ మార్గానికి ప్రారంభోత్సవం చేయమని కోరినందుకు కృతజ్ఞతలు. రైల్వేబోర్డు చైర్మన్, సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజరు, ధారల చేతంలో రైల్వేల అభివృద్ధి గురించి కొత్తమార్గాలమంజూరు గురించి వివరించారు. అందులో ఆంధ్రప్రాంతం గురించి ఏమీలేదు. ఇది శోచనీయం. తిరుపతి నిర్మాణ్యమం అనగానే, దేవుని ఆశీస్సులేగాక, డబ్బు కూడా అవసరం అవుతోంది. శ్రీ పి. ఎం. పూనాచా ప్రయాణకుంపన్న డబ్బు తీసుకుపోతున్నారని అనుకుంటున్నారుగాని, దేవునిపన్న డబ్బు తీసుకుంటున్నామని అనుకోలేదు. దేవస్థానంవారి ఉదారంగా ఉంటున్నారు" అని చెప్పారు.

ప్రారంభంలో సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ స్వాగతమిస్తూ మొన్న ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిపిన రేణిగుంట - తిరుపతి బ్రాడ్‌గేజ్‌లైను తిరుపతి అవసరాలని తీరుస్తుందన్నారు.

ఈ మార్గం విద్యుదటంవల్ల తిరుపతి కైలాసానికి బ్రాడ్‌గేజ్‌నుంచి వచ్చే యాత్రికులు సౌకర్యం లభించడానికి అవకాశం కలిగింది. దీనితోగూడా తిరుపతి, కాళహస్తులకు కూడా రైలుమారకుండా మీటర్ గేజ్ పట్టు. రేణిగుంట —సూళూరుపేట లైనులో బ్రాడ్‌గేజ్ రేణిగుంట —తిరుపతి మీటర్‌గేజ్ 1887 లో నిర్మాణమైనది. ఏ సంవత్సరాలుగా దీనిని బ్రాడ్‌గేజ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు. 1957 లో రేణిగుంట పాడూరు మార్గం బ్రాడ్‌గేజ్ అయినంత రేణిగుంట —తిరుపతి మార్గం బ్రాడ్‌గేజ్ చేయాలని ప్రతిపాదనకు దోహదం కలిగింది. ఈ మార్గం బ్రాడ్‌గేజ్ మార్చడానికి దేవస్థానం వారు రు. 15 లక్షలు నిధులు ఇచ్చారు. అంత ఎలాగ త్వరగా పూర్తవ్వడానికి అవకాశం కలిగింది. నడుమార్గం దాదాపు పదికిలోమీటర్లు. దీనిని ఫుట్ మీటర్‌గేజ్ ప్రక్కనే వేశారు. దీనికితోడు తిరుపతి —రేణిగుంట స్టేషన్‌లలో అదనంగా ప్లాట్‌ఫారంలు నంబరులు, పిల్లర్లు నిర్మించారు. మొత్తం రు. 31 లక్షలు ఖర్చు అయింది. దీనికి 1967 డిసెంబరు 8 వతేదీన మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు శంకుస్థాపన చేశారు. ఈ పని బ్రహ్మాండంగా పూర్తి కావడం విశేషం

రైల్వేబోర్డు అధ్యక్షుడు శ్రీ ఖండేలావాల రైల్వేలు చేస్తున్న కృషిని వివరించారు. విదేశీయులు మన రైల్వేలను పొగుడుతున్నారని చెప్పి, మనదేశంవారు ధ్వంసంచేయడానికి పూనుకుంటున్నందుకు విచారం ప్రకటించారు.

కేంద్ర రైల్వేమంత్రి శ్రీ వి. ఎం. పూనాచా మాట్లాడుతూ, ఇటీవల తాము, రైల్వే లధికారులు హైదరాబాద్‌లో చర్చలు జరిపామని, గుంటూరు — చీరాల — సికింద్రాబాదు మార్గం నరేళ్లు తరలో పూనుకుంటామని చెప్పారు.

ఆ తరువాత ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. అంతకు ముందే అలంకరించబడిన రైలులో సంతోషంతో తిరుపతినుంచి రేణిగుంటకు బయలు దేరింది. సభాస్థలిని, ఎరిసిరాలను పతాకాలతోనూ, తోరణాలతోనూ రంగురంగుల దీపాలతోనూ గొప్పగా అలంకరించారు. సభకు సాదాపు 20 వేలమంది జనం హాజరైనారు.

చీఫ్ ఇంజనీర్ శ్రీ సిరాజుద్దీన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

తిరుపతి—కాకినాడలమధ్య రాకపోకలు

రేణిగుంట—తిరుపతి (లూర్పు) బ్రాడ్‌గేజ్ మార్గానికి మధ్య ప్రారంభోత్సవం జరిగినందున 73, 74 కాకినాడ స్పెసంబరు రైలుబండ్లను 1968 సెప్టెంబరు 22 న తేదీనుంచి తిరుపతి (లూర్పు) వరకు నడపడం జరుగుతుందని దక్షిణమధ్య రైల్వే నున్న సాయంత్రం జారీచేసిన పత్రికా ప్రకటన తెల్పుతోంది.

క్వాంగ్సీ రాష్ట్రంలో 50 వేల మంది వధ

—రెడ్‌గార్డ్ పత్రిక వెల్లడి

హాంగ్‌కాంగ్, సెప్టెంబరు 23 -మ్యూనిస్టుచైనా క్వాంగ్‌సీరాష్ట్రంలో అయిదు మాసాలుగా జరిగిన ఎర్రకలహాలలో 50 వేల మందికి పైగా హతులైనారని రెడ్‌గార్డ్ పత్రిక తెలియ జేస

ఆహారమండలాల కొనసాగింపు

ముఖ్యమంత్రుల నిర్ణయం: సేకరణ ధరలు పెంచాలని పలు రాష్ట్రాల అభ్యర్థన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23

ఖరీఫ్ పంటలకు సంబంధించి వ్యవసాయ వస్తువుల ధరల నిర్ణాయక సంఘం సూచించిన ధరల విధానాన్ని నేడు పలు రాష్ట్రాలవారు విమర్శించి, బియ్యానికి, ముతక ధాన్యాలకు యీ సంఘం సిఫార్సు చేసిన సేకరణ ధరలకన్నా హెచ్చు ధరలు ఇవ్వాలని కోరారు.

నేటి ఉదయం ఇక్కడ జరిగిన ముఖ్యమంత్రుల, ఆహార మంత్రుల సమావేశంలో ఈ సంఘం నివేదికపై చర్చ జరిగింది.

మండలాల విధానానికి సంబంధించి, ఈ విధానం కొనసాగింపునకు ఈ సమావేశం సుముఖతను వ్యక్తం చేసింది.

విస్తృత గోధుమ మండలాన్ని విభజించాలని పంజాబ్ కోరగలదని భావించారు. కాని పంజాబ్ ఆ విధంగా కోరలేదు. అయితే ఈ మండలంనుంచి ఢిల్లీని తొలగించాలని హర్యానా కోరింది.

పంజాబ్ గవర్నర్ తరపున ఆయన సలహాదారు శ్రీ నారునా ఈ సమావేశానికి హాజరయ్యారు.

సేకరణ ధరలను 10 శాతం పెంచితే, కేంద్ర నిల్వలకు పంజాబ్ రెండు లక్షల టన్నుల బియ్యాన్ని, 180 వేల టన్నుల ముతక ధాన్యాలను సరఫరా చేయగలదన్నారు. పంజాబ్‌నకు సంబంధించి సేకరణ ధరలను గత ఏడాదిగానే ఉంచారు.

ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ మద్రాసు మైసూరు రాష్ట్రాలలో బియ్యం సేకరణ ధరలలో వ్యవసాయ వస్తు ధరల నిర్ణాయక సంఘం ఎలాంటి మార్పులను చేయలేదు. ఇతర రాష్ట్రాలలో బియ్యం సేకరణ ధరను కొద్దిగా తగ్గించాలని సిఫార్సు చేశారు.

ముతక ధాన్యాలకు సంబంధించి అన్ని రాష్ట్రాలకూ ఒకే విధమైన ధరలను ఈ సంఘం సూచించింది.

సేకరణ ధరలను తక్కువగా నిర్ణయించినందుకు సంఘాన్ని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ తీవ్రంగా విమర్శించారు. కాగితాలపై పని చేసిన నిపుణులకు వ్యవసాయ రంగంలో ఆచరణ భాగాలన్నీ పరిశీలించలేదన్నారు.

ఉత్పత్తి హెచ్చాలంటే, వ్యవసాయ వస్తువులకు సమంజసమైన ధరలను నిర్ణయించాలన్నారు. లేకపోతే ఉత్పత్తిని అధికం చేయడానికి రైతులకు ప్రోత్సాహం ఉండదు.

వ్యవసాయ వస్తు ధరల నిర్ణాయక సంఘంలోని నిపుణులను సిద్ధాంతకర్తలుగా ఆయన అభివర్ణించారు.

ముతక ధాన్యాలకు దేశ వ్యాప్తంగా ఒకే రకపు ధరలను నిర్ణయించడాన్ని ఆయన విమర్శిస్తూ, ఈ నిపుణులు తమను (రాష్ట్రాలను) నడిపేందుకు దిగబడుతున్నారనీ, ఎండు వల్లనంటే దానిలోని నీరు తమ కంటాలకు దిగువగా ఉంటుందనీ, అప్పుడు తాము మునిగిపోతూ ఉండగా తమాషాను ఆ నిపుణులు చూడదలిచారనీ అన్నారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాలలో సేకరణ ధరలను పెంచితే మైసూరులో కూడా పెంచాలన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో ఖరీఫ్ పంటలు దెబ్బతిన్నందున విస్తృత దక్షిణ మండలాన్ని ఈ యేడు ఏర్పాటు చేయరాదన్నారు.

ఆంధ్రలో పరిస్థితి: వి. బి. రాజు వివరణ

ఆంధ్రప్రదేశ్ ఆహారశాఖామంత్రి శ్రీ వి. బి. రాజు మాట్లాడుతూ, ఈ ఏడాది ఆంధ్రలో 15 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి తగ్గగలదని చెప్పారు.

మిగులు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ దురదృష్టవశాత్తు లోటు రాష్ట్రంగా మారిందనీ, ఈ ఏడాది వర్షాలు లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందనీ అన్నారు. ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనడానికి ముతక ధాన్యాలను ఆంధ్రకు సరఫరా చేయవలసినదిగా ఆయన కోరారు.

వ్యవసాయ వస్తు ధరల నిర్ణాయక సంఘం నిశ్చయించిన సేకరణ ధరలను మొత్తం మీద శ్రీ రాజు సమర్థించారు.

ఒరిస్సా ఆహార మంత్రి ప్రసంగిస్తూ, బీహార్, పశ్చిమబెంగాల్‌లో మాదిరిగా తమ రాష్ట్రంలోకూడా సేకరణ ధరలను ఇవ్వాలని కోరారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా మాట్లాడుతూ, తమ రాష్ట్రం నుంచి ముతక ధాన్యాల రవాణాపై నిర్బంధాలను తిరిగి విధించాలన్నారు.

వేతనపు స్కేళ్ళు పెంపునకు అసిస్టెంట్ సర్జన్‌ల అభ్యర్థన

హైదరాబాద్, సెప్టెంబరు 23: ప్రభుత్వం సర్వీసులోని డాక్టర్ల ప్రయోజన ప్రాక్టీసు నిషేధించినందువల్ల అసిస్టెంటు సర్జన్లు వేతనపు స్కేళ్లను 325—700 ల నుంచి 450—1300 లకు పెంపుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ అసిస్టెంటు సర్జన్ల కార్యవర్గం వారు నిర్ణయం చేశారు. మూల వేతనంలో 50 శాతం జనప్రాక్టీసింగ్ అలవెన్సుగా యివ్వవలసినదిగా కోరారు.

కాశ్మీర్ మంత్రి రసూల్ కార్ రాజీనామా

శ్రీనగర్, సెప్టెంబరు 23: కాశ్మీర్ఆటవీ శాఖామంత్రి శ్రీ రసూల్‌కార్ నిన్న రాజీనామా చేశారు.

కాశ్మీర్‌ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ త్రిలోచనదత్తా కూడా తమ పదవికి నిన్నరాత్రి రాజీనామా చేశారు.

రేవు కార్మికుల సమ్మె అనుచితం

శ్రీ వేదుల నిశిత విమర్శ

హైదరాబాద్, సెప్టెంబరు 23: హింద్ మజ్దూర్ సభ తన స్వంత రాజకీయ ప్రయోజనాలు సాధించుకొనే లక్ష్యంతో సెప్టెంబరు 24 నుంచి రేవు కార్మికుల సమ్మెకు పిలుపునిచ్చినదని జాతీయ పోర్టు ట్రస్టు ఉద్యోగుల యూనియన్ (ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షులు శ్రీ వి. జగన్నాథరావు నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో విమర్శించారు.

రేవు కార్మికుల వేతన సంఘంలో ప్రాతినిధ్యం గల అఖిలభారత రేవు, డాక్ కార్మికుల సమాఖ్య, వేతన సంఘం ఎట్టి ప్రయోజనమును సాధించడం లేదనే అభిప్రాయంతో వున్నట్లయితే, వేతన సంఘం నుంచి వైదొలగి వుండవలసింది. అలా చేసేబదులు అనుచితమైన సమయంలో సమ్మె చేయాలని పిలుపు నిచ్చింది అని శ్రీ జగన్నాథరావు అన్నారు.

గత కొద్ది సంవత్సరాలలోను రేవుకార్మికులకు కరువు భత్యం కేంద్ర ఉద్యోగులకో సమానంగా మూడు సార్లు పెంచబడిందనీ, వేతన సంఘం సుమారు రు. 12 తాత్కాలికభృతి ప్రకటించిందనీ ఆయన వివరించి, నవంబరులో వేతన సంఘం నివేదిక రానున్నదనీ, తుది నిర్ణయం తీసుకొనే ముందు యూనియన్ నాయకులతో సంప్రదించగలమని రవాణామంత్రి హామీ యిచ్చారనీ అన్నారు. ఈ సందర్భంలో సమ్మెకు పిలుపునివ్వటం కార్మికులకే హానికరం అని ఆయన విశదీకరించారు. సమ్మె పిలుపును లక్ష్యపెట్టవద్దని విజ్ఞప్తిచేశారు.

——:o:——

అగ్ని ప్రమాదంలో తపాల సంచులకు నష్టం

ఢిల్లీ స్టేషనులో సంఘటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: ఢిల్లీ మెయిన్ స్టేషన్‌వద్ద గల ఆర్. ఎం. ఎస్. పార్టింగ్ కార్యాలయం వద్ద నేటి ఉదయం సంభవించిన అగ్ని ప్రమాదంలో 21 మెయిల్ సంచులు కొంతవరకు దెబ్బ తిన్నాయి.

పొగవల్ల గదిలో నిద్రిస్తున్న ఒక తపాలా ఉద్యోగి స్మృతి కోల్పోయాడు. అతడు ఆసుపత్రిలో క్రమంగా కోలుకుంటున్నాడు. అగ్ని ప్రమాదం కారణం తెలియరాలేదు.

——:o:——

గోదావరిలో గ్రహణ స్నానాలు

రాజమండ్రి, సెప్టెంబర్ 23—సూర్య గ్రహణం ఏర్పడ దినం సందర్భంగా నిన్న సాయంత్రం ఇక్కడి గోదావరి నదిలో 70 వేల మంది స్నానాలు చేశారు.

విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, హిందీ సమ్మేళనం ప్రతినిధులు కూడా స్నానాలు చేశారు.

కురుక్షేత్రం, సెప్టెంబరు 23: బదరీ పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య అధ్యక్షతన గోరక్షా సమావేశం జరిగింది. గోవధను నిషేధించాలని కోరుతూ దేశ వ్యాప్తంగా ఆందోళన ప్రారంభించాలని నిర్ణయించారు.



విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈనెల 15 న హైదరాబాదు మహిళా కళాశాలలో "విద్యార్థుల పాత్ర" అనే సమస్యపై విద్యోద్గోష్ఠికి ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్ర భూమిశిస్తు చట్టంపై అప్పీలు

సుప్రీంకోర్టు అనుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: 1967 ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు పెంపుదల చట్టం సక్రమమైనదేనని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీలు చేసుకొనటానికి సుప్రీంకోర్టు నేడు శ్రీ బెండలం రామమూర్తికి ప్రత్యేక అనుమతి యిచ్చింది.

చట్టప్రకారంచేసే శిస్తు వసూలును నిలుపు చేయాలంటూ చేసిన ధరఖాస్తును కోర్టు వారు తిరస్కరించారు.

భూమిశిస్తు చట్టంలోని 13వ అధికరణ క్రింద ప్రభుత్వానికి భూమిశిస్తు విధించి వసూలు చేసే అధికారం వుంటుంది.

భూమిశిస్తును వసూలు చేసే అధికారం ప్రభుత్వానికి లేదంటూ హైకోర్టులోగడ యిచ్చిన తీర్పుదృష్ట్యా 1967లో యీ అధికరణను రాష్ట్రశాసన సభ వారు ఆమోదించారు. దానిపై శ్రీరామమూర్తి హైకోర్టులో రిట్ దాఖలు చేయగా, దానిని కొట్టి వేశారు. (యు. ఎన్. ఐ.)

ఢిల్లీలో అరెస్టయిన ఉద్యోగులు జామీనుపై విడుదల

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23

గత గురువారంనాడు జరిగిన సమ్మె సందర్భంగా ఇక్కడి అరెస్టు అయిన మొత్తం 2400 మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులను నిన్న రాత్రి జామీనుపై టిహార్ జైలు నుంచి విడుదల శేశారు.

జైలులోపల క్లుప్తంగా నివారణ జరిపిన 13 మంది మేజిస్ట్రేట్లు జామీను దరఖాస్తులు పరిశీలించి అరెస్టు అయిన వ్యక్తులు ఒక్కొక్కరినుంచి వందరూపాయలకు వ్యక్తిగత బాండ్లు, అదే మొత్తానికి హామీలపై విడుదలకు ఉత్తర్వు చేశారు.

ఉద్యోగులు ఒకరి కొకరు హామీ ఉండడానికి అనుమతించారు.

శ్రీ వి. కె. కృష్ణమీనన్ నాయకత్వాన కొంతమంది న్యాయవాదులు ఉద్యోగుల తరపున ప్రాతినిధ్యం వహించారు.

ఉద్యోగులపై చర్య పునస్సమీక్ష

తంతి తపాలాశాఖమంత్రి హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23: సెప్టెంబరు 19వ తేదీన సమ్మెలో పాల్గొన్నారన్న నెపంతో ఉద్యోగులపై చర్య తీసుకొనాలని ప్రభుత్వం భావించటంలేదని కేంద్ర కమ్యూనికేషన్లమంత్రి శ్రీ రామ్‌సుభగ్‌సింగ్ తంతి తపాలా శాఖ జాతీయ సమాఖ్య ప్రతినిధులకు నేడు హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

బర్త్‌డే నోటీసులు, సస్పెన్షన్‌లు వెంటనే నిలుపుచేస్తే సర్వీసులను మామూలుగా నడుపటానికి సమాఖ్య సిద్ధంగా ఉన్నదని సమాఖ్య నాయకులు మంత్రికి తెలియ జేశారు.

దేశవ్యవహారాల శాఖ పంపిన ఆదేశాలను యిప్పుడు అమలు జరుపు తున్నప్పటికీ, తరువాత సమీక్ష జరిపి పరిస్థితిని మెరుగు పర్చటానికి చర్యలు తీసుకొంటామని శ్రీ సింగ్ హామీ యిచ్చినట్లు కూడ తెలుస్తున్నది.

తంతి, తపాలాశాఖ సమాఖ్యకు, దానికి అనుబంధంగావున్న లొమ్మిది సంఘాలకు గుర్తింపును ఉపసంహరించుకుంటూ ప్రభుత్వం చేసిన ప్రకటనను సమాఖ్య విమర్శించింది. (యు. ఎన్. ఐ.).

నిబంధనల మేరకు పని ఉద్యమం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23—ప్రభుత్వం ఉద్యోగులను బాధించే చర్యలను విరమించనిచో "నిబంధనల మేరకు పని" ఉద్యమం తీవ్రం చేయబడగలదని తంతి, తపాలా శాఖ సిబ్బంది జాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జ్ఞానయ్య నేడు హెచ్చరించారు.

హైదరాబాద్‌లో ప్రదర్శన

హైదరాబాద్, సెప్టెంబర్ 23—సెప్టెంబరు 19 వ తేదీన సమ్మె ఫలితంగా ఉద్యోగులను తిరిగి పుద్యోగాలలో చేర్చుకొనాలని కోరుతూ నేడు భోజన విరామ సమయంలో వల్లబాడ్జీలు ధరించిన వందలాది కేంద్ర పుద్యోగులు తమ తమ కార్యాలయాల ముందు ప్రదర్శనలు జరిపారు.

ఎకౌంటెంటు జనరల్ కార్యాలయం, పోస్టుమాస్టర్ జనరల్, టెలిఫోన్ల జిల్లా మేనేజర్, టెలిఫోన్ ఎక్స్ఛేంజి కార్యాలయాల ఎదుట ఉద్యోగులు ప్రదర్శనలు జరిపారు.

కరువు భత్యాన్ని జీతంతో విలీనం చేయాలనీ, అవసరాల ప్రాతిపదికగా వేతనాలు ఇవ్వాలనీ కూడా ఉద్యోగులు ప్రదర్శనలు చేశారు.

హైదరాబాద్, సెప్టెంబరు 23: ఇక్కడి కేంద్ర ప్రభుత్వోద్యోగులు నేటినుంచి "పూర్ణ ధనం ప్రదర్శన పని" ని చేస్తున్నారు.

26 వ తేదీన ఉద్యోగుల పై చర్యలను నిరసనదినం జరుపుతారు. 23 నుంచి 26 వరకు లంచ్ విరామసమయంలో కేంద్రకార్యాలయాలలో ప్రదర్శనలు జరుపుతారు.

దక్షిణమధ్య రైల్వేలో మైక్రోవెవ్ పద్ధతి

తిరుపతిలో పూనాచా ప్రారంభోత్సవం

మద్రాసు, సెప్టెంబర్ 23—దక్షిణమధ్య రైల్వే మైక్రోవెవ్ పథకానికి రైల్వే మంత్రి శ్రీ సి. ఎం. పూనాచా నిన్న తిరుపతి కొండలమీద ప్రారంభోత్సవం చేశారు.

దక్షిణ రైల్వే ప్రధాన కార్యాలయాలు వున్న మద్రాసు, డివిజనల్ ప్రధాన కార్యాలయాలకు మధ్య టెలిఫోన్, టెలిప్రింటర్ సౌకర్యాలు కల్పించడానికి ఈ పథకం ఉద్దేశించబడింది.

తిరుపతిలో నిర్మాణం చేసిన కేంద్రం ఆసియాలో పెద్దదని అంటున్నారు. ప్రజా నికానికి మరింత సమర్థవంతమైన సేవ చేయడానికి వీలుగా దక్షిణ రైల్వే నిర్మాణం చేస్తున్న మైక్రోవెవ్ పద్ధతికి తిరుపతి కేంద్ర స్థానంగా వుంటుంది. ఈ పథకానికి 1.5 కోటి రూపాయలు ఖర్చవుతుంది.

మద్రాసు, గుంతకల్, మైసూరు, ఒలవకోట, తిరుచిరాపల్లి, మధురైలకు మధ్య దక్షిణ మధ్య రైల్వేలోని హుబ్లీ, విజయవాడల మధ్య టెలిఫోన్, టెలిప్రింటర్‌ల ద్వారా వర్తమానాన్ని ఒకేసారి సందడానికి ఇది తోడ్పడుతుంది.

మైక్రోవెవ్ పద్ధతి వచ్చే స్పిల్‌నుంచి నివేదిస్తుంది.

శ్రీ పూనాచా ఈ కేంద్రానికి ప్రారంభోత్సవం చేసిన వెంటనే మద్రాసు, విజయవాడలోని రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్‌లతో ఫోనులో మాట్లాడారు.

——:o:——

దేలుబాటపై కన్నడిగ నాటుబాంబు

పరిశీలకుడు ప్రేలుడు పదార్థాల ఇన్‌స్పెక్టరు విజయవాడ రాక

విజయవాడ, సెప్టెంబరు 23: విజయవాడ రైల్వేస్టేషను అవుటర్‌సిగ్నల్‌కు సమీపంలో రైలు మార్గంపై సెప్టెంబరు 20 తేదీన, అనుమానాస్పదంగా పుంచబడిన నాటుబాంబు అక్కడ్నుంచి నిర్మూలించేందుకు ప్రేలుడుపదార్థాల ఇన్‌స్పెక్టరు ఇక్కడికి నిన్న వచ్చారు.

ఈ సంఘటన విధ్వంసక చర్య అని పోలీసు అధికారులు భావిస్తున్నారని తెలుస్తోంది. తీవ్రమైన దర్యాప్తు సాగుతున్నది.

——:o:——

నెల్లూరు సమీపంలో బస్సు ప్రమాదం

8 మంది మృతి: 20 మందికి గాయాలు

నెల్లూరు, సెప్టెంబరు 23: నేడు ఇక్కడ జరిగిన ఒక బస్సు ప్రమాదంలో 8 మంది చనిపోయ్యారు. 20 మందికి గాయాలు తగిలాయి. నెల్లూరుకు 14 మైళ్ల దూరములో కొత్తేళ్ల కాలువలో బస్సుపడినందున (నెల్లూరునుంచి బాలిరెడ్డి పాలెంపోయే బస్సు) 6 గురు అక్కడికక్కడే చనిపోయారు. ఇద్దరు డ్రైవర్లు, 1 కండక్టరు, 1 క్లీనరు, 1 స్త్రీ, మరిఒకరు చనిపోయారు. హాస్పిటల్‌కు తీసుకుని వస్తుండగా ఇద రు చనిపోయారు. దెబ్బలు తగిలిన వారిలో 4 గురు ప్రమాద స్థితిలో ఉన్నారు. దెబ్బలు తగిలిన వారిని నెల్లూరు, గూడూరు ఆసుపత్రులకు చేర్చారు. ఈ ప్రమాదం ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు జరిగింది. ఈ ప్రమాదం అప్పయ్య గేటు ప్రమాదం జరిగిన ప్రాంతంలోనే జరిగింది.

——:o:——

త్యాగరాజ గానసభ

హైదరాబాద్ కార్యవర్గం ఎన్నికలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 23: శ్రీ త్యాగరాయగానసభకు 1968—69 సంవత్సరానికి అధ్యక్షులుగా శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ ఎం. ఆనందం, కార్యదర్శిగా శ్రీ ఎ. ఎస్. నారాయణ (ప్రణాళికా శాఖ సహాయ కార్యదర్శి) ఎన్నికైనారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ పి. వి. రాధుసరావు, శ్రీ పి. పార్థసారథి, డాక్టర్ బి. దయానందరావులు ఎన్నికైనారు.

సంయుక్త కార్యదర్శులుగా శ్రీ వి. ఎస్. మూర్తి (ఎస్. సి. రైల్వే) శ్రీమతి సి. జయశ్రీ సారథి లు ఎన్నికైనారు. కోశాధికారిగా శ్రీ టి. వి. భద్రిరాజు (ఎ. జి. కార్యాలయం) ఎన్నికైనారు.

మేనేజింగ్ కమిటీ సభ్యులు శ్రీయుతులు డి. ఆర్. దాసు, జి. ఎస్. వాసుదేవరావు, వి. ఎస్. రాజు, ఐ. వి. ఎస్. శాస్త్రి.

——:o:——

నెల్లూరు, సెప్టెంబరు 23: నెల్లూరు టెలిఫోన్ ఎక్స్ఛేంజీలో 50 మందికి టెలిమెసేజ్ నోటీసులు ఇచ్చినందున ఇవాళ సాయంత్రం 3 గంటలకునుంచి 5 గంటలవరకు "వెల్‌డౌన్" స్ట్రైక్ చేశారు.

రోదసియానంలో రష్యా ముందంజ

అమెరికన్ శాస్త్రవేత్తల ఒప్పుకోలు

వాషింగ్టన్, సెప్టెంబర్ 23—జాండ్—5 ప్రయోగం, చంద్రమండలాన్ని చేరుకోడానికి జరుగుతున్న పోటీలో రష్యాను అగ్రగామి స్థానంలో వుంచినదని అమెరికన్ రోదసీ నిపుణులు పేర్కొన్నారు.

"ఇది చాలా ముఖ్యమైన విజయం" అని అమెరికా రోదసీ పరిశోధనా కార్యక్రమాల నిపుణుడొకరు అన్నారు.

రష్యన్లు రోదసీ పరిశోధనా కృషి ముఖ్యంగా చంద్రమండలాన్ని చేరుకునే పోటీలో, దీన్నియుతంగా, నానాటికి అభివృద్ధి చెందుతూ జరుగుతున్నదని ఆయన అన్నారు.

నాసా (రోదసీ పరిశోధనా సంస్థ) నిధులలో కాంగ్రెస్ కోత విధిస్తూ పోతూ వుంటే మేము ఈ పోటీలో ఎక్కడ నిలబడగలము ?" అని ఆయన ప్రశ్నించారు.

నాసా డైరెక్టర్ జేమ్స్‌వెబ్ జాండ్—5 ప్రయోగానికి ముందే ఒక ప్రకటన చేస్తూ, చంద్రమండలాన్ని చేరే పోటీలో అమెరికా వెనుకబడుతోందని, రష్యా ముందంజ ఎక్కువ కాగలదని అన్నారు.

మానవ చోదితమైన రోదసీ నౌకను చంద్రమండల యాత్రకు పంపడంలో రష్యన్లు ఏమీ ఆలస్యం చేయబోరని ఇక్కడి అధికారులు, కేప్ కెనెడీలోని అధికారులు భావిస్తున్నారు.

ఈ పని గనుక ఒకసారి ముగిసిందంటే సోవియెట్ అంతరిక్ష యాత్రికులు కొన్నివారాలు, లేదా నెలల తదుపరి చంద్రమండలం మీద దిగవచ్చునని వారు వూహిస్తున్నారు.

జాండ్—5 ను సురక్షితంగా భూమిమీదకు దింపడం ద్వారా సోవియెట్ యూనియన్ జాండ—5 యాత్రను విజయవంతంగా ముగించినందుకు అమెరికన్ శాస్త్రవేత్తలు ఎంతగానో మెచ్చుకొంటున్నారు. క్రిందికి సురక్షితంగా దింపడం అనేది చాలా క్లిష్టమైనదని అనుకుంటున్నారు. నౌక భూమి వాతావరణంలోకి గంటకు 25 వేల మైళ్ల వేగంతో దిగినప్పుడు ఇది మరీ కష్టమని అనుకుంటున్నారు.

——:o:——

అన్నాదురైకు ప్రధాని పరామర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23—ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ నెల 21 వ తేదీ సాయంత్రం మెమోరియల్ హాస్పిటల్‌కు వెళ్లి అచ్చట చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురైను పరామర్శించారు.

న్యూయార్క్ వెళుకొనగానే శ్రీమతి గాంధి వైద్యాలయానికి వెళ్లి 15నిముషాలపాటు శ్రీ అన్నాదురైతోను, ఆయన సతీమణితోను, పెంపుడు కుమారునితోనూ మాట్లాడారు. అస్వస్థతతో బాధపడుతున్న 10 మంది భారతీయ వైద్యులను గూడా ప్రధాని కలుసుకున్నారు.

అస్వస్థతనొందిన శ్రీమతి గాంధి వేరుకొనగానే ఆమెకు అస్వస్థత ప్రధానాధిపతి, మద్రాసుకు చెందిన ఇద్దరు ఎం. పి. లు శ్రీ విరాబెజియన్, శ్రీ రాజారామ్‌లు స్వాగతం ఇచ్చారు.

శ్రీ అన్నాదురై త్వరగా కోలుకోవాలని కోరుతూ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఒక శుభాకాంక్ష సందేశంపంపారు.

శ్రీ అన్నాదురై పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని వైద్యులు జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

లారీ గోతిలోపడి 54 మంది మృతి

బొంబాయికి 300 మైళ్ల దూరం గ్రామంలో దుర్ఘటన: 52మందికిగాయాలు

బొంబాయి, సెప్టెంబర్ 23: ఇక్కడికు 300 మైళ్ల దూరంలో గత రాత్రి ఒక ట్రక్కు గోతిలో పడి 54 మంది ప్రయాణీకులు దుర్మరణం పాలైనారు.

ఈ ప్రమాదం రత్నగిరి జిల్లాలోని కనకవల్లి గ్రామం దగ్గర జరిగింది. కనకవల్లి నుంచి పిల్లలూరికు ఒక భజన బృందాన్ని తీసుకువెళుతున్న ఒక పెద్ద లారీ బోల్తా పడటమేగాక ప్రేందమున్న గోతిలోకి పడిపోవడంతో 51 మంది అక్కడి కక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురి ప్రాణాలు ఆసుపత్రిలో పోయాయి. అని పోలీసులు ప్రకటించారు. నలిమీది వంతెన నుండాటి ప్రక్కకి పలుపు త్రిప్పుకోడంలో లారీ బోల్తాపడిపోయింది.

డ్రైవర్‌తోసహా ఈ లారీలో 106 మంది ప్రయాణీకులు వున్నారు. తలిమ్మావారందరికి గాయాలు తగిలాయి. కొంతమందికి తీవ్రంగా గాయాలైనాయి.

డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు.

నవంబర్ 17 వ తేదీన జరుగుతాయని ఎన్నికల ప్రధానాధికారి చేసిన ప్రకటన దృష్ట్యా అత్యంత వివరాలతో తమ జపాన్ పర్యటనను వాయిదా చేసుకున్నట్లు ఒక ప్రకటన జారీ చేశారు.

కెనడా జపాన్‌లలో ప్రధాని పర్యటన రద్దు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23—అట్టావా, టోక్యోలలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జరుపవలసిన పర్యటన రద్దు అయింది.

లాటిన్ అమెరికా దేశాలలో పర్యటించిన అనంతరం శ్రీమతి ఇందిరాగాంధి అట్టావా సందర్శించవలసివున్నది. అయితే భారత దేశంలో అనేక చూడవలసిన పనులు పెచ్చుగా వున్నందున అట్టావా సందర్శించలేక పోతున్నారు. అట్టావా సందర్శించలేక పోతున్నందుకు విచారం వ్యక్తం చేస్తు భారత ప్రధాని కెనడా ప్రధాన మంత్రికి ఒక లేఖ వ్రాశారు.

అక్టోబరు 29 నుండి శ్రీమతి ఇందిరా గాంధి జపాన్‌లో పర్యటించవలసి వున్నది. ఇప్పుడా పర్యటన తరువాత జరుగుతుంది.

పశ్చిమ బెంగాల్‌లో అంతర్యుద్ధ ఎన్నికలు

సునిశితమైన ఆలోచనాపరులకు నమ్మకమైన పేరు

అవలు ఉపకరణముల స్పెసిఫికేషనులకు సమానంగా తయారుచేయబడిన ఈ ఒక్కొక్క భాగము లోప రహితమునకు, నిర్దిష్టమైన నిబంధనమునకు పూచీ గలిగియున్నవి. కనుకనే, ప్రఖ్యాత ఉత్పత్తిదారులలో అనేకులు "జి ఎస్" వి భాగములనే ప్రత్యేకంగా సూచిస్తారు.

G.S. REGD. T.M. No. 146809

గురుముఖ్ సింగ్ & సన్స్ (రిజిస్టర్డ్)
లూధియానా - 3 (ఇండియా)
ఫోన్ : 2161 తంతి : GURMUKH(M)



మనుషులు పశువులకు అణుమాత్రం హానిలేదు
ధాన్యంలో కీటకాలకు తక్షణమరణం తథ్యం!

టాటా ఫైసన్ వారిచే మీకు సమర్పింప బడినది—

సుమిథియాన్

(పరిపంట నందించే దేశాలలో జపాను అగ్రగామి. అడవి రైతాంగం పరిపంట రక్షణ కోసం సుమిథియాన్ విరివిగా వాడుచున్నారు.)

భారతదేశంలో టాటా ఫైసన్ వారు ఈ సుమిథియాన్‌ను సమర్పించుచున్నారు. ప్రఖ్యాత పారిశ్రామిక సమిదాయానికి చెందిన జపాను వ్యాపారసంస్థ సుమిటోమో వారి సహకారంతో టాటా ఫైసన్ వారు దీనిని సమర్పించుచున్నారు. క్రిమికీటక వినాశనానికి సుమిథియాన్—దానికి అదే సాటి! మనుషులు, పశ్యములు, పశువులకు మాత్రం దీనివలన ఏ విధమైన హాని కలుగదు. స్పైడర్స్, జస్పిడ్స్, ఏఫిడ్స్, గొంగళి పురుగు— మొదలైన పరిపైరు నష్టపరచే అన్ని క్రిమికీటకాల వినాశనానికి సుమిథియాన్ రామబాణంలా పనిచేస్తుంది. అందువలన పరిపైరు రక్షణకు దీనిని ఎప్పుడు వాడాలి అవసరం. పెరిగే పైరును పురుగు దాడినుండి రక్షించటానికి ఇది ఒక్కటే అధిక ఫలప్రదమైన, క్షేమకరమైన మార్గం. వాడి చూడండి! మీ పరిచేలు పండుతాయి, మీ ఇల్లు నిండుతుంది.

టాటా ఫైసన్ ఉత్పత్తి
సుమిథియాన్—సుమిటోమో కెమికల్ కం. లి., జపాన్, జపాను వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.

సుమిథియాన్ ఆర్గానో ఫాస్ఫరస్ కాంటాక్టు క్రిమిసంహారిణి. ఇది చాలా తక్కువ విష పదార్థం కలిగియున్నది. (ఎలుకలపిత్తం LD50- 673 మి. గ్రా./కి. గ్రా.)

ఆకాశవాణి

తెనుగులో వార్తలు: ఉ. 7_00 మ. 1_50, సా. 7_00. ఆంగ్లంలో వార్తలు ఉ. 6_40, 8_00 మ 1.30, సా. 6_00, రా. 8_00

బుధవారం, సెప్టెంబరు 25

హైదరాబాద్ ఎ

(405.4 మీటర్లు)

ఉ: -6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 సుస్వర శివరాం 7.45 సంకీర్తనం 7.55 సూక్తిముక్తావళి 8.30 వీణ మ: 11.45 ఉన్నతపాఠశాలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.40 చిత్రసీమ.

సా: -5.55 స్థానిక ప్రకటనలు 6.05 పాంతీయ వార్తలు 6.25 ముఖ్యప్రకటనలు 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 వెలుగుబాట 7.30 చిత్రసీమ 7.45 వరగ జీవితములో హాస్యరసఘట్టాలు. 8.00 "సత్యానికిశిక్ష" 8.30 సుస్వర శివరం 9.15 ఢిల్లీ నుండి రిలే 10.00 వీణ 10.40 జనగణమన.

హైదరాబాద్ బి

కడప (333.3 మీటర్లు)
సాయంకాలం 322.6 మీటర్లు
సా: 5.55 నుండి రా: 10.40 వరకు

283 పి

ఉ: -2.00 చిత్రవట్‌సే 2.20 సుగంధ సంగీత్ 2.50 సుగంధసంగీత్.

రా: 7 -30 వీణ 8.30 సుగంధసంగీత్ 8.45 జానపదగేయాలు 9.00 చిత్రపట్‌సే 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ: -6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలం పనులు 7.15 హైదరాబాద్ వలె.

మ:— 11.45 ఉన్నత పాఠశాలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం

సా:

పంచాంగం

కు 6తేదీ గు విదియ 27, శుక్రవారము 1196 బహుధాన్యనామ సం. 1886 రు

ఆశ్వయుజ శు. విదియ: సెప్టెంబరు 24 మంగళవారం సా. 12.15, చిత్రా రా. గం: 6.53, రా. వర్జ్యం 2.56 వరకు
సెప్టెంబరు 25 బుధవారం సా. 9.43, స్వాతి: గం: రా. 11.38 మొదలు



ఆంధ్రపత్రిక

[illegible] యొ రంచిన
[illegible] ము తన మనవరబుసకగుదా
[illegible] కుకునికి
[illegible] ధర్మపథముల తెల్లన్.
(మహాభారతము.)

శ్రీ కేసాను అశ్వయుజ శు. విదియ: శనివారం

తిరుపతి - రేణిగుంట బ్రాడ్ గేజ్

—:o:—

తిరు తి రేణిగుంట ప్రధాన రైలు మార్గాన్ని బ్రాడ్ గేజ్‌గా మా స్తడంవల్ల తిరుమల తిరుపతికి యాత్రికులకు ఆనంతమై సౌకర్యం లభ్యం అవుతున్న ప్పటికీ ఇప్పుడు డైట్లమూర తిన మొదలై వాటితో నిను క్షం లేకు గా యాత్రికులకు నేరుగా తిరు తిరిపోయేవీధార్లాట్లు [illegible]గా గవచ్చు. దక్షిణ మధ్య రైల్వేవారు అప్పుడే 2 [illegible]లు 73 74 కాకినాడ [illegible]సెంబర్ బల్లను సరాసరి [illegible]కా నడిపడానికి నిశ్చ [illegible]కొని అట్లా నడుపు [illegible] ప్రకటించారు. ఈ బ్రాడ్‌గేజీకు ప్రారంభోత్సవం [illegible] ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ నుంచి తిరుపతికా బాలాజీ ఎక్స్ ప్రెస్‌ను హైదరాబాద్ నుంచి తిరుపతికా వెంకటేశ్వర ఎక్స్ ప్రెస్‌ను యాత్రికుల సౌకర్యా [illegible] నడిపించాలని సూచించి [illegible] ఈ సూచనను రైల్వే [illegible]లు పరిశీలన చేయుగల [illegible] ఆశించదగ్గవు.

ఈ బ్రాడ్ గేజ్ ప్రారంభోత్సవం సందర్భంలో ముఖ్యమంత్రి మరికొన్ని ముఖ్యమైన [illegible]లు చేశారు, ముఖ్యమైన [illegible]యాలు చెప్పారు దక్షిణ మధ్య రైల్వే మండలాన్ని [illegible] చేస్తున్న సందర్భం [illegible]నే గుంటూరు డివిజనును ఆ [illegible]త్త మండలంలో చేర్చి ఉండ [illegible]లిసింది. కా [illegible] అట్లాజరగలేదు [illegible]ని ఆ గుంటూరు డివిజన్ ఉని [illegible]పట్టిపోయి [illegible] ఇతర విష [illegible]ను ట్టిపోయి, దానిని ఎప్పటి [illegible] దక్షిణ మధ్య రైల్వే [illegible]దల లో చేర్చవలసి ఉం [illegible]ంది ముఖ్యమంత్రి తిరుపతి [illegible] తమ [illegible]లో ఈ విష [illegible] గురించి ఉద్దాటన [illegible]యడ [illegible]ంగా ఉంది.

ముఖ్యమంత్రి ఈ సందర్భంలో [illegible] రెండవ అంశం కొత్త రైలుమార్గాలు నిర్మాణాకి [illegible]ధించి ఉంది. 3 ప్రణాళికలు [illegible]మలు జరిగినా కొత్త రైలుమార్గాల నిర్మాణం విషయం ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం సుగుతూవచ్చింది. [illegible]ని గా రైలుమార్గాలు అవసర ఉన్న ఆంధ్రప్రదేశ్ లో ఒక్క కొత్త రైలుమార్గం కూడా పడలేదు. ఇప్పుడు కొత్త మార్గాలను గురించి ఆలోచిస్తా [illegible]రు అని పరిశీలన ఎప్పటికి పూర్తి అవుతుందో, పూర్తి అయ్యేనాటికి బాటి ఖర్చుపాం ఎట్లా రూపు [illegible] తుందో ఎవరూ చెప్పలేరు. అందువల్ల ఈ కొత్త రైలు మార్గాల నిర్మాణం విషయంలో మరి మైన ఆలోచనలు జరగవలసి లేదని అనిపిస్తుంది ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యంగా 3 పెద్ద రైలుమార్గాలను కలుపుతూ కొత్త మార్గాలను నిర్మించవలసిన అవశ్యకతలేదు. అందువల్ల మన రాష్ట్రానికి [illegible] నష్టం అంతకూ కూడా లాభం కలుగుతుంది. గూడూరు-విజయవాడ మధ్యలో తిరుగుచు ప్రయాణాలు చాలా వరకు తగ్గిపోయి ఇప్పుడు ఉన్న రైలుమార్గాలనుబట్టి ఈ రద్దీ తగ్గి "సర్దుబాటు" ఏర్పడుతుంది. రైల్వే వారు ఈ విధంగా ఎందుకు ఆలోచించారో అర్థం కాదు. ఎగ్జిస్టు రైలుమార్గాలు నిర్మిస్తే జీవితానికి కలిసివస్తుందో చూడని ఎద్దతిలో కొనసాగే అభివృద్ధివలనులు ఎప్పుడూ కొరవగానే నిలవబోతుంటాయి. అందుచే రైల్వేల అభివృద్ధికి సంబంధించిన విషయాలలో కొత్త ఆలోచనలు అవశ్యకం అవుతున్నాయి. ఈ పరిస్థితిలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన హెచ్చరికను రైల్వేఅధికారులు పరిగణనలోకి తీసుకోగలరనే ఆశిస్తున్నాము.

—:o:—

కోడూరు ఉపఎన్నిక

నలుగురి పోటీ

హైదరాబాద్, సెప్టెంబర్ 23 : కడప జిల్లా కోడూరు నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభకు జరిగే ఉప ఎన్నికలకు ఒక కాంగ్రెసు అభ్యర్థి, ఒక స్వతంత్ర అభ్యర్థి ఇద్దరు ఇండిపెండెంటు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మొన్న ఉపసంహరణ జరిగిన తరువాత నలుగురి నామినేషన్లు అమలులో ఉన్నాయి.

శ్రీ జి. శ్రీరాములు(కాం.) శ్రీ ఎన్. వెంకటసుబ్బయ్య (స్వ.), శ్రీ ఎన్. వెంకటయ్య, శ్రీ వై. సెంచలయ్య (ఇద్దరు ఇండిపెండెంటులు).

—:o:—

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23 : ఇంజనీరింగ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్స్‌లోనూ, డిప్లమాలు పొందినవారిలోనూ ఉద్యోగ, నిరుద్యోగ పరిస్థితిని గూర్చి తెలుసుకొనటానికై అఖిల భారత సర్వేను ప్రారంభించారు.

1965, 1966 లోని ఇంజనీరింగ్ సంస్థల వివరాలనుబట్టి యీ సర్వే జరుగుతుంది. రూర్కేలా ఇంజనీరింగ్‌సంస్థలో మాత్రం విడిగా సర్వేజరుగుతుంది.

చెకోస్లోవాకియా నుంచి విదేశీ సైన్యం ఉపసంహరణ

కొద్దిరోజుల్లోనే దశలవారీగా ప్రారంభం

(ప్రత్యే. టెలిఫోన్ కథనం)

చెకోస్లోవాకియా భూభాగం నుంచి విదేశీ సైన్యం ఉపసంహరణ వచ్చే కొద్దిరోజుల్లో ప్రారంభం అవుతుందని ప్రాగ్ నగరంలో ఆదివారం ఆయన అన్నారు.

చెకోస్లోవాకియా కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి శ్రీ అలెగ్జాండర్ డ్యూబెక్ కూడా ఈ వ్యక్తి పూర్తిగా వ్యతిరేకి అని ఆయన చెప్పారు. హడావుడిపడ్డం అవసరించడానికి సమయం అనుకూలమైన దన్నారు.

"ఆయుధాలు, ప్రతిఘటనద్వారానే, చిత్తశుద్ధితో పనిచేయడంద్వారాను మన ఉద్దేశాలను అమలుపరచడంద్వారాను మనకు మనం సహాయపడగలం" అని ఆయన ఉద్బోధించారు.

స్లోవేకియా—డ్యూబెక్—సెర్నిక్—స్మోర్కోవ్స్కీ నాయకత్వంక్రింద అధికారకలయిన ఒత్తిడులు వచ్చినప్పటికీ వార్సాసేవలు చెకోస్లోవాకియా ఆక్రమణలో పున్న మొదటిసారి నెలరోజుల కాలంలో చెకోస్లోవాకియా జాతీయ ఐక్యతలో ఎలాంటి చీలిక రాలేదు.

అయితే కొత్త సంస్కరణోద్యమం ప్రారంభమైన దాదిగా వామ, మితవాద పక్షాల బలాబలాలలో కొంత వ్యత్యాసం వచ్చినదని, ఈ వ్యత్యాసాన్ని తొలగించి బలాలను తులనాత్మకం చేయవలసి వున్నదని అంటున్నారు. ఇది జరిగితే శ్రీ సెర్నిక్ చెప్పినట్లుగా కొద్దిరోజుల్లోనే వార్సాసేవల ఉపసంహరణ జరిగిపోతుంది.

ఇదిలావుండగా, క్రెమ్లిన్‌దూత కుజ్నెత్సోవ్ ప్రాగ్‌లో అకస్మాత్తుగా తన మంతనాలను కొనసాగిస్తున్నారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి శ్రీ లియొనిడ్ బ్రెజ్నేవ్ వ్రాసిన లేఖ నొకదానిని కుజ్నెత్సోవ్ అధ్యక్షుడు స్వోబోదాకు అందజేశారు. ఆ లేఖ చాలా ఆందోళన కల్గిస్తోందని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

విప్లవ ప్రతీకార శక్తులను అరికట్టవలసి, డ్యూబెక్ రాజీనామా చేయాలని ఆ లేఖలో రష్యా కోరినట్లు తెలుస్తోంది.

శ్రీ సెర్నిక్ ఆశాభావం పరిశీలించి ఇతర సంఘటనలలో ప్రతిఫలించకపోవచ్చు. (1) ఈ నాటాంతలో జరుగబోవలసిన చెకోస్లోవాకియా సూపర్‌యాత్ర నాయిదా. (2) బ్రెజ్నేవ్‌లేఖ గురించి ప్రకటన.

సూపర్ యాత్రమాత్రం అనివార్యంగా కన్పిస్తోంది.

చెకోస్లోవాకియా, ప్రత్యేకంగా బల్గేరియా తమ భద్రత గురించి బ్రెజ్నెవ్ లేఖదృష్ట్యా మరోసారి ఆందోళన చెందుతున్నారు.

శ్రీ అలెగ్జాండర్ డ్యూబెక్ కూడా వార్సాసమావేశంలో ప్రసంగించారని ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నవారే పార్టీ కేంద్రనాయకులో వుండాలని బలప్రయోగంతోకూడిన విధానాన్ని అనుసరించే ఉద్దేశం పార్టీకి లేదని, తన అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి ఏ ఒక్కరూ భయపడరాదని శ్రీ డ్యూబెక్ చెప్పారని ప్రాగ్ రేడియో ప్రకటించింది.

గాంధీ స్తూపం

అక్టోబరు 2న రాష్ట్రపతిచే ఆవిష్కరణోత్సవం

విజయవాడ, సెప్టెంబరు 23 : ఇక్కడ గాంధీజీ పర్యటనవిగా నిర్మించబడ్డ గాంధీస్తూపానికి రాష్ట్రపతి శ్రీ జాకీర్ హుసేన్ అక్టోబరు 6వ తేదిన ఆవిష్కరిస్తారు. ఆలోజనే కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప గాంధి స్మారక, గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేస్తారు అని గాంధీపర్యటనసంఘం కార్యదర్శి శ్రీ సం. పణిశాయణరావు ప్రకటిస్తున్నారు.

దేశంలో గాంధి స్మారకంగా నెలకొల్పబడుతున్న 6 స్మారకాలలో విజయవాడలో గాంధీపర్యటన నిమిత్త నిర్మించిన స్తూపం ఒకటి. అన్నిటికన్నా యీ స్తూపమే ప్రత్యేకమైనదిగా పూర్తిఅయి ప్రారంభోత్సవం చేసుకుంటోంది.

1921 మార్చి 30, ఏప్రిలు 15 తేదీలలో విజయవాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశంలో గాంధిజీ పాల్గొన్నారు. 'త్రివిధ' కార్యక్రమం ఆచారించబడింది. ఒక కోటి రూపాయలు 'స్వరాజ్యనిధి' పోగుచేయాలని, కోటిమంది కాంగ్రెసు సభ్యులను చేర్చించాలని, చేతంలో 20 లక్షల చర్కాలు నడపగా చేయాలని ఆ సమావేశంలో తీర్మానించారు.

ఆ నిర్మాణ కార్యక్రమానికి స్మారకంగా గాంధిపర్యటన, ఆ పర్యటనమీద గాంధిజీ స్తూపం నిర్మింపబడ్డాయి.

1968 అక్టోబరు 2 నుండి 8 వరకు జరిగే గాంధిజి జయంతి ఉత్సవాల సందర్భంలో గాంధిపర్యటనమీద అఖండ సూత్రయజ్ఞం, బహిరంగసభలే కాకుండా, ఒక దరిద్ర నారాయణ సభాయ సమావాశ కేంద్రం కూడా నిర్వహింపబడుతుందని, సమాజంలోని నిరుపేదలకు ప్రత్యేకంత ఆర్థిక సహాయం చేయటానికి తీర్మానత్మకం జరుగుతుందని కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావు ప్రకటిస్తూ, గాంధిపర్యటన అభివృద్ధికి సర్వవిధాల తోడ్పడవలసిందిగా ప్రజలను విజ్ఞప్తిచేస్తున్నారు.

—:o:—

కంచికామకోటిస్వామి విజయవాడ ఆగమనం

భక్తుల స్వాగతం

విజయవాడ, సెప్టెంబర్ 23—కంచి కామకోటి పీఠాధిపతులు చిన్న స్వామితో నేడు నిన్న ఉదయం 6—45 గంటలకు విజయవాడ పట్టణానికి విచ్చేశారు.

మొన్నరాత్రి వారు కొండఅవతల రామకోటి నగర్‌లో మకాంచేసి నిన్న ఉదయం తన ప్రయాణం కొనసాగించి విజయవాడ పట్టణం చేరారు. మొట్ట మొదట నూతనంగా నిర్మాణం అవుతున్న దుర్గా పుష్కర స్నానాల ఘట్టంలో స్నానంచేశారు. శ్రీ కుప్పా లక్ష్మణ అవధానులతో పుష్కరానికి సంబంధించిన పేద కర్మానుష్ఠాన విశేషాలను గూర్చి సాకల్యంగా చర్చించారు.

అనంతరం ప్రకాశం బ్యారేజి వద్ద వారికి పౌరులు తరపున స్వాగతం ఇవ్వబడింది. శ్రీయుతులు చారిశాస్త్రి (ఛార్టర్డ్ అకౌంటెంటు మద్రాసు), డాక్టర్ టి. వి. ఎస్. చంపతిరావు మాగంటి సూర్యనారాయణ, సీరంరాజు వెంకటకృష్ణయ్య మొదలగువారు స్వాగతం ఇచ్చారు. తరువాత స్వామివారు విజయేశ్వరస్వామిని దర్శించి అట్టిపేటలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో పర్యాయ పూజలు చేయబడ్డ మఠానికి చేరారు. స్వామివారిని మేళతాళాలతో భక్తబృందం పూలదండలతో తీసుకుని పోయారు.

శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి శ్రీ కుప్పా అన్నమధావులు సంస్కృతంలో స్వాగత పత్రం సమర్పించారు.

తమపై వచ్చిన ఆరోపణలను మంత్రులు నేనిజలింగప్ప ఎత్తు

ఆస్తి వివరాలను కోరుతూ సర్క్యులర్ జారీ చేయడంపై శ్రీ హనుమంతయ్య వివరణ

బెంగుళూరు, సెప్టెంబరు 23 : ప్రజాజీవితంలో నాయకులంతా తమ తమ ఆస్తులు, అప్పుల వివరాలు ప్రకటించాలని కోరుతూ మైసూరు మాజీ ముఖ్యమంత్రి (శ్రీ నిజలింగప్ప) సర్క్యులర్ జారీచేయడం అనేది ప్రజాస్వామ్యం అని ఆరోపణలు జరిగినందువల్ల ఆయన సహచరులు కొందరిపైన జరిగిన ఆరోపణల దర్యాప్తు నిష్పక్షపాతంగా జరగడానికి కొంతవరకు ఆటంకమవుతుందని పరిశీలించి ఆ సంస్కరణల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. హనుమంతయ్య నిన్న ఒక ప్రకటన చేశారు.

తమ ఆస్తులను ప్రకటించినవారి పేర్లను, ప్రకటించడానికి నిరాకరించిన వారిపేర్లను మైసూరు శాసనసభకు ముఖ్యమంత్రి వీరేంద్ర పాటిల్ సమర్పించడంపై శ్రీ హనుమంతయ్య యీ ప్రకటన చేశారు.

శ్రీ పాటిల్ పేర్కొన్నట్టుగా అస్తిని ప్రకటించడానికి తాము నిరాకరించలేదని శ్రీ హనుమంతయ్య చెబుతూ, తమ ఆస్తి వివరాలను గత రెండేళ్లుగా ఎ.ఐ.సి.సి.కి సమర్పించామనీ, కాంగ్రెస్ అధ్యక్షునిగా (శ్రీ నిజలింగప్ప) వారిని పరిశీలించమనీ అన్నారు.

ఈ సర్క్యులర్‌కు తాము కాబోయే సమాధానం యీయలేదంటూ, అందుకు కారణం సర్క్యులరు రాజ్యాంగబద్ధమైన అనేక సమస్యలు, కొన్ని యిబ్బందులను తెచ్చిపెట్టడమే అన్నారు.

ప్రజా నాయకుల ప్రవర్తనను పోషరిపాలం చేయడానికి ముఖ్యమంత్రి (పాటిల్) పడుతున్న ఆత్రుత దృష్ట్యా, ఒక దర్యాప్తు సంఘాన్ని నియమించాలని కోరాలి, తమపై ఎలాంటి ఆరోపణయినా జరిగితే దర్యాప్తును ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామనీ శ్రీ హనుమంతయ్య చెప్పారు.

ఏరిపాలనా సంస్కరణల సంఘం అధ్యక్షుడుగా తాము స్థానిక నివాదాలలో తలదూర్చ దలచుకోలేదనీ, కాని ముఖ్యమంత్రి (పాటిల్) తమ పేరును కూడా పేర్కొన్నందున, పరిస్థితిని స్పష్టం చేయవలసివచ్చిందనీ ఆయన అన్నారు. శ్రీ పాటిల్ అభిప్రాయాలను నెత్తి డించబోవన్నారు.

శ్రీ నిజలింగప్ప పంపిన సర్క్యులర్‌ను గురించి చేస్తూ, ముఖ్యమంత్రి వ్రాసిన ఉత్తరానికి సమాధానం వ్రాయడానికిముందు కొన్ని రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధమైన వివరణలను తాము కోరామన్నారు.

ఆస్తుల వివరాలను కోరే అధికారం మాజీ ముఖ్యమంత్రికి చట్టబద్ధంగా లేదని, ప్రస్తుత ముఖ్యమంత్రికి యీ అధికారం నైతికంగా కూడా లేదనీ అన్నారు.

శ్రీ హనుమంతయ్య ఇలా ఇలా చెప్పారు. సందిగ్ధ పర్యవసి ఆయన (నిజలింగప్ప)పైన, అలాగే మంత్రివర్గంపైన (శ్రీ నిజలింగప్ప మంత్రివర్గంలో శ్రీ పాటిల్ కూడా.) వారిపైన శాసనసభ్యులు ఆరోపణలు చేస్తూ, రాష్ట్రపతికి ఒక పత్రాన్ని సమర్పించారు. వాటిపై న్యాయవిచారణ జరగాలని వారు కోరారు. అలా పనులన్నీ చేసి లోపేశారు.

మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్‌లో ఒకవర్గానికి నాయకుడు. ఆయనపై రాష్ట్రంలో అన్ని వర్గాలవారికి విశ్వాసంలేదు.

దర్యాప్తు సంఘాన్ని వేయాలని శాసన సభ్యులు శ్రీ శ్రీకాంతయ్య (ఇండి.), శ్రీ ఎస్. గోపాలగౌడ (ఎస్.ఎస్.పి.) చేసిన సూచనలను మాజీ ముఖ్యమంత్రి అంగీకరించలేదు. విచారణను ఎదుర్కొనడానికి మారుగా, అందరి ఆస్తులను ప్రకటించాలనికోరుతూ ఆయనే ఒక పెద్ద సర్క్యులర్‌ను జారీచేశారు. ఈ సర్క్యులర్‌కు, అప్పటి పరిస్థితికి సంబంధమేమీలేదు. దీనివల్ల సమస్య గందరగోళమైంది.

"ఈ సర్క్యులర్‌ను జారీచేయడం అసలు సమస్యనుంచి దృష్టిని మళ్లించడమే. మాజీ ముఖ్యమంత్రిపైన, ఆయన సహచరులు కొందరిపైన ఆరోపణలపై దర్యాప్తు జరపాల్సి అసలు సమస్యను ప్రక్కకు నెట్టివేయడానికి కొంతవరకు తోడ్పడింది.

మాజీ మంత్రిపైన గాని, ప్రస్తుత మంత్రిపైన గాని, ప్రజానాయకుడుపైన గాని, లభికారిపైన గాని ఆరోపణలు జరిగితే, న్యాయ విచారణ జరగాలి. ఈ విచారణ నిష్పక్షపాతంగా జరగాలి. పరిపాలనా సంస్కరణలసంఘం యీ సమస్యను పరిశీలించింది. మంత్రుల ఆస్తులను, అప్పులను లోక్‌పాలకు సమర్పించాలని యీ సంఘం సిఫార్సు చేసింది. లోక్‌పాలను నిర్మాణంచేయాలన్న సిద్ధాంతాన్ని భారత ప్రభుత్వం ఆమోదించింది. ఈనాడుకాదు మైసూరు ప్రభుత్వం వ్యతిరేకించింది.

ప్రజారంగంలో ఉన్నవారిపైగాని, అధికారంలో ఉన్నవారిపైగాని ఆరోపణలుపడ్డ చట్టబద్ధమైన లక్ష్యాల వివరణ జరగాలి. ముఖ్యమంత్రి శ్రీ పాటిల్ లేని విషయాలను శాసనసభకు నివేదించలేదు. ఈ విషయాన్ని శాసనసభ సమావేశం ఆఖరురోజున తీసుకురావడానికి కారణం దీనిపై ఎలాంటి చర్చ అయినా జరగకుండా ఉండేందుకే

నేను ఎవరిపైనా ఆరోపణలు ఏమీ చేయడం లేదు. ఉన్నత స్థాయి నిష్పక్షపాత విచారణ జరగాలని యీ విషయంపై నేను కోరుతున్నాను."

ప్రమోత్సవర్గాల వివరణ

బెంగుళూరు : తమ తమ ఆస్తులను, అప్పులను వివరిస్తూ కాంగ్రెస్‌వాదులు సమర్పించిన వివరాలను మాత్రమే ముఖ్యమంత్రి శాసన సభకు నివేదించారనీ, ఈ విషయంపై ప్రతిపక్షాలు ఎడతెగక కోరుతున్న కోర్కెకు సమాధానంగా మాత్రమే ముఖ్యమంత్రి యీ పనిచేశారనీ మంత్రివర్గ సన్నిహిత వర్గాలవారు చెప్పారు.

శ్రీ హనుమంతయ్య ప్రకటనను పీఠం పస్తావించి, ముఖ్యమంత్రి జాబితా నివేదించడం మినహా ప్రకటన అయినా చేయలేదన్నారు.

—:o:—

కార్మికుల కష్టార్జితం: ట్రేడ్ యూనియన్ నాయకుల దుబారా

తిరుపతి, సెప్టెంబరు 23 : ఒక ట్రేడ్ యూనియన్ సంఘాధ్యక్షుడు మూడు లక్షల విలువగల భవనం నిర్మించి లోపలకు స్వంత ఖర్చుకు 50 రూపాయలు వెచ్చించిన ఉదంతం ఒకటి మాజీ గవర్నర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ యిక్కడ ఒక సమావేశంలో పేర్కొన్నారు.

కార్మిక సంఘాలకు కార్యవర్గ పదవులలో కార్మికులు కానివారు ఉండడంవల్ల చిక్కులు వస్తున్నాయన్నారు. వీరు బీదకార్మికులను వినియోగించుకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు.

చిత్తూరుజిల్లా బర్లపిల్లల సమావేశానికి శ్రీ అయ్యంగార్ అధ్యక్షతవహించారు. కార్యవర్గంలో యితరులు ఉన్న సంఘాలను ప్రభుత్వం గుర్తించరా అన్నారు.

ఉత్పత్తికి లోపరాంచేసే కార్మికులకు ప్రోత్సాహంగా బోనస్ యివ్వాలన్నారు.

దినఫలం

మేషరాశివారలు: సెప్టెంబరు 24 మంగళవారం—మంచిది. 25 బుధవారం—పగలు గం 9—43 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం. 6.28 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

ప్రయాణాలు: సెప్టెంబరు 24 మంగళవారం—తిథి మంచిది. రాత్రి గం. 8—17 వరకు నక్షత్రం మంచిదికాదు. (ధ్వాంక్షి యోగం మంచిదికాదు) తరువాత సామ్యం (ధ్వజయోగం మంచిది.) 25 బుధవారం—పగలు గం 9—43 వరకు తిథిమంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం. 6—28 వరకు నక్షత్రం సామ్యం (ధూమ్రయోగం మంచిదికాదు.) తరువాత మంచిదికాదు. (ధ్వజయోగం మంచిది.)

(వర్జ్యము, దుర్ముహూర్తము, గుణం మంచిదికాదు.)

జన్మదినఫలం: సెప్టెంబరు 24—ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు కొన్ని ఆటంకాలు సర్దుబాట్లు కన్పిస్తాయిగాని మీరు చాకచక్యంతో వ్యవహరించడం వలన వాటిని అధిగమించి అభివృద్ధిని సాధించగలరు. కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి ఎక్కువ. ఉద్యోగంలో మీకు ముఖ్యంగా ఉపయోగించగల మార్పులు వస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును.

24_9_1968 మంగళవారం

జ. సం. 1890 అశ్వయుజ మాసం 2

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్టుగా నెరవేరగలవు. ప్రయాణాలు క్రమ మీద ఫలిస్తాయి. కుటుంబ వ్యవహారాలు సంతృప్తి కరంగా ఉంటాయి. భరణీనక్షత్ర జాతకులకు మిగిలిన వారి కంటే బాగా ఉంటుంది.

వృషభం

ఇతరుల మీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. వ్యాపారంలో క్రమ కలుగుతుంది. వృత్తికా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

వ్యాపారంలో మీరు యిది వరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలం ఉంటాయి. సంతానానికి సౌఖ్యంతోపాటు లభిస్తాయి. మృగశిర నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కర్కాటం

కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు యిబ్బంది కల్గిస్తుంది. వృత్తిలో క్రమ మీద అనుకూలత లభించగలదు. స్త్రీరాశి వ్యవహారాలు బాగా ఉంటాయి. పుష్య వ్యవహారాలు నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం బాగా అవసరం.

సింహం

వృత్తిలో సరియైన పోటీని ఎదుర్కొని అనుకూలతను సాధించగలరు. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. పుష్యానక్షత్ర జాతకులు మిగిలిన వారి కంటే బాగా ఉంటుంది.

కన్య

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. సొంత వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరతాయి. హస్త నక్షత్ర జాతకులు మిగిలిన వారి కంటే బాగా ఉంటుంది.

తుల

వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు. ప్రయాణాలు చేస్తారు. చిత్తానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

అన్ని వ్యవహారాల్లోను ఆకస్మికంగా చికాకులు ఏర్పడతాయి. వృత్తిలో యితరుల సహకారం సమ్మతం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. అనూరాధ నక్షత్ర జాతకులు మిగిలిన వారి కంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనస్సు

వ్యాపారంలో సూతనావకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలు క్రమ మీద ఫలిస్తాయి. సోదరులతోపాల్లో పాల్గొంటారు. మూలా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం

వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. సోదరులతో గౌరవం బాగా ఉంటుంది. శ్రవణ నక్షత్ర జాతకులకు మిగిలిన వారి కంటే బాగా ఉంటుంది.

కుంభం

ఇది వరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. ధనిష్ఠా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

మీనం

లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు. అధిక వ్యయం జరుగుతుంది. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

- మహేష్

లేఖలు

విద్యుత్ వినియోగ

రైతులకు రిబేటు

ఆర్యా!

ఈ సంవత్సరం అనావృష్టివల్ల పశ్చిమ గోదావరిజిల్లాలో చాలా ప్రమాద పరిస్థితులు యేర్పడనున్నాయి. మెట్టతాలూకాలలో మంచి నీళ్లేలేవు. తెల్లవారిలేస్తే ఆయాగ్రామాలలో ప్రజలకు తమకు తమపశువులకు మంచినీటిని సాందుట గురించేచెల్లుమనిపోవుచున్నది. మెట్ట పైరులు పూర్తిగాపోయినవి. "ముందున్నది ముసళ్ళపండుగ" అన్నసామెతగా డెల్టాయేరియాలోసాగుఅవ్వనిభూములుఅలావుంచినా, సాగు అయినమట్టుకు కొన్ని గ్రామాలకు నీరు అందుటలేదు. అందేగ్రామాలలో నవ్వములులంతంత మాత్రంగానే యున్నవి. 50 శాతం వంట దిగుబడితగ్గే ప్రమాదమున్నది. ఇకనాతులువున్న చోట్ల కొన్ని నూతులు ఎండిపోయినవి. గొట్టపు బావులక్రింద కొన్ని బోరింగులకు నీరులందక దానిక్రింద సాగు అయినభూమిమీదా పన్నములో ఎండిపోయినది. పోతే కొంచముగా వస్తున్న బోరింగులువున్నవి. వాటికి విద్యుత్ ఆధారంపై మోటార్లు తిరుగుచున్నవి. అనిసాగుచేసినది మొదలు 24 గంటలు తిరుగుచునేవున్నవి. ప్రభుత్వమువారు లోడ్ యూనిట్‌కు 0.8 పైసలు వుంటే,అది 0.12 పైసలకు పెంచారు.అందువల్ల నెల అయ్యేసరికి ఒక్కొక్కమోటారుకు రు: 400 నుండి 500 రూపాయలవరకు ఓట్లు అగుచున్నది. దానికి కొంత మంది రైతులు భయపడి వారు సాగు చేసిన భూమిలో సగం పైరుకుమాత్రమే నీరు తోడుకొనుచున్నారు. ప్రతినెల ఓట్లులు కట్టలేక కొన్ని గ్రామాలో ప్రజలకు, పశువులకు,యీ మోటార్లమీద తోడినీళ్లే ఆధారమగుచున్నది. అందువల్ల యీ పరిస్థితులలో ప్రభుత్వమువారు రైతుల కష్టనష్టములను ఆలోచించి, మొత్తం క్రావుదాకంలో 50 శాతం రేటు తగ్గించవలెను. ఓట్లుచేయకపోతే అట్లు సాగు చేయుచున్న రైతులు చాలా నష్టపోవుదురు. యీ రకమైన సాగుకు ఉత్పాదముగా ముందుకు వచ్చే రైతులకు నిరుత్సాహము పొర్పడును. అందువల ఉత్పత్తి తెబ్బతినును. యీ విషయము ప్రభుత్వమువారు వెంటనే గమనించి, వెంటనే ప్రకటన చేసి, నిరుత్సాహపడుతున్న రైతులను ఉత్సాహ పరితులను చేయవలెను.

లేనియెడల ఉత్పత్తి చాలా దెబ్బతినును.

చిలకూరి నరసింహమూర్తి,
(ఎన్నికైన అధ్యక్షులు.)
పశ్చిమ గోదావరిజిల్లా.

* * *

వాగన్ నీరు సిస్టర్నులో యిబ్బంది

ఆర్యా,

నాగార్జునసాగర్ కాల్వల నీళ్లు వదలనంతవరకు రాలేదని బాధపడ్డాము. వచ్చిన తరువాత కొత్తమాగాణి, తయారు చేయించుకొని నాట్లు వేసినాము. నీళ్లు తడిపెట్టుకొనుటకు పైవారు నీళ్లు రానివ్వటములు లేదు. ఈ సంవత్సరము సాగుకు యిచ్చిన భూమికే నీళ్లు యిస్తారని పల్లపుసాగు కాని, మెట్టసాగు కాని, యివ్వని భూములకు నీళ్లు యివ్వరని, అందువల్ల సాగు యిచ్చిన వారికే నీళ

ఆంధ్రానికి దుర్భిక్ష సహాయం కార్యక్రమాలకు రు. 15 కోట్లు

మంత్రివర్గం మంజూరు: మైనర్ ఇరిగేషన్ తూపార రక్షణ పథకాలకు ప్రాధాన్యం

హైదరాబాద్, సెప్టెంబరు 23

ఈ సంవత్సరం అక్టోబర్ నుంచి, 69 ఫిబ్రవరి వరకు దుర్భిక్ష సహాయ కార్యక్రమాలకోసం ఖర్చు చేయడానికి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిన్న రు. 15 కోట్లు మంజూరు చేసింది. దీనిలో రు. 5 కోట్లను అక్టోబర్, నవంబర్ నెలలలో ఖర్చు చేయడానికి విడుదల చేసినట్లు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ సహాయ కార్యక్రమాలలో చిన్ననీటి పథకాలు, భూసార రక్షణ కార్యక్రమానికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, జీరనరఫరా శాఖల మంత్రి శ్రీ వి. రాజా వెల్లడించారు.

మంత్రివర్గ సమావేశం అనంతరం శ్రీ రాజా విలేకరులతో మాట్లాడుతూ పై ఏడాది కరువుతో ఇబ్బందులనెదుర్కొనే ప్రదేశాలపై ఖర్చు జరుగగలదని చెప్పారు.

పశువులను లోతుచేయడానికి ఎక్కువ డ్యాంలు, బుగ్గలను ఇవ్వడం జరుగుతుందన్నారు. మంచినీటినాతులకు కూడా ప్రాధాన్యత యిస్తారన్నారు.

ఆరు టన్నుల బియ్యానికై కేంద్రానికి అభ్యర్థన

ఆంధ్రలో దుర్భిక్ష పరిస్థితులవల్ల యీ ఏడాది బియ్యం ఉత్పత్తి 15 లక్షలనుంచి 20 లక్షల టన్నుల వరకు తగ్గి వుండ వచ్చునని, అందువల్ల యీ ఏడాది యిక ఎంతమాత్రం ఇతర రాష్ట్రాలకు బియ్యాన్ని సరఫరా అవకాశం ఎంతమాత్రం లేదని అన్నారు. గోధుమతోపాటు ఒక లక్ష టన్నుల ముతకబియ్యాన్ని సరఫరా చేయవలసినదిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరనున్నదని కూడా ఆయన తెలిపారు.

శ్రీ రాజా నిన్న మధ్యాహ్నం యిక్కడినుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు. ఢిల్లీలో నేడు, రేపు జరిగే ముఖ్యమంత్రుల, ఆహార మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొంటారు. రాష్ట్ర ఆహార అవసరాలను గురించి కేంద్ర ఆహార మంత్రితో మాట్లాడతారు. ఆయన ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయీని కలిసికొని, రిగ్గుల దిగుమతికి విదేశీమారక ద్రవ్యాన్ని విడుదల చేయడాన్ని గురించి మాట్లాడతారు.

నదిచేం పొడుకుకాణాలను నెలకొల్పాలన్న అక్కాన్ని వీలైనంత త్వరగా సాధించాలని కూడా మంత్రివర్గం నిశ్చయించినట్లు శ్రీ రాజా చెప్పారు. ఈ దుకాణాల్ద్వారా ఆహార ధాన్యాలను ప్రభుత్వం విడుదల చేయడంవల్ల, స్వేచ్ఛామార్కెట్‌లో బియ్యంధర తగ్గుతున్నట్లు నివేదికలు అందాయని ఆయన చెప్పారు.

—— :o:— ——

పార్లమెంటు, సుప్రీం కోర్టు అధికారాలు

తెన్నేటి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 21: సమాజాన్ని పరిరక్షించటంలో పార్లమెంటుకుసుప్రీం కోర్టుకు సమిష్టిబాధ్యత ఉన్నది కనుక ఆ రెండింటి మధ్య విభేదాలు తలయెత్తరాదని పార్లమెంటు సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు పేర్కొన్నారు.

చట్టం చేయటంలో అత్యున్నతాధికారం పార్లమెంటుకుగలదు. చట్టానికి వ్యాఖ్యానం చేయటంలో అత్యున్నతాధికారం సుప్రీం కోర్టుకు గలదు. ఒకదానికంటే మరొకదానికి ఎక్కువ అధికారం కలదని లెనుకొనటంతప్పు అని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ విశ్వనాథం అన్నారు.

చట్టం చేయటంలో లోపాలుంటే వాటిని సుప్రీంకోర్టు తెలియచేయాలి. తప్పులను సరిదిద్దుకొనటానికి పార్లమెంటు సిద్ధంగా వుండాలి అని కూడ ఆయన అన్నారు.

సమావేశానికి శ్రీ శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు.

గురుకుల సాంప్రదాయ విశిష్టత

మంగళంపల్లి పట్టాభిరామయ్య 75 వ జన్మదిన సన్మానసభలో ఎనిల సూర్యచంద్రరావు ప్రశంస

విజయవాడ, సెప్టెంబరు 23 : ప్రముఖ తెలుగున విద్వాంసులు, ప్రశస్త సంగీత విద్వాంసులు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ తండ్రి శ్రీ మంగళంపల్లి పట్టాభిరామయ్య 75 వ జన్మదినోత్సవ సందర్భంలో మొన్న సాయంత్రం యిక్కడి శ్రీ సర్రా గోపాలకృష్ణయ్య భవనంలో శ్రీ విజయదుర్గా సంగీత విద్యత్సభ ఆధ్వర్యాన సన్మానం జరిగింది.

శ్రీ పట్టాభిరామయ్య కేన్సర్‌బాధితుడు, ప్రభుత్వ సంగీతకళాశాల అధ్యాపక బృందం, పట్టణంలోని సంగీత సభలు అత్యుత్సాహంతో యీ సన్మానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సన్మానసభకు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ పసల సూర్యచంద్రరావు అధ్యక్షతవహించి అనాదిగా మన దేశంలో ప్రవర్తమానం అవుతున్న గురుకుల విద్యాభ్యాసము, గురుకుల శ్రుత సాంప్రదాయము రానురాను గతించిపోతున్నాయని, తమ విచారం ప్రకటించి, శ్రీయుతులు నూకల చినసత్యనారాయణ ((ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల, విజయవాడ ప్రిన్సిపాల్) కంభంపాటి అక్కాజీరావుపంటి సత్శిష్యులను, శ్రీ బాలమురళీకృష్ణవంటి పుత్రరత్నాన్ని కన్న శ్రీ పట్టాభిరామయ్య ధన్యజీవి అని అనేక జన్మల తపః ఫలంవల్లతప్ప, ఆత్మోపబద్ధికి ఉపయుక్తమైన సంగీత విద్య లభ్యం కాదని, నద్గురువు దుర్లభం అని పేర్కొన్నారు.

శ్రీయుతులు నేతి లక్ష్మీనారాయణ భాగవతార్, పోలవరపు రామచంద్రరావు, అరిపిరాల సత్యనారాయణ, మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి, మహాదేవు రాధాకృష్ణరాజు, లంకా వెంకటేశ్వర్లు, నూకల చినసత్యనారాయణ, కంభంపాటి అక్కాజీరావు ప్రసంగించారు. ఆనంతరం విజయదుర్గా సంగీత విద్వత్సభ తరపున శ్రీ సర్రా గోపాలకృష్ణయ్య, శిష్య బృందం తరపున శ్రీ నూకల చినసత్యనారాయణ, ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల అధ్యాపక బృందం తరపున శ్రీ పి. సూర్యారావు, త్యాగరాజ కళాసమితి తరపున శ్రీ పాపూరి పాండురంగారావు సన్మానపత్రాలు సమర్పించి, నూతన వస్త్రాలతో సన్మానించారు. ఆనంతరం సద్గురు సంగీతసభ ప్రతినిధి, కనకదుర్గ కళాసమితి ప్రతినిధి, మల్లెల శ్రీరామమూర్తి, కృష్ణమూర్తి మొదలగువారు సన్మానించారు.

శ్రీ పట్టాభిరామయ్య ఉచితరీతిన సమాధానం చెప్పి, కృతజ్ఞత ప్రకటించిన తరువాత, ఆయన శిష్యులు శ్రీయుతులు నూకల చినసత్యనారాయణ, దుర్వాడ పెండురంగరావు,—కుమారి వి. టి. కనకదుర్గ గాత్రచర్చ చేశారు. శ్రీ కంభంపాటి అక్కాజీరావు వీణ కచ్చేరి చేశారు. శ్రీయుతులు కోటేపల్లి సూర్యప్రకాశరావు, నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు ఫిడేలు, మహాదేవు రాధాకృష్ణరాజు క్రొవ్విడి హనుమంతరావు, దండమూడి లక్ష్మీమోహనరావు మృదంగం వాయించి యీ సన్మానోత్సవాన్ని ఇయుప్రదం చేశారు. శ్రీ నూకల చినసత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

పశ్చిమ జర్మనీలో జోక్యం చేసుకునే హక్కు రష్యాకులేదు

బ్రిటన్ స్పష్టీకరణ: బాన్ రక్షణకు హామీ

బాన్, సెప్టెంబర్ 23: పశ్చిమ జర్మనీ వ్యవహారాలలో సోవియట్ రష్యా ఏకపక్షంగా బలప్రయోగ చర్యలతో జోక్యం చేసుకుంటే, పశ్చిమ జర్మనీకి వెంటనే అండగా రాగలని బ్రిటన్ మొన్న బాన్‌కు హామీ యిచ్చింది.

బ్రిటిష్ ప్రభుత్వం పై విధంగా హామీ యిస్తూ పంపిన లేఖను బాన్‌లో విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యాలయానికి అందజేశారు.

పశ్చిమజర్మనీపై కమ్యూనిస్టులు చర్య తీసుకునే పక్షంలో 'నాటో' దేశాలువెంటనే రంగంలోకి రాగలవని అమెరికా ఇదివరకే బాన్‌కు లిఖితపూర్వకంగా హామీ యిచ్చింది.

డచ్చి ప్రధాని పియట్ డిజాంగ్ పశ్చిమ బెర్లిన్ సందర్శించడానికి అభ్యంతరం పెట్టేందుకు రష్యన్లు ప్రయత్నిస్తున్నారని, దీన్ని బట్టి పశ్చిమ జర్మనీ పట్ల కమ్యూనిస్టులు గట్టిగా వ్యవహరించగలరన్న ఆందోళనను, ఇక్కడి దవుత్యవర్గాలవారు వెల్లడించారు.

పశ్చిమబెర్లిన్‌కు రాకపోకల విషయంలో రష్యన్లు ఇలాంటి కైఖరి చేపట్టడం ఇదే ప్రథమమని పరిశీలకులు భావిస్తున్నారు.

పశ్చిమ జర్మనీ వ్యవహారాలలో జోక్యం చేసుకునే హక్కు రష్యాకు కలదని సమితి ప్రణాళికా సూత్రాలే ఘన్నస్తున్నదని సోవియట్ యూనియన్ పునరుద్ఘాటించింది.

పశ్చిమ జర్మనీ విషయంలో సమితి ప్రణాళికలో పేర్కొనబడిన అధికరణలు ఇప్పుడు చెల్లుబాటుకాకుండ్లున్నాయని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు ప్రకటించినట్లు సోవియట్ ప్రభుత్వ పత్రిక "ఇజ్వెస్తియా" నిశితంగా విమర్శించింది.

పూర్వపు శత్రురాజ్యాలకు సంబంధించి సమితి ప్రణాళికలోని 53,107 అధికరణాలు పశ్చిమబెర్లిన్‌లో జోక్యం చేసుకుంటున్న పశ్చిమ జర్మనీకి పూర్తిగా వర్తిస్తాయని ఈ పత్రిక వ్రాసింది.

పశ్చిమబెర్లిన్ ఎట్ట పరిస్థితులోను పశ్చిమ జర్మనీకి చెందినదికాదని, ఈ విషయాన్ని బాన్‌లోనివారు, ఇతర పాశ్చాత్య దేశాల అధినేతలు మరచిపోరాదని "ఇజ్వెస్తియా" పేర్కొన్నది.

శాంతి సంధి కుదుర్చుకోవటంవంటి మౌలిక శత్రురాజ్యాలు గనుక దురాక్రమణవిధానాలను పునరుద్ధరింపజేస్తే, వాటిపై తగు చర్యలు తీసుకోడానికి భద్రతామండలి అంగీకారం లేకుండానే, సమితి ప్రణాళికలోని 53, 107 అధికరణాలు అనుమతిస్తున్నాయని ఈ పత్రిక తెలిపింది.

యూరోపియన్‌వ్యవహారాలలో ఉద్రిక్తవాతావరణం సృష్టించడానికి పశ్చిమ జర్మనీ నాయకులు ప్రయత్నిస్తున్నారని" ఇజ్వెస్తియా" ఆరోపించింది.

—— :o: ——

గాంగ్‌టాక్, సెప్టెంబర్ 23— సిక్కిం చోగ్యాల్, పాల్డెన్ థాండుప్ నామ్‌గ్యాల్ అధ్యక్షతను, 19 మంది సభ్యులతో మహాత్మా గాంధి శతజయంత్యుత్సవ సంఘం నిర్వాటయినట్టు మొన్న ఇక్కడ ప్రకటన జరిగింది.

రోదసియానంలో రష్యాకు ప్రథమస్థానం

అండన్, సెప్టెంబరు 23: 1957 అక్టోబర్‌లో స్పుట్నిక్—1 ఉపగ్రహం రోదసీలోకి చొచ్చుకొని పోయినప్పటి నుంచి సోవియట్ యూనియన్ రోదసీ యానంలో ప్రథమ స్థానంలో సంపాదించిన విజయాల పరంపరలో జాండు—5 రోదసీ నౌకను భూమిపైకి సురక్షితంగా దింపడం మరి కొత్త విజయంగా పేర్కొనవచ్చు.

చంద్రోపరితలంపై మానవుని దింపడంలో అమెరికాతో పోటీ పడుతున్న సోవియట్ యూనియన్ మొట్టమొదటిసారిగా భూమిచుట్టూ మానవునిపరిభ్రమింపజేసిన ఘనతను దక్కించుకున్నది. రోదసీ నౌకను పదిరోజుల్లో రోదసీలో విహరించిన మొదటి వ్యక్తి కూడా రష్యాకు చెందినవాడు కావడం మరో విశేషం.

స్పుట్నిక్—1 ప్రయోగం జరిగిన నెల రోజుల తర్వాత స్పుట్నిక్—2 లైకా కుక్కతో అంతరిక్షంలోకి వెళ్ళింది. 1961 ఏప్రిల్‌లో వాస్టాక్—1 రోదసీ నౌకలో మేజర్ యూరీగగారిన్ అంతరిక్ష యాత్ర చేసి వచ్చారు.

ప్రపంచంలోని రెండు అగ్రరాజ్యాలలో మధ్య రోదసీ యానం పోటీ తీవ్రం రూపం దరించింది. అమెరికాకు చెందిన కర్నల్ జాన్ గ్లెన్ 1962 ఫిబ్రవరిలో భూమి చుట్టూ పరిభ్రమణ చేశాడు. 1963జూన్‌లో వలెంటినా తెరెస్కోవా వోస్టాక్—6 నౌకలో భూమిచుట్టూ 48సార్లు తిరిగి రోదసీలో ప్రయాణం చేసిన తొలి మహిళ అయింది. 1964 అక్టోబర్‌లో అనేక మంది కూర్చోడానికి వీలయిన వోస్కాడ్ నౌకలో ముగ్గురు రోదసీయాత్రికులనురష్యా రోదసీలోకిపంపి మళ్ళీ ప్రథమస్థానాన్ని సంపాదించుకొన్నది.

1965 మార్చిలో అలెక్సీ లియనోవ్ రోదసీలో విహరించారు.

చంద్రునిచుట్టూ పరిభ్రమిస్తూ రోదసీ నౌకలను రోదసీలోనే కలుసుకొనేటట్లు చేయడం ద్వారా అమెరికా రష్యాను చేరుకోవడంతో, రష్యన్లు 1966 ఫిబ్రవరిలో లూనా—9 ఉపగ్రహాన్ని చంద్రమండలం పై సాఫీగా దింపడం ద్వారా మరో అడుగు ముందుకు వేశారు.

1967 ఏప్రిల్ వ్లాదిమిర్ కోమరోవ్ రోదసీలో పరకణించడంతో, ఈ విషయంలో కూడా రష్యాకే ప్రథమ స్థానం లభించింది.

ఎగుమతి దిగుమతుల కేంద్ర సంస్థగా ప్రభుత్వ వాణిజ్యసంస్థ

—పరిశీలక సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23 : ఎగుమతి, దిగుమతి రంగాలలో ముఖ్యమైన సరుకుల వ్యాపారాన్ని చేపట్టే కేంద్రసంస్థగా ప్రభుత్వ వ్యాపారసంస్థ రూపొందాలని ఆ సంస్థ సమీక్షా సంఘం లావిస్తున్నది.

ఆ యా సరుకుల వాణిజ్యంలో నష్టాలు యివ్వటం, అడుపుచేస్తూ వుండటం, విధాన నిర్ణయం, ఆర్థిక సహాయం, ఉన్నత నిపుణుల అదు చేకూర్చటం మొదలైన బాధ్యతలను ప్రభుత్వ వాణిజ్యసంస్థ చేపట్టవలసి వుంటుంది. ఎగుమతి దిగుమతుల వ్యాపారం చేసే ఆ యా సంస్థలనుండి ఎప్పటికప్పుడు నివేదికలు యీ సంస్థకు వస్తుంటాయి.

శ్రీ పి. టాండన్ అధ్యక్షతనగల సమీక్షా సంఘం యిదివరకు ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో యీ పథకాన్ని ఆమోదించలేదు.

వివిధ సరుకులకు వేర్వేరు సంస్థల ఏర్పాటు చేయటాన్నిగూడా యీ సంఘం మొదట అంగీకరించలేదు.

విశ్వ హిందూపరిషత్ ప్రపంచ సమాఖ్య

అలహాబాద్, సెప్టెంబరు 23— హిందూ సమాజంలో సమగ్రత సాధించి పటిష్ఠం చేసేందుకు, భారతదేశంలోని విశ్వ హిందూ పరిషత్, ప్రపంచంలోని వివిధ దేశాలలో అటువంటి వివిధ సంస్థల సమాఖ్యను ఏర్పరచాలని సంకల్పించింది.

ప్రపంచంలోని ఏకైక హిందూ రాజ్యం అయిన నేపాల్‌లో ఈ పరిషత్ ప్రధాన కార్యాలయం నెలకొల్పటం జరుగవచ్చునని పరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ శివరామ శంకర్ ఆపేటి ఇక్కడ విలేకరుల గోష్ఠిలో తెలియచేశారు.

సమాఖ్య ఏర్పాటయిన మీదట, ఏడెన్, కిన్యా, బ్రిటన్, త్రినిదాద్, మారిషస్, సింహళాలలోని పరిషత్ విభాగాలు స్వతంత్ర స్వవస్థలుగా పరిగణించటం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

అతి వేగపు ట్రాన్సిస్టర్ నెలకు 10/—
ఇంతవరకు ఆరు నెలల కాలంలో ప్రపంచ
ALL WORLD AGENCY
Kalyanapura, Delhi-6

ఎక్కువ సున్నగా గడ్డముచేయుటకు
రెండు వైపులా పదును కలదు.
రేజరులో విరిగిపోదు.
చాల రాయము మన్నుతుంది.
ZENITH
zeniTH
SPECIAL BLADE
సౌఖ్యముగా గడ్డము చేసుకొనుటకు ఎల్లప్పుడూ జెనిత్ బ్లేడులనే వాడండి
హింద్ రేజర్ & బ్లేడ్ కం. ప్రైవే

చంద్రమండలాన్ని పరిభ్రమించి 'జాండ్' రాక: రోదసీయానంలో రష్యాకు మరో విజయం

మాస్కో, సెప్టెంబర్ 23: యంత్రజోదితమైన రోదసీ నౌకను చంద్రమండలంచుట్టూ పరిభ్రమింపజేసి, దానిని తిరిగి భూమిమీదకు సురక్షితంగా తీసుకొనిరావడం ద్వారా రోదసీయానం రోజు చరిత్రలో తాము క్రొత్త విజయాన్ని సాధించినట్లు సోవియట్ యూనియన్ నిన్న ప్రకటించింది.

బుధవారంనాడు చంద్రమండలం చుట్టూ పరిభ్రమించిన జాండ్—5 రోదసీ నౌక మొన్న గాలిసుమ్మటం సహాయంతో హిందూమహాసముద్రంలో దక్షిణాఫ్రికాకు, పశ్చిమ ఆస్ట్రేలియాకు మధ్య దిగింది.

ఒక సోవియట్ అన్వేషకనౌకలోనివారు ఈ రోదసీనౌకను కనుగొని నౌకలోకి చేర్చారు.

మానవుని చంద్రమండలంపై దింపడానికి జరుగుతున్న కృషిలో ఈ ప్రయోగం ఒక మైలురాయిగా భావిస్తున్నారు.

మానవుని చంద్రమండలానికి పంపే లక్ష్యాన్ని సాధించే పోటీలో రష్యా, అమెరికా కంటే చాలా అగ్రగామిగా వుండడానికి ఈ ప్రయోగం దారితీసింది అని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

సోవియట్ యూనియన్ జాండ్—5ను గత ఆదివారంనాడు ప్రయోగించింది. ఆ రోదసీనౌక సెకండుకు 11—2 కిలోమీటర్ల వేగంతో భూమి వాతావరణంలో పునఃప్రవేశించింది.

రోదసీనౌక అన్వేషక బలాలకు దొరికిందని చెప్పడంవల్ల సముద్రంలో ముందుగా నిర్దేశించిన స్థలంలోనే అది దిగినదని విదితమవుతోంది.

మానవుని చంద్రమండలం దగ్గరకు పంపించి, తిరిగి రప్పించడానికి ముందు సోవియట్ యూనియన్ పదోసారి యంత్ర చోదితమైన రోదసీ నౌకను ప్రయోగించవచ్చునని శాస్త్రవేత్తలు అనుకొంటున్నారు.

జాండ్—5 అపారమైన శాస్త్రీయ భాగాన్ని తీసుకొనివచ్చినదని టాస్ పేర్కొన్నది. హూరిజన్ దీనికి 620 మైళ్ళ దూరంలో అది దిగినదని టాస్ తెలియజేసింది.

బెర్నార్డు లోవెల్ జోస్యం

లండన్, సెప్టెంబర్ 23 : రష్యన్ల ఆధ్వర్యంలోనే మానవ చోదితమైన రోదసీనౌకను చంద్రమండలం ఉపరితలానికి పంపించగలరని (బిటన్) జోడ్రెల్ బ్యాంకి రేడియో టెలిస్కోపు డైరెక్టర్ సర్ బెర్నార్డ్ లోవెల్ జోస్యం చెప్పారు.

రోదసీనౌకను సురక్షితంగా భూమిపైకి దింపడంలో విజయం సాధించినందుకు రష్యన్లను ఆయన అభినందించారు.

అద్యతనభావిలోనే మానవచోదితమైన రోదసీనౌక ప్రయోగం జరుగగలదని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

రష్యన్లు, అమెరికన్లకంటే చాలా ముందుగా చంద్రమండలాన్ని చాలా దగ్గరలోనుంచి చూడగలరని నిన్నటి ప్రయోగం నిరూపించినట్లు ఆయన చెప్పారు.

సోవియట్ తాజాప్రయోగాన్ని పరిశీలించిన బ్రిటిష్ బృందానికి సర్ బెర్నార్డ్ నాయకత్వం వహించారు.



నైతుసోదరులారా!
అన్ని పైరులకు చీడలు లేకుండుటకు. అత్యధిక పంటలకు ఎల్లప్పుడు.
పారామార్ 50% ఇ.సి.నే వాడండి.
(ఇథైల్ పరాథియాన్)
ISI మార్కు గ్యారంటీగల ఈ పారామార్ 50% ద్రావకము అన్ని పైరులపైనను పలురకముల చీడలకు బాగుగా పనిచేయును.
పారామార్‌కు సాటిమైన మా యీ క్రింది మంచిరకములైన ఇతర మందులపైననే ఆధార పడండి.
హెక్సాథియాన్. 20% ఇ.సి.
మాలామార్. 50% ఇ.సి.
హెక్సాడిన్. 20% ఇ.సి.
హెక్సాథిన్. 65% వె.ప. (జైనెబ్)-
కూప్రమార్. 50% వె.ప.
భారత్ పల్వరైజింగ్ మిల్సు (ప్రైవేట్) లిమిటెడ్.
బొంబాయి-25. మద్రాసు-19.
మీ అవసరములకు: మా ఆఫీసు, ట్రంకు రోడ్డు, గుంటూరు-1 ను సంప్రదించండి.
ELEGANT

పాత సాంప్రదాయానికి స్వస్తి

ఫిలిప్స్ కమాండర్
ఎక్కువగా ప్రగతిపొందిన ట్రాన్సిస్టర్ రేడియో

7 ట్రాన్సిస్టర్లు, 2 డయోడులు 3 వేవ్ బ్యాండులు, రెండు సిరియల్స్ కలిగిన ఈ క్రొత్త ట్రాన్సిస్టర్ సౌకర్యంగా ఎక్కడబడితే అక్కడికి తీసుకు వెళ్లడానికి పోర్టబుల్‌గా వుండి, పనితనములో పెద్ద రేడియో అన్నిటినీ తలదన్ని వుంటుంది. ఫిలిప్స్ సహోదరిక్ ట్రాన్సిస్టర్ శ్రేణిలో కమాండర్ సమ్యాతి సమ్మతినది.

'సాంప్రదాయధిక్కారము'లైన రేడియోలను పరిపడుచుచే వెల రూ. 105లు మొదలు రూ. 768 లు వరకుగల శ్రేణిలోప్రతిది మీరు కొనితీరవలసిన పరిష్కృతమైన రేడియో అని చెప్పుటాదికి మా డీలర్లు సంతోషిస్తారు.

మా ఫిలిప్స్ కమాండర్ భారతదేశంలో ఎక్కడ కొన్నాసరే దేశమంతటా ఫిలిప్స్ ఫ్యాక్టరీ తర్ఫీదు పొందిన డీలర్ల చేత సర్వీసు చేయించుకోవచ్చు.

ఇప్పుడు బ్యాటరీలు సిద్ధంగా లభించును



(ఆంధ్రప్రదేశ్‌కు అనుమతింపబడిన మెయిన్ డీలర్లు

పద్మా & కంపెనీ
మెయిన్ రోడ్. గుంటూరు.

సిటీ ఎంపోరియమ్
స్టేషన్ రోడ్డు. పవర్‌పేట. ఏలూరు.

విజయ & కో.
మెయిన్ రోడ్డు, గుంటూరు.

వాసవి జెనరల్ ట్రేడర్స్
తిమ్మంచెర్ల. P.O. గుంతకల్లు.

కే. ఎస్. కోసిగి & సన్సు
చౌక్ బజారు, కర్నూలు,

నేషనల్ సౌండ్ ఇంజినీరింగ్ వర్క్స్
మెయిన్ రోడ్డు. కాకినాడ.

చంద్రమోహన్ & కో.
ట్రంక్ రోడ్డు. కడప.

సిసి ఆర్ట్ ఎంటర్‌ప్రైసెస్
రేడియో సేల్స్ & సర్వీసు, మదనపల్లె.

సాయినాథన్ & కో.
ట్రంక్ రోడ్డు. నెల్లూరు.

సిటీ ఎంపోరియమ్
రాష్ట్రపతి రోడ్. తణుకు.

వైజాగ్ రేడియో కో.
మెయిన్ రోడ్. విశాఖపట్టణం.

మోడరన్ ఆటో స్టోర్సు
కాన్వెంట్ స్ట్రీటు. విజయవాడ.

భాస్కరా ఎలెక్ట్రిక్ స్టోర్సు
275-10. బజార్ స్ట్రీటు. చిత్తూరు.

వాణీ ఏజెన్సీస్
గంగమ్మ పెంపుల్ స్ట్రీట్. ప్రొద్దుటూరు, (కడప జిల్లా)

శ్రీ జి. ఎస్. సాహి

బొంబాయి, సెప్టెంబరు 23— హిందూస్థాన్ టైమ్స్ పత్రికకు చెందిన శ్రీ జి. ఎస్. సాహి 1968—69 సంవత్సరానికి ఆడిట్‌బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్స్, (ఎ. బి. సి.) చెయిర్మన్‌గా ఎన్నిక అయ్యారు.

ఇక్కడ జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది.

సమాచార ప్రసారశాఖ మంత్రిశ్రీ కె. కె. షా, సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఉపాధ్యక్షులుగా హిందూస్థానీ టైమర్ చెయిర్మన్ శ్రీ వి. జి. రాజాధ్యక్ష గౌరవ కార్యదర్శిగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వార్తా పత్రికల (గ్రూపు (బొంబాయి)కు చెందిన శ్రీ టి. ఎస్. కృష్ణన్, ఎవరెస్ట్ అడ్వర్టైజింగ్‌కు చెందిన శ్రీ ఎ. ఎస్. ఎటేల్, గౌరవ కోశాధికారిగాను ఎన్నిక అయినారు.

కాళ్లలో మేకులా?

చింతపడవద్దు
పాదాలలోని మేకులను వేళ్లలో పోగొట్ట స్వస్థ పరచు పైపూతవందు.
వెల రు. 5/-
స్వయంగా లేక వి.పి.పి. ద్వారా పొందవచ్చును.
శ్రీ అంబికా మెడికల్ హాల్
పి.బి. నెం. 300, 19, కుమరప్పముదలి వీధి, (మౌంట్ రోడ్ కీడ్ సమీపం) మద్రాసు - 1. ఫోన్: 37533.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL

1968_69 లో మీ అదృష్టము
మీకు ఒక పోస్టుకార్డుమీద యే పుష్పమో, పేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి మేము మీకు రాబోవు పన్నెండు నెలలోపలగో ముఖ్య సంఘటనలు అనగా వ్యాపారంలో లాభనష్టాలు, సర్వీసులో ప్రమోషన్ & బదిలీలు, వర్షము, పిల్లల జననం, వివాహం, ముఖ సంతోషాలు మరియు చెడు నక్షత్రములకు శాంతిచేకూరు విధానములు రు 1—25 లకే సంపెదము. పోస్టేజి అదనం. ఈవిధంగా చూచి తృప్తి చెందగలరు.
Pt. DEV DUTT SHASTRY
Raj Jyotshi, (APM) P.B. 86,
JULLUNDUR CITY.

తాగాకు ఒక రాత్రియంటు

అధిక లాభాలను పొందడానికి
సిబా
కీటకసంహారిణులను వాడండి
డిమెక్రాన్ 100
నువాన్ 100 ఇసి
కోసాన్
కుమాన్
సిబా ఆఫ్ ఇండియా లిమిటెడ్.
పెస్టిసైడ్స్ డివిజన్.
పోస్టు బాక్సు 479, బొంబాయి-1
CIBA
CIBA 66/145 TEL

మెసర్స్ ఫారమ్ కెమికల్స్,
24—11—63, పట్నంబజారు, గుంటూరు.

రాష్ట్రంలో నిరువు ప్రాంతాల్లో 50 వేల టన్నుల జొన్న సప్లై

ఒంగోలు తాలూకాలో జరిగిన సభలలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

ఒంగోలు, సెప్టెంబరు 23: రాష్ట్రంలో ప్రతిసాలుగైదు ఏండ్లకు ఒకసారి అనావృష్టి పరిస్థితులకు గురి అయ్యే 75 తాలూకాల్లో శాశ్వత క్షామ నివారణకుగాను చతుర్థ పంచవర్ష ప్రణాళికలో రు. 40 కోట్లు ఖర్చు కాగల పథకాలను చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న పేర్కొన్నారు.

ఒంగోలు తాలూకాలోని అనావృష్టి ప్రాంతాలను ముఖ్యమంత్రినేడు సందర్శించి కొన్ని గ్రామాలలో జరిగిన సభలలో ప్రసంగించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితులలోవున్నప్పటికీ ఆహార సమస్య గురించి ఆందోళన చెందనవసరం లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. మధ్య ప్రదేశ్ నుంచి 50 వేల టన్నుల జొన్నలు కొనుగోలు చేశామని వాటిని కరువు ప్రాంతాలలో కిలో 55 పైసలు వంతున విక్రయించే ఏర్పాట్లు చేస్తామని శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి 17వ తేదీ ఉదయం ఇక్కడ నుంచి బయలుదేరి వెలంపల్లి వెళ్ళారు. అక్కడి లిఫ్ట్ ఇరిగేషను పథకానికి ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యమంత్రి వెంట ఇరిగేషన్ మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి, మునిసిపల్ పరిపాలనాశాఖ మంత్రి శ్రీ ఎస్. చెంచురామానాయుడు, గుంటూరు జిల్లా రెవిన్యూ ఆఫీసర్ శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం, ఒంగోలు సబ్‌కలెక్టర్ శ్రీ వేణుగోపాలరావు, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంతదాయుడు, జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ రెడ్డెయ్య ప్రదేశ్‌కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ లొండా నాదురెడ్డి శ్రీయుతులు దాసరి ప్రకాశం, చింతా రామచంద్రారెడ్డి, వి. సి. కేశవరావు(శాసన సభ్యులు) ప్రభృతులు వున్నారు.

వెలంపల్లి సభ

వెంపల్లి సభలో మద్దిపాడు సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. పున్నయ్యచౌదరి ముఖ్యమంత్రికిస్వాగతం చెబుతూ సమితిలో దుర్భిక్ష పరిస్థితులను వివరించారు. సహకార పద్ధతిపై లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు చేపట్టడానికి ప్రభుత్వం ఆటంకాలు కల్గించరాదని శ్రీ పున్నయ్యచౌదరి కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "ఈ ఏడాది జూన్‌లో దాదాపు వర్షాలు పడలేదు. జూలైలో కొద్ది వర్షం వచ్చినా అన్ని ప్రాంతాలలో లేక పోవడం వల్ల, తమరి ఈ నెల మొదటివారం వరకు వర్షాలు పడనందున రాష్ట్రానికి అపారమైన నష్టం వాటిల్లింది. చెరువుకింద మధ్యతరహా ప్రాజెక్టులకిందపైతం 50 శాతం భూముల్లో నాట్లు పడలేదు. నూటికి 40 వంతులు మెట్టపైర్లు వేయడానికి పొద్యపడలేదు. రాష్ట్ర వ్యాప్తంగా మెట్టప్రాంతాల్నిటిలో ఇదే పరిస్థితి యేర్పడింది. అయితే పోయిన వారంలో పడిన వర్షాలువల్ల పైర్లు ఎలా ఉన్నా ప్రజలకు కొంత వూపిరి వచ్చింది. రాష్ట్రం మొత్తంమీద మొదటి పంట దెబ్బతిన్నది.

"ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు తలపెట్టి ఎంత డబ్బు ఖర్చు పెట్టినా సకాలంలో వర్షాలు పడక పోతే ఏమీ ప్రయోజనం లేదు. గత ఏడాది రాష్ట్రంలో కరువుకు 6½ కోట్లు ఖర్చు పెట్టాము. ఈ ఏడాది ఇంతకు 5,6 రెట్లు ఖర్చు పెట్టినా సరిపోతుందా అనే సంశయం కలుగుతుంది. ధనికులు కష్టంకాలం వచ్చినప్పుడు పేదలను ఆదుకోవాలిగాని ఆశపడకూడదు. భూమి తనఖా బ్యాంకులు ఈ దశలో రైతులకు విరివిగా అప్పులు యివ్వాలి. వినుకొండ, ఒంగోలుతాలూకాలు గత ఏడాదికూడా దెబ్బతిన్నాయి. రాష్ట్రం మొత్తం మీద లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను చేపడితే మంచిదని భావిస్తున్నాను.

అంతకుముందు ఒంగోలులో ఒంగోలు సమితి అధ్యక్షుడు శ్రీ పోతులచెంచయ్య ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఒంగోలు సమితిలో సహాయ కార్యక్రమాలకు 11 లక్షల రూపాయలు యివ్వాలని ఆయన అర్థించారు.

కొలదంకోట

అనంతపురం కొంచనకోట లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ ఎస్. చెంచురామానాయుడు అధ్యక్షత వహించారు. పంచాయతీవారు, తాలూకా యువజన కాంగ్రెస్ కైస్తవ సంఘాలవారు ముఖ్యమంత్రికి వినతిపత్రాలు సమర్పించారు.

జిల్లా పరిషత్ సభ్యుడు శ్రీ ఆర్. వి. కోటయ్య ఒక విజ్ఞాపన పత్రం సమర్పిస్తూ వ్యవసాయ కార్మికులకు సత్వరమే ఉపాధి సౌకర్యం కల్పించాలని కోరారు.

శ్రీ చెంచురామానాయుడు మాట్లాడుతూ వర్షాలు లేక ప్రజలు కరువు కాటకాలతో బాధపడు తున్నారని అన్నారు. ఒంగోలు దక్షిణ ప్రాంతంలో ఒక అంగుళం మేర అయినా ఈ ఏడాదిసాగు కాలేదని అన్నారు. క్షామ నివారణకు శాశ్వత చర్యలు తీసుకోడానికి ముఖ్యమంత్రి కృతనిశ్చయులై వున్నారని శ్రీ చెంచురామానాయుడు వివరించారు.

ప్రభుత్వ పరిస్థితి ప్రజాసీమం గుర్తించి సహకరించాలని శ్రీ నాయుడు విజ్ఞప్తిచేశారు.

ఇరిగేషన్ మంత్రి శ్రీ శీలంసిద్ధారెడ్డి ప్రసంగిస్తూ కరువు నివారణకు సకలవిధాల ఎదుర్కొనడానికి ప్రభుత్వం సంసిద్ధంగా వుందన్నారు. పట్టిష్టమైన చర్యలు తీసుకొంటామన్నారు. ఒంగోలు ప్రాంతానికి 2,3 ఏండ్లలో నాగార్జునసాగర్ జలాలు లభించేపని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఇలా అన్నారు. "మంత్రులు అధికారులు వివిధ ప్రాంతాల్లో పర్యటించి ప్రజల యిబ్బందులను తెలుసుకొంటున్నారు ఒంగోలు ప్రాంతంలంత పరవాలేదు. వినుకొండ, దర్శి, పొదిలి ప్రాంతం ప్రజలు చాలా బాధపడు తున్నారు. నాగార్జునసాగర్ క్రింద 4 ఏండ్లలో 22 లక్షలు ఎకరాలు సాగులోకి వస్తే యిబ్బందులు తీరుతాయి. శాసన సభ్యులు అయితేనేమి, నేను అయితేనేమి ఎక్కువమంది పెట్టు ప్రాంతాలకు చెందిన వారము. అక్కడి ప్రజల సాధకబాధకాలు మాకు తెలుసు.

"పంటలు పండిస్తేనే ప్రాజెక్టులను కట్టుకున్న ప్రయోజనం పొందగలుగుతాము. నాగార్జునసాగర్‌పై వెచ్చించినసొమ్ము రైతులు మూడేండ్లలో పంటలద్వారా సంపాదించగలరు. ఎక్కువ పంటలు పండించడానికి రైతులు కృషి చేయాలి. మనశక్తిని నిర్మాణ కార్యక్రమాలకు,సాముదాయక ప్రయోజనాలను వినియోగించాలి. సంఘంలో ఘర్షణ లేకుండా సామరస్యంగా కృషిచేస్తే దేశం ముందుకు పోతుంది. ప్రజల మేలునుకోరే డ్రైనేజీసెస్సు విధిస్తున్నాము. భవిష్యత్తు ఉజ్వలం కావడానికి రైతులు ఈ సెస్సు చెల్లించాలి".

కొత్తజిల్లా ఏర్పాటు గురించి చెప్పడించడానికి ఈ సభలో ముఖ్యమంత్రి నిరాకరించారు.

నేలటూరు

అనంతరం ముఖ్యమంత్రిబృందం నేలటూరు వెళ్ళారు. పంచాయతీవారు ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇలా పేర్కొన్నారు: ఒంగోలు తాలూకాలోని 90 గ్రామాల్లో చౌకదుకాణాలు ఏర్పాటు చేస్తున్నాము. మధ్య ప్రదేశ్‌నుంచి తెచ్చినజొన్నలు తక్కువ ధరకు కరువు ప్రాంతాల్లో విక్రయిస్తున్నాము. అలజడులేనిసీసంతమాత్రాన సమస్యలు తీరవు. కేంద్రప్రభుత్వ బృందం యిప్పుడు రాష్ట్రంలో పర్యటిస్తున్నది. వారి నివేదిక అందిన వీదన కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి తగు సహాయం చేస్తుంది. నేను రెండుసార్లు ఢిల్లీవెళ్ళి అక్కడి క్షామ పరిస్థితులను వారికి వివరించాను. మన పరిస్థితిని అర్థం చేసుకొనికేంద్రం సముచిత సహాయం చేయగలదని భావిస్తున్నాను.

చీమకుర్తి

చీమకుర్తిలో జరిగిన సభకు శ్రీ లొండా నారపరెడ్డి (ఎం. ఎల్. సి.) అధ్యక్షత వహించారు.

శాసన సభ్యుడు శ్రీ వి. సి. కేశవరావు మాట్లాడుతూ రోడ్డుపనులు వెంటనే చేపట్టి కార్మికులకు ఉపాధి కల్పించాలని అన్నారు.

శ్రీ నారపరెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్టనిష్టూరాలు ముఖ్యమంత్రికి క్షుణ్ణంగా తెలుసునని ఈ పరిస్థితిలో తీసుకోవలసిన చర్యలను తీసుకొంటారని అన్నారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ నాగార్జునసాగర్ మొదటి దశ 1971 నాటికి పూర్తికాగలదని అన్నారు. రాష్ట్రంలో 65 లక్షల ఎకరాల మాగాణిలో 30 లక్షల ఎకరాలు దెబ్బతిన్నదని అన్నారు. 120 లక్షలు మెట్టప్రాంతంలో 50 లక్షల ఎకరాల్లో పైర్లువేయలేదని అన్నారు. ప్రజల నిబ్బరంతో ధైర్యంతో పరిస్థితిని ఎదుర్కొనాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తిచేశారు. మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి బృందం పొదిలి చేరారు.

పామూరు సభ

ముఖ్యమంత్రి అంతకుముందు కనిగిరి తాలూకా పామూరు సభలో ప్రసంగిస్తూ వాల్పప పంచవర్ష ప్రణాళికా కాలంలో విద్యుచ్ఛక్తి సౌకర్యాలు విస్తరించవేయడానికిగాను రు: 200 కోట్లు కేటాయించ సంకల్పించినట్లు తెల్పారు. ప్రజలకు అంచెలు అంచెలుగా అన్ని సౌకర్యాలు కలుగ జేస్తామని ఏ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయబోమని అన్నారు. గుండ్లకమ్మ, మూసీనదులపై ఆప్షిడెక్టులు నిర్మించి కనిగిరి, పొదలి, దర్శి తాలూకాలకు నీటిపారుదల సౌకర్యం కలుగజేస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

శాసన సభ్యుడు శ్రీ పులిచెంకటరెడ్డి ప్రసంగిస్తూ కరువు పనులకు ఎక్కువ నిధులు కేటాయించాలని కోరారు. జొన్నలు, రాగులు ధరలు విపరీతంగా పెరిగి పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితి యిలా కొనసాగితే లూటీలు జరుగగలవేమోనని శ్రీ వెంకటరెడ్డి ఆందోళన తెలియ జేశారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ రేదాలదశరథ రామరెడ్డి కూడా ప్రసంగించారు.

గొల్లపల్లిచెర్వుఆయకట్టు రైతులు ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించి పాలేరుపై ఆనకట్ట నిర్మించి 16 వేల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి కనిగిరి తాలూకా నుండి ఉదయగిరి తాలూకా ప్రవేశించగానే కరువు,ఆకలి అని వ్రాసివున్న బోర్డులు ఆయనకు స్వాగతం చెప్పాయి. మెండీకట్ట, రామరాజు చెర్వులను మరమ్మతు చేయించాలని, వెలుబావులతోపూడిక తీయించాలని, బావులు త్రవ్వించాలని కోరుతూ కొల్లుపారి సాలెం గ్రామస్థులు విజ్ఞాపన పత్రం సమర్పించారు.

రసిగుంటపాడు, జడదీని, తెబ్బాపాడు, మిత్తలూరు, పిండమూరు గ్రామస్థులు ముఖ్యమంత్రికి వినతిపత్రాలు సమర్పించారు.

ఆత్మకూరు సభ

సాయంత్రం ఆత్మకూరులో జరిగిన సభకు మంత్రి (శ్రీ శీలం సిద్ధారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నెల్లూరుజిల్లా మెట్టప్రాంతాలకు నాగార్జునసాగర్ నీరుసరఫరా, సోమశిల ప్రాజెక్టు నిర్మాణం జరిగితే జిల్లా దారిద్ర్యం పూర్తిగా తీరుతుందన్నారు. ముఖ్యమంత్రి ఈ సభలో ప్రసంగిస్తూండగా కుండపోతగావర్షం కురిసింది. ముఖ్యమంత్రి భారీ వర్షం కురిసి సందుకు హర్షం తెలిపుచ్చారు.

శాసన సభ్యుడు శ్రీ పిళ్ళాకూరు రామచంద్రారెడ్డి, పంచాయతీ సమితివారు,తాలూకా కాంగ్రెస్‌వారు ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. సర్వశ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి (జిల్లా పరిషత్ అధ్యక్షుడు), ఆనం సంజీవరెడ్డి (ఎం. ఎల్. ఏ.) బెజవాడపాపిరెడ్డి (ఎం. ఎల్. ఏ.) జి. సి. కొండయ్య మంత్రి శ్రీ చెంచురామానాయుడు గారలు మాట్లాడుతూ అందరూ కూడా సోమశిలప్రాజెక్టు నిర్మించవలసిన అవసరతను వక్కాణించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్.చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ సోమశిల ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కూడా తోడ్పడడానికి ముందుకు రావాలని అన్నారు. సోమశిల ప్రాజెక్టు నిర్మిస్తే మూడు తాలూకాలు నిశ్చయమైన ప్రయోజనం పొందగలవని ముఖ్యమంత్రి సముచితమైన నిర్ణయం తీసుకుంటారని శ్రీ చంద్రశేఖరరెడ్డి వివరించారు

హైదరాబాదులో ఈ నెల 16వ మతిస్థిరంలేని పిల్లల చికిత్సా కేంద్రానికి మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం చేశారు. ఆరోగ్యమంత్రి శ్రీ ఇబ్రహీంఅలీఅన్సారీ, వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి, డాక్టర్ పి. తిరుమలరావు ప్రభృతులను ఈ చిత్రంలో చూడవచ్చు.



విద్యాలయంలో గణనియమైన సేవచేసి రాష్ట్రపతి బహుమతి పొందిన శ్రీ నల్లూరి మోజెస్ మోహన్. (మచిలీపట్నం)

ధరల అదుపుకు చర్యలు

రాజమండ్రిలో అనధికార నిఘా సంఘం ఏర్పాటు

రాజమండ్రి, సెప్టెంబరు 23: పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు గురించి ప్రజల గోడు విన్నవించుటకుగాను పూరేగింపుతో సబ్‌కలెక్టరుచుదర్శకు వెళ్ళి శ్రీ బి. బాలాజీదాసు ప్రభృతులు ఒక విజ్ఞప్తి సమర్పించారు. సబ్‌కలెక్టరు శ్రీ ఎస్. పార్థసారథి వోపికతో విని, ధరలు అదుపుచేయుటకు సహకారమీయవలసిన వర్తకులు పౌర ప్రముఖుల సమావేశ మొకటి తమ కార్యాలయంలో ఏర్పాటుచేశారు

నిత్యావసరవస్తువులనమ్మే వర్తక సంఘాల ప్రతినిధులూ, వాణిజ్య మండలివారూ, రాజకీయపార్టీల పెద్దలు, మున్సిపల్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, పత్రికా ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్నారు.

సబ్‌కలెక్టరు శ్రీ పార్థసారథి, సివిల్ సప్లయిస్ తహశీల్దారు శ్రీ టి. ప్రహ్లాదరావు అక్కుర్ల బియ్యం సరఫరాకూ, పంచదార పంపిణీకి తీసుకున్న చర్య వివరించారు. 80 బియ్యం దుకాణాలు, 75 పంచదారడీలర్లనూ ఏర్పరిచామనీ, అక్కుర్ల బియ్యం కిలో 1 కి 0—97 పైసలకు ఆ డిపోజీలో లభ్యమవుతున్నట్లు తెల్పారు.

సర్వశ్రీ జి. ఎస్. బాలాజీదాస్, బి. ఆర్. ఈశ్వరప్ప, సలుమూరి పోతరాజు, వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ కొవ్వూరి నాగిరెడ్డి, లోలుగు బోగులు, నార శ్రీరాములు (మున్సిపల్ కౌన్సిలరు), యామన వెంకటస్వామి, డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు ప్రభృతులు వినమయదార్థ యిక్కట్లూ, వర్తకులకష్టాలూ తెల్పారు. అంతా కూడా ధరలను అదుపు చేయుటకు ఏర్పరచబడే నిఘా సంఘానికి సంపూర్ణ సహకారం యిస్తామని వాగ్దానం చేశారు.

తర్వాత రెవిన్యూ, పౌర సరఫరా, వాణిజ్యసమ్మేళన శాఖాధికార్లతోను, వర్తక, పౌర ప్రతినిధులతోను ఒక అనధికారిక నిఘా సంఘాన్ని ఏర్పాటు చేశారు. (స్వ. వి.)

విద్యాభివృద్ధికి ప్రయివేటు కళాశాలల్లో హెచ్చు అవకాశం

శ్రీ పి. వి. నరసింహారావు అభిప్రాయం : వరంగల్లులో కొత్తకళాశాలకు ప్రారంభోత్సవం

వరంగల్లు, సెప్టెంబరు 23 : ప్రభుత్వ కళాశాలల్లో విద్యాప్రమాణాలు పరిమిత స్థాయిలో వుంటున్నవనీ, ప్రయివేటు కళాశాలల్లో విద్యావిలువను, అధిక నిర్బంధతను అభివృద్ధి చేయుటకు బాగా అవకాశం వుంటుందనీ, రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు 19 సాయంకాలం ఇక్కడ చందా కాంతయ్య స్మారక అర్ట్స్, సైన్సు కళాశాలను ప్రారంభోత్సవం చేస్తూ పేర్కొన్నారు.

అందరుచేత యీ కళాశాలను ప్రభుత్వ అధీనంలోకి మార్చటానికి ప్రయత్నించవద్దని కళాశాల కమిటీ వారికి మంత్రి సలహా ఇచ్చారు.

ఎ. వి. ఎస్. పి. హైస్కూలు ఆవరణలో జరిగిన యీ కళాశాల ప్రారంభోత్సవ సభకు ఉస్మానియా యూనివర్శిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. రెడ్డి అధ్యక్షతవహించారు.

సభకు ఎమ్. ఎల్. ఏలు, ఎమ్. ఎల్. ఏలు, ప్రముఖ వైద్యులు, న్యాయవాదులు, ప్రొఫెసర్‌లు, ఉపాధ్యాయులు, ప్రముఖ పౌరులు, పంచలాది విద్యార్థులు హాజరైనారు.

ఈ సంవత్సరం జనవరి అగాయతు, రాష్ట్రంలో 18 కళాశాలలు కొత్తగా ప్రారంభించబడినవనీ, మరిరెండు కళాశాలలు ఒకటి నెల్లూరులోను, మంగళగిరి శ్రీకాకుళంలో ఈనెల ఆఖరువారంలో ప్రారంభం అవనున్నవనీ మంత్రి తమ ప్రసంగం కొనసాగిస్తూ అన్నారు.

కళాశాలకు పూర్తిసరికరాలు సమకూర్చుటకు, భవన నిర్మాణంతోసహా కనీసం రు. 15 లక్షలు కావాలనీ, అందుచే అన్ని సరికరాలను, ధనాన్ని సమకూర్చుకొనుటకు గట్టికృషి చేయాలని కమిటీకి శ్రీ నరసింహారావు సలహా ఇచ్చారు. ప్రభుత్వం కళాశాల అభివృద్ధికి సహాయంచేసే విషయం సానుభూతితో పరిశీలించగలదని హామీ ఇచ్చారు.

కళాశాల లతి స్వల్పవ్యవధిలో ప్రారంభించుటకు కమిటీ చేసిన అవిరళ కృషిని తమ అధ్యక్ష ఉపన్యాసంలో వైస్‌ఛాన్సెలరు డాక్టరు డి. ఎస్. రెడ్డి అభినందించారు. కళాశాల అభివృద్ధికి కమిటీ బాగా కృషిచేయగలదని తమ విశ్వాసం ప్రకటించారు.

కళాశాలను పూర్తిహంగులతో, అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అన్నివిధాల తోడ్పడుతుందనటానికి, కళాశాల ప్రారంభోత్సవం చేయటానికి విద్యామంత్రి అంగీకరించటమే ప్రబల నిదర్శనమని డాక్టర్ రెడ్డి అన్నారు.

స్వర్గీయ చందా కాంతయ్య ప్రబల ఆకాంక్ష ప్రజల నిరాశాలు, ప్రభుత్వ అనుకూల వైఖరి వలన కళాశాల రూపొందుటకు వీలయినదని, తొలుత స్వాగతం చెప్పుతూ, కళాశాల కమిటీ అధ్యక్షులు జిల్లాకలెక్టరు శ్రీ టి. వేదాంతం పేర్కొన్నారు.

భవన నిర్మాణంతోసహా కళాశాలకు అన్ని హంగులూ కల్గించుటకు ప్రభుత్వం సహాయపడాలని శాసనసభ్యుడు, కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ టి. ఎస్. మూర్తి విజ్ఞప్తి చేశారు.

కమిటీ కార్యదర్శి శ్రీ ఇ. తోటం రెడ్డి, వందన సమర్పణ చేశారు.

సాయంకాలం గిర్మాజీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బేసిక్ ట్రయినింగ్‌స్కూలు విద్యార్థుల సభలో మంత్రి ప్రసంగించారు. అనంతరం శ్రీ తోటం రెడ్డి ఇచ్చిన విందుకు హాజరయ్యారు. (స్వ. వి)

వాయిదాల పద్ధతిపై యాంత్రిక నావలు

జాలరులకు సహాయంచేయడానికి ప్రభుత్వయోచన

అమలాపురం, సెప్టెంబర్ 23.

సముద్రం లోతుప్రాంతాలకుపోయి చేపలు పట్టుకోవడానికి కొత్తరకం వలలను, నైలాన్ దారాన్ని సబ్సిడీపై యివ్వడానికి, 80 వేల ఖరీదుచేసే యాంత్రికనావలు అయిదువేల రూపాయల హామీమీద నెలవారీ చెల్లింపుపై యివ్వడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని మత్స్యపరిశ్రమ శాఖమంత్రి శ్రీ వెంగళ్ళ సత్యనారాయణరావు పేర్కొన్నారు

జాలరులను షెడ్యూల్డ్ తెగలవారి కింద పరిగణించివారికి ఎక్కువగ ప్రభుత్వ సహకారం అందించేవిధంగా చూడగలనన్నారు.

పల్లం, పోర, మొల్లేటిమొగ, బలుసుతిప్ప గ్రామాలలో సమర్పించిన సన్మాన పత్రాలకు పై విధంగా మంత్రి సమాధానం చెప్పారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలకు అధ్యక్షత వహించిన శ్రీ పెదిసింగి లక్ష్మణరావు,నయనాల గణేశ్వరరావులు మాట్లాడుతూ "మత్స్యపారిశ్రామికులు తాము ఆర్జించిన ధనమును సద్వినియోగం చేసుకొనవలయుననియు, ప్రభుత్వం అందించుచున్న సదుపాయములను వినియోగించుకొని తమ ఆర్థిక స్థోమత పెంచుకోవలసినదిగా" కోరారు. శ్రీ పళ్ళ వెంకట్రావు మాట్లాడుతూ, అమలాపురం సెంట్రలు డెల్టాఫిషరిమెన్ కోఆపరేటివ్ సొసైటీని మత్స్య పారిశ్రామికులు పూర్తిగాఉపయోగించుకోవాలన్నారు.మత్స్యశాఖ డైరెక్టరు శ్రీ మొహిసిన్‌బిన్‌షబీర్ మత్స్యపారిశ్రామికులుపరిశ్రమాభివృద్ధికి వెన్నెముకవంటి మారనియు వారి ఆర్థిక పురోభివృద్ధికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేయగలదని చెప్పారు.

బలుసుతిప్ప గ్రామ సర్‌పంచ్ శ్రీ సత్యలింగనాయకర్ "బీద మత్స్య పారిశ్రామికులకు ఆర్థిక యిబ్బందులు తొలగించి, వారికి మంచి నీటివసతుల, రహదారి సౌకర్యములు కలుగ చేయవలసినదిగాను, పట్టిన చేపలు చెడిపోకుండా నిలువచేసే కలకత్తా, హైదరాబాద్, బొంబాయి పట్టణములకు సరసరి సంపీడుటకు రవాణా సదుపాయములను కలుగజేసి మత్స్యపారిశ్రామికులపాటునకు ఎక్కువ గిట్టుబాటు అయ్యేటట్లుగాచూడవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఎక్సైజు,మద్యనిషేధ,మత్స్యశాఖామంత్రి శ్రీ వెంగళ్ళ సత్యనారాయణరావు మత్స్యపారిశ్రామికుల స్థితిగతులను స్వయంగా తెలిసికోవడానికి ముమ్మిడివరం నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పెదిసింగి లక్ష్మణరావు, ముమ్మిడివరం సమితిఅధ్యక్షులు శ్రీ ఆకాశం చిట్టిబాబు, శ్రీ పళ్ళ వెంకట్రావు,ముమ్మిడివరం బి డి ఒ ఇన్‌ఛార్జి శ్రీ కె. వి. రెడ్డి, ముమ్మిడివరం డిప్యూటీ తహసీల్దారు శ్రీ రవుల్లా, సమితి మత్స్యశాఖ విస్తరణాధికారి శ్రీ కె బలరాము దాసు, ఇతర అధికారులు, అనధికారులు, పాల్గొన్నారు.

ముమ్మిడివరం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఆకాశం సన్యాసి (చిట్టిబాబు) మంత్రికి స్వాగతం చెప్పారు. శ్రీయుతులు అరధాని నరసింహమూర్తి, లంకవెంకట్రావు, మల్లాడి చిన నరసింహమూర్తి, సత్యలింగ నాయకర్, నరసింహమూర్తి, హోలేటి దేశాలుగాగల మత్స్య పారిశ్రామిక ప్రతినిధి సంఘము మంత్రి వర్యులకు వారు ఎదుర్కొంటున్న బాధకబాధకాలను పేర్కొన్నారు.

—:o:—

సాగర్ విశ్వవిద్యాలయ ఆంధ్ర సాంస్కృతిక సంఘం

సాగర్ (ఎం. పి.), సెప్టెంబరు 21 సాగర్ విశ్వవిద్యాలయ ఆంధ్ర సాంస్కృతిక సంఘం ఆధ్వర్యాన జరిగిన సమావేశానికి విశ్వవిద్యాలయం కులపతి, ప్రొఫెసరు ఎమ్. పి. శర్మ ప్రధాన అతిథిగా వ్యవహరించారు. విశ్వవిద్యాలయములోనున్న సుమారు నూరు మంది ఆంధ్రులు సాగర్ కంటోన్మెంటులోను, నగరములోను వున్న మరొక 150 మంది ఆంధ్రులు, మిగతా ప్రొఫెసరులు ఈ సభకు విచ్చేశారు. ప్రొఫెసరు ఎమ్. పి. శర్మ ప్రసంగిస్తూ, ఆంధ్రుల సంస్కృతిని, తెలుగు సాహిత్యములోనున్న గొప్పతనమును, తెలుగు నాటకములోనున్న ప్రత్యేకతను వివరించారు. త్రిభాషా పథకము అమలు జరిగినట్లయితే, దక్షిణాది భాషలలో ఒక భాషగా తెలుగును విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తామన్నారు.

సాగర్ విశ్వవిద్యాలయంలో పాలకాలము నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న శ్రీ పుమకొల్లు సత్యనారాయణ సమాకారంతో సభ జయప్రదంగా జరిగింది.

సభాపంతరము తొలగని తెరలు అయితే ఆర్కోణం కాకపోతే కుంభకోణం అను వాటికలను ప్రదర్శించారు..

నెలకు రు 600 సంపాదించండి
'ఎస్‌కార్ట్' 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ (ట్రాన్సిస్టర్డ్) అమ్ముటకు 30% కమిషన్ పొందు పర్చతి మీద ఏజెంట్లు కావలెను. ఎగుమతులకు, టాంపిల్ (ట్రాన్సిస్టర్)కు వ్రాయండి. ఉచితంగా సంపెదము
JAPOO (A.P.T. 27)
P. O. Box 1382, Delhi-6.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు ప్రకటన నెం. 3/జి.వి.సి.నెం. 1/1968-69

ఈ దిగువ పేర్కొనబడిన పనులకుగాను రిజిస్టరు చేయబడిన కంట్రాక్టర్లనుండి మరియు ప్రసిద్ధి చెందిన ఫర్ములనుండి ముద్ర చేయబడిన టెండర్లు పిలువబడుతున్నవి

| క్రమ సంఖ్య | పని వివరము | పనియొక్క అంచనా రూ. లు. | టెండరు చలాను రూపముల

తైనేపల్లి కళాశాల

తైనేపల్లి, సెప్టెంబర్ 23: ఇక్కడ జరిగిన కళాశాల అభిమానుల సమావేశంలో [illegible] ప్రభుత్వం నుండి కళాశాల నిర్మాణం [illegible] వివరించారు. శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య, శ్రీ వెలుగూరి వెంకటేశ్వర్లు, శ్రీ [illegible] ఆదినారాయణ, శ్రీమతి ఉపురనేని సాధు [illegible] శ్రీ చతుర్వేదుల సీతారామశాస్త్రి [illegible] రావూరి రాములు కళాశాల నిర్మాణ [illegible] గురించి ప్రసంగించారు.

శ్రీ అక్కినేని [illegible], పి. జగన్నాథరావు, పి. [illegible], యు వెంకటేశ్వర్లు, డా: పి. [illegible] ప్రకాశరావులు కూడా ప్రసంగించారు. [illegible] యస్. కృష్ణానందంతలకు కృతజ్ఞతలు తెలుపుతూ, వందన సమర్పణచేశారు.

—o:—

పార్వతీపురం తాలూకాలో ఉగాది విష్టి

పార్వతీపురం, సెప్టెంబరు 23: పార్వతీపురం తాలూకాలోని జంజావతి రిజర్వాయర్ [illegible] చేబూనాలు సాలూరు తాలూకాలో [illegible] నుండి పనుపలేయ ప్రాజెక్టు నిర్మాణ [illegible] ప్రభుత్వం చేపట్టాలని, జిల్లా అభివృద్ధి [illegible] సమావేశంలో శాసనసభ్యుడు శ్రీ ఎం. [illegible] మానాయుడు కోరారు. తాళ్ళబుండి [illegible] పని ప్రారంభించాలని, రాధాసాగరం [illegible] యుయ్యేరువు మొదలగు పెద్ద చెరువుల [illegible] పూర్తి చేస్తే పార్వతీపురం [illegible] నీటి ఎద్దడి తగ్గగలదని ఆయన [illegible]

పార్వతీపురం తాలూకాలో ఏర్పాటైన వంపల్ల ఏర్పడిన దుర్భిక్ష పరిస్థితిని ఆయనజిల్లా కలెక్టరుకు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు

ఎన్నుల పిమాలు నిలుపుదల చేయాలని నాకటిపోలు ప్రారంభించాలని, సహాయ కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఉత్తరాంధ్రలోని కొండజాతి వారిని ఎక్కువ [illegible] వారికోసం గంజి కేంద్రాలు ప్రారంభించాలన్నారు

గత నెలంతా ఒక నెల పరిస్థితి మరింత క్షీణించింది. పార్వతీపురం, బొబ్బిలి సాలూరు తాలూకాలలో వెంటనే సహాయ కార్యక్రమాలు ప్రారంభించవలసిందిగా ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

—o.o—

కనకదుర్గ ఆలయంలో నేడు పరాత్రి మహోత్సవాలు

విజయవాడ, సెప్టెంబరు 23: శ్రీ కనకదుర్గ మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం శ్రీ శరన్నవరాత్రులు మహోత్సవాలు యీ నెల 23వ తేదీ నుండి అక్టోబరు 1వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరుగుతాయి.

రోజు అమ్మవారికి వివిధ విశేష అలంకారాలతో పాటు నిత్యమూ వేదపారాయణ, మన్యసూక్త పారాయణ, నవదేవీ భాగవత, బాలాజపం, సప్తశతీపారాయణ, సూర్య నమస్కారములు నవగ్రహ జపము, పురాణ ఉపన్యాస, సంగీత హరికథ, తరంగ, నృత్య, గీత, వాయిద్య కాలక్షేపాలతో యీ ఉత్సవాలు నిర్వహింపబడుతాయి

దివి తాలూకా గ్రామంలో సహస్ర ఘటాభిషేకం

శ్రీకాకుళం (దివి), సెప్టెంబర్ 23—కృష్ణాజిల్లా దివి తాలూకా శ్రీకాకుళంలో వరుణదేవుని అనుగ్రహంకోసం మల్లేశ్వరస్వామి వారికి సహస్ర ఘటాభిషేకం, శ్రీకాకులేశ్వర స్వామివారికి అర్చనలు, రాజరాజేశ్వరీ అమ్మవారికి కుంకుమ పూజ, ప్రసన్నాంజనేయస్వామికి ఆకు పూజ జరిపారు.



ఉస్మానియాలో ఆలీనవాజజంగ్ పీఠాన్ని స్థాపించడానికి ఉద్దేశించిన నిధిని ఆలీనవాజజంగ్ స్మారకసంఘం అధ్యక్షులు శ్రీ కె.వి. రంగారెడ్డి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి సమర్పించిన దృశ్యం.

నెల్లూరు కాసల్యమైన మహిళా కళాశాల

ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

నెల్లూరు, సెప్టెంబరు 23: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇక్కడి దొడ్ల కొమరయ్య ప్రభుత్వ ఆర్ట్స్, సైన్సు మహిళా కళాశాలకు నూతన ప్రారంభోత్సవం చేశారు.

విద్యామంత్రి నరసింహారావు సభలో మాట్లాడుతూ విద్యారంగంలో సౌకర్యాలను కల్పించడంలో వ్యత్యాసాలు పోవాలన్నారు. సౌకర్యాలను అందరికీ సమానంగా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నాల్గవ ప్రణాళికలో స్త్రీ విద్యా వ్యాప్తికి ఎక్కువ నిధులను కేటాయించే విషయాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.

కళాశాలస్థాయిలో సహ విద్య ఉండాలన్నారు, కమ్యూనిటీసర్వీస్ మంత్రి శ్రీ జె. వి. రఘునాథరెడ్డి కూడా శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి దాతృత్వాన్ని ప్రశంసించారు

కేంద్ర పిటిపారుదల శాఖా మంత్రి డా॥ కె.ఎల్. రావు రాష్ట్ర పిటిపారుదల అధికారులు శ్రీ శిలుబుడ్డెప్ప కూడా సభలో మాట్లాడారు. ప్రిన్సిపాల్ శ్రీమతి శివమాలి సభకు సమర్పణ చేశారు.

అంతకు ముందు శ్రీ రఘునాథరెడ్డి టవున్ హాలులో స్వర్గీయ ఎ. సి. సుబ్బారెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. నెల్లూరు ప్రోగ్రెసివ్ యూనియన్ ఈ సభను ఏర్పాటుచేసింది. సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎల్. రెడ్డి స్వాగతం పలికారు.

స్వర్గీయ ఎ. సి. సుబ్బారెడ్డి జాలియస్ సీజర్‌వంటి వారని శ్రీ రఘునాథరెడ్డి జోహార్లర్పించారు. శ్రీ సుబ్బారెడ్డి ప్రజలను ప్రేమించేవారని, ప్రజల ఆయనను ప్రేమించేవారని అన్నారు. అధికారానికిగాని, పలుకుబడికి గాని ఎ. సి. ఎన్నడూ లొంగలేదు.

మధ్యతరగతి వారు అధికారంలోకి రావడానికి ఎ. సి మార్గాన్ని సుగమంచేశారన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, స్వర్గీయ ఎ. సి. ఆరు సంవత్సరాల కాలంలో రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ వ్యక్తిగా ఆవిర్భవించారన్నారు. శ్రీ సుబ్బారెడ్డితో తన విభేదాలు తమ వ్యక్తిగత సంబంధాలను ఎన్నడూ దెబ్బతీయలేదన్నారు. ఎ. సి. విశ్వవ దృక్పథం కలవారన్నారు.

ఆయన ప్రజల మనిషి అన్నారు. ఆయన మృతి రాష్ట్రానికి తీరనిలోటు అన్నారు

ఈ కళాశాల భవన నిర్మాణాలకు వ్యయం 21 లక్షల రూపాయలు. నెల్లూరు—సూదలకూరు రోడ్డులోని కలెక్టరు పాత నివాసానికి సంబంధించిన 22 ఎకరాల ఆవరణలో కళాశాలను ఏర్పాటు చేశారు.

వేయి మంది విద్యార్థులు అధ్యయనం చేయడానికి వీలుగా రెండు అంతస్థుల భవనం ఏర్పాటు చేశారు. మొదటి అంతస్థు భవన వైశాల్యము 68720 చదరపు అడుగులు. రెండవ అంతస్థు 29400 చ. అ.లు.

ఈ మహిళా కళాశాలకు ఆధునిక లేబరేటరీ సౌకర్యములు, పారిశుద్ధ్య వ్యవస్థ ఏర్పాట్లు ఉన్నాయి. సి. యు. సి.కి ఒకటి బి. ఎస్. సికి రెండు లేబరేటరీలు చొప్పున ప్రతి శాఖకు మూడు లేబరేటరీలు ఉన్నాయి. జూ ఆలజీ మ్యూజియం రెండుస్టోర్సులు ఉన్నాయి. బాటనీ ప్రత్యేక తోట. లేబరేటరీలకు నీటి సరఫరాకు విడుదలకు ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం రూ 54600లు మంజూరు చేసింది. ప్రహరీ గోడ నిర్మాణానికి రూ 88300లు మంజూరు చేశారు.

—o:—

చెరకు ఉత్పత్తిదారుల రాయబారవర్గం

నూజివీడు, సెప్టెంబర్ 23— చెరకు ఉత్పత్తిదారులకు సరసమైన ధరలు నిర్ణయించాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞాపన పంపవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తిదారుల రాజకీయవర్గం ఈ నెల 10 వ తేదీన ఢిల్లీకి ఒకబృందాన్ని పంపాలని నిర్ణయించింది.

ఈ రాయబారవర్గంలో పిన్నమనేని చెరకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు శ్రీ వి. కొండలరావు, పామర్రు కోట చెరకు ఉత్పత్తిదార్ల సంఘం కార్యదర్శి శ్రీ నన్నపనేని సూర్యారావు, ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తిదారుల సంఘ కార్యదర్శి శ్రీ భావనారాచారి సభ్యులు.

గత నెలరోజులలో అనేక చెరకు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు ఫ్యాక్టరీలకు సప్లయిచేసే చెరకు ధర టన్ను 110 రూపాయలు పుండాలని, పంచదార ధర టన్ను 200 రూపాయలు నిర్ణయించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు అనేక పర్యాయాలు విజ్ఞప్తి చేశారు.

డ్రైనేజి సెస్సుకు రైతుల వ్యతిరేకత

పశ్చిమగోదావరి జిల్లాలో రిట్ దాఖలుకు సన్నాహాలు

భీమవరం, సెప్టెంబరు 23 : పశ్చిమ గోదావరి జిల్లా డ్రైనేజి సెస్సు వ్యతిరేక రైతు కార్య నిర్వాహక వర్గం సమావేశం బుటీపల యిక్కడ జరిగింది.

సమావేశంలో రైతు సంఘ కమిటీని ఎన్నుకొన్నారు. డ్రైనేజి సెస్సు చట్టంపై హైకోర్టులో రిట్ దాఖలు చెయ్యాలని దానికి గాను ప్రతి తాలూకా నుండి జిల్లాలో మొత్తం 10 వేలు సేకరించాలని అలాగే డ్రైనేజి సెస్సు చట్టం సరద్దు చేసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుటకుగాను జిల్లా అంతటి నుండి ఒక ప్రతినిధి వర్గాన్నిపంపాలని, ప్రతినిధి వర్గానికి సహకరించవలసిందిగా జిల్లాలోని, యం. పి.లు యం. యల్. ఏలు, పరిషత్ చైర్మెన్‌లు, యం. యల్. సిలు, బ్లాక్‌ల ప్రతినిధులను అభ్యర్థించుటకు నిర్ణయించి యీ దిగువవారితో ఒక సంఘాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ దంతులూరిరుద్రమరాజు, ఉపాధ్యక్షులు శ్రీ నెక్కంటిజనార్దనరావు, శ్రీ కోదూరి వెంకట నర్సింహారావు, శ్రీ పుప్పాలరామమూర్తి, శ్రీ సెమ్మెళ్ల వెంకట నర్సింహరాజు, శ్రీ చేకూరి వెంకటపతిరాజు. కోశాధికారిగా శ్రీ ముదుండి [illegible] రాజు, కార్యదర్శి శ్రీ నంబూరి [illegible], సహకార్యదర్శులు శ్రీ గంగిరెడ్డి [illegible], బూరగా అప్పలరాజు, కానుపర్తి వెంకట రాయపరాజు, పద్దాల వెంకటస్వామి, దూళ్ళబండి పోలిసెట్టి, ఇందుకూరి సుబ్బరాజు, [illegible] సభ్యులుగా ఎన్నుకోబడినారు. 10 వేల రూపాయలు సేకరించుటకు బాధ్యతలు వారికి అప్పగించాలని నిర్ణయించారు.

—o:—

సహకార రంగంలో తూరు గోదావరి ముందంజ

కాకినాడ, సెప్టెంబర్ 23: సహకార సెంట్రల్ బ్యాంకులకు రావలసిన అప్పులలో బకాయి బుణాలు 20 శాతం మించి ఉండరాదని ఇటీవల ఏలూరులో జరిగిన ప్రాంతీయ సమావేశాలలో రాష్ట్ర అభివృద్ధి మండలివారు నిర్ణయించారు.

రాష్ట్రంలోని 25 సహకార కేంద్ర బ్యాంకులలోను 10 బ్యాంకులు మాత్రమే ఈ లక్ష్యాన్ని పూర్తి చేయగలిగాయి.

తూర్పు గోదావరిజిల్లాలోని కోనసీమ, రాజమండ్రి, రామచంద్రపురం, కాకినాడ బ్యాంకులు లక్ష్యాన్ని సాధించాయి.

పశుగ్రాసానికి రైతులకు సబ్సిడీ

పశ్చిమగోదావరిజిల్లా సహకార పాల మార్కెటింగ్ సంఘం అభ్యర్థన

పాలకొల్లు, సెప్టెంబర్ 23 : పశ్చిమ గోదావరిజిల్లా పాల మార్కెటింగ్ సహకార సంఘాన్ని (పాలకొల్లు) రాష్ట్ర పాల కమీషనర్ శ్రీ సి. కృష్ణారావు సందర్శించారు సంఘ సభ్యుల సమావేశం జరిగింది. జిల్లా సంఘ సభ్యులు పాల ఉత్పత్తిదారులు, సరఫరాదార్లు,నినియదారులుతో సభకుహాజరైనారు.

సభకు పాలకొల్లు పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ చోడిశెట్టి సూర్యారావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర పాలసరఫరా సంఘాధ్యక్షులు శ్రీ అట్లూరి నాగయ్య అతిథులకు స్వాగతం చెప్పారు. మార్కెటింగ్ సొసైటీ ఆవశ్యకతను, గత రెండు మాసములుగా ఆ సంఘం సాధించిన అభివృద్ధిని వివరించారు.

తణుకు, కొవ్వూరు, నర్సాపురం, నిడదవోలు, తాడేపల్లిగూడెం, పాలకొల్లులలో శాఖలు ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు రోజుకి సుమారు 9000 లీటర్ల స్వచ్ఛమయిన పాలు సరఫరా చేస్తున్నది.

ప్రభుత్వం వారు చేబట్టిన పాలప్రాజెక్టు పథకం మార్కెటింగ్ సొసైటీ పాలసేకరణకు ఆటంకము కారాదని అన్నారు. పై సొసైటీలో నిష్క్రియం కాగా మిగిలిన పాలు విలువ చేసికొనుటకు తగిన కూలర్లు, ఇతర ఆధునిక పరికరాలు సరఫరా చేయుటకున్నూ పదరు పాలను సరాసరి సొసైటీనుండి ప్రాజెక్టు వారు ఖరీదు చేయుటకున్ను తగిన ఏర్పాట్లు గావించాలని కమీషనరును కోరారు.

శ్రీ చోడిశెట్టి సూర్యారావు తొలి పలుకుల అనంతరం ఆచంట ఫిర్కా రైతు సంఘాధ్యక్షులు శ్రీ నెక్కంటి జనార్దనరావు ప్రసంగించారు. పాల ఉత్పత్తిలో రైతు ఎదుర్కొంటూన్న సమస్యలను వివరించారు. ప్రస్తుత ధరవరలనుబట్టి పాల ఉత్పత్తి ఏ మాత్రము లాభదాయకము కాదన్నిన్ని పశుగ్రాసానికి రైతుకు గ్రాంటు సబ్సిడీ లభించేదాకా అభివృద్ధి కుంటుపడి పోవచ్చునని అన్నారు. పశుగ్రాసానికి రైతులకు సబ్సిడీ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

శ్రీ కర్రి సోమేశ్వరరావు మాట్లాడుతూ, జిల్లా మార్కెటింగ్ సొసైటీ, దానికి అనుబంధ శాఖలు చేసిన పిమ్మట పాల సరఫరాలో గణనీయమయిన మార్పు వచ్చినదనిన్ని ప్రస్తుతము ఉత్పత్తి దారులకు నిర్ణీతమయిన సబబయిన ధర అభించుటయే గాక వినియోదార్లు కూడ తమ తృప్తిని వెలిబుచ్చుచున్నారు అని అన్నారు. సంఘానికి తోడ్పడవలసిందిగా కమీషనర్‌ను కోరారు.

కమీషనర్ శ్రీ సి. కృష్ణారావు ప్రసంగిస్తూ, పాలకొల్లు, రాకముందు తణుకు, నర్సాపురం శాఖలు చూచానన్నీ అక్కడ జరుగుచున్న పని చాలా తృప్తికరముగా యున్నదని మార్కెటింగ్ సొసైటీ పని ప్రారంభించిన ఆరు వారములలోనే ఆరు బ్రాంచిలు ప్రారంభించుటయూ, రోజు1 కి సుమారు 9000 లీటర్ల పాలు సేకరించి విక్రయించుటయు తనకు చాలా ఆనక్తినీ ఉత్సాహమునూ కలిగించినదని అన్నారు.

[illegible] ప్రభుత్వం రాష్ట్రమందలి అన్ని జిల్లా కేంద్రములలోనూ సేకరించబోవునని ఇటీవల ప్రకటించినది. అదేవిధంగా కేంద్రములు ప్రారంభించుట కంటే ఈ జిల్లాలో పశుపోషణ పాల ఉత్పత్తిలో ఎలా అభివృద్ధి రాగలదని పాడి పరిశ్రమల పిమ్ము క్రింద 4 సం॥ కాలంలో 328 లక్షల రూపాయలు [illegible] మయిన దన్ని మార్కెట్లు, కార్యాలయములు, పాల సరఫరా వాహనములు గడితిన అరుగుతి సరిగా [illegible] ముందు సబ్సిడీ రూపేణాయనూ, అప్పు రూపేణనూ అభివృద్ధి చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వముపై కలదని అన్నారు.

శ్రీ కర్రి సోమేశ్వరరావు మాట్లాడుతూ, జిల్లా మార్కెటింగ్ సొసైటీ, దానికి అనుబంధ శాఖలు చేసిన పిమ్మట పాల సరఫరాలో గణనీయమయిన మార్పు వచ్చినదనిన్ని ప్రస్తుతము ఉత్పత్తి దారులకు నిర్ణీతమయిన సబబయిన ధర అభించుటయే గాక వినియోదార్లు కూడ తమ తృప్తిని వెలిబుచ్చుచున్నారు అని అన్నారు. సంఘానికి తోడ్పడవలసిందిగా కమీషనర్‌ను కోరారు.

కమీషనర్ శ్రీ సి. కృష్ణారావు ప్రసంగిస్తూ, పాలకొల్లు రాకముందు తణుకు, నర్సాపురం శాఖలు చూచానన్నీ అక్కడ జరుగుచున్న పని చాలా తృప్తికరముగా యున్నదని మార్కెటింగ్ సొసైటీ పని ప్రారంభించిన ఆరు వారములలోనే ఆరు బ్రాంచిలు ప్రారంభించుటయూ, రోజు1 కి సుమారు 9000 లీటర్ల పాలు సేకరించి విక్రయించుటయు తనకు చాలా ఆనక్తినీ ఉత్సాహమునూ కలిగించినదని అన్నారు.

[illegible] ప్రభుత్వం రాష్ట్రమందలి అన్ని జిల్లా కేంద్రములలోనూ సేకరించబోవునని ప్రకటించినది. అదేవిధంగా కేంద్రములు ప్రారంభించుటకు పశుపోషణ పాల ఉత్పత్తిలో ఎలా అభివృద్ధి రాగలదని పాడి పరిశ్రమల పిమ్ము క్రింద 4 సం॥ కాలంలో 328 లక్షల రూపాయలు [illegible] మయిన దన్ని మార్కెట్లు, కార్యాలయములు, పాల సరఫరా వాహనములు గడితిన అరుగుతి సరిగా [illegible] ముందు సబ్సిడీ రూపేణాయనూ, అప్పు రూపేణనూ అభివృద్ధి చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వముపై కల

క్రీడారంగం:

డేవిస్‌కప్ టెన్నిస్: జపాన్‌పై భారత్ విజయం

డబుల్స్‌లోను, రివర్స్ సింగిల్స్‌లోను భారతీయ అటగాండ్ర గెలుపు

టోక్యో సెప్టెంబర్ 23: డేవిస్‌కప్ టెన్నిస్ టూర్నమెంటులం ఫైనల్స్‌లో భారతదేశం గెలుచుకొంటుంది

భారత్‌జట్టు నేడు జపాన్‌మీద 4—1 ఆధిక్యతను సంపాదించింది.

డబుల్స్‌లో జైదీప్ ముఖర్జీ, రామనాథ కృష్ణన్‌లు, జపాన్‌కు చెందిన కోజీ వతనాబే, ఇషాపో వతనాబేలను నిన్న 6—3, 6—2, 5—7, 1—6, 6—0 స్కోరుతో వోడించారు.

నేడు జరిగిన రివర్స్ సింగిల్స్ పోటీలో రామనాథన్ కృష్ణన్ జపాన్‌కు చెందిన కీషీలో యూనాగీపై 6—4,6—3, 6—1సెట్లతో గెలిచాడు.

దీనితో అంతర్ మండలం సెమీఫైనల్స్‌లో పశ్చిమజర్మనీతో ఆడే హక్కును భారత్ సంపాదించుకున్నది.

31 సంవత్సరాల వయస్సుగల రామనాథ కృష్ణన్ నాయకత్వం వహించే జట్టు జపాన్ డేవిస్‌కప్ అటగాండ్రను వోడించడం 1956 నుంచి వరుసగా ఇది ఎనిమిదవసారి.

ఇంద్రప్రస్థ భవన్ సంఘటన

న్యాయవిచారణకై ఒత్తిడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 : ఇంద్రప్రస్థ భవన్‌లో గురువారమునాడు జరిగిన పోలీసు చర్యలపై న్యాయవిచారణ జరపాలన్న తమ కోర్కెను ఒత్తిడి చేస్తూ కేంద్ర పబ్లిక్ వర్క్స్ శాఖ సిబ్బంది మూడవ రోజుగా నేడు పనికి హాజరు కాలేదు.

ఈ సిబ్బంది కోర్కెను సమర్థిస్తూ నేటి ఉదయం ఇంద్రప్రస్థ భవనం ముందు నలుగురు వలంటీర్లు ధారణ జరిపారు.

తలనొప్పి ?

అవేదన్

తీసుకొని చిటికిలో పోగొట్టండి

ఆశ్చర్యకరమైన 'ఎవిస్' కల అవేదన్ తలనొప్పి, జలుబు, ఫ్లూ ఇతర శరీర నొప్పులను త్వరగా, సురక్షితమునా, నిశ్చయముగా నివారణచేస్తుంది.

SARABHAI CHEMICALS

Shilpi SC 3/68 Tel

బస్సు బోల్తా 28మందిమృతి

జమ్మూకు 110 మైళ్ళ దూరంలో దుర్ఘటన

జమ్మూ, సెప్టెంబరు 23: జమ్మూకు ప్రయాణికులను తీసుకునివస్తున్న ఒక బస్సు నిన్న మధ్యాహ్నం బల్తాతిరిగి 400 అడుగుల లోతైన లోయలో పడిపోయి 28 మంది ప్రయాణికులు దుర్మరణం పాలైనారు. కండక్టర్ సహా 6 గురికి తీవ్రంగా గాయాలైనాయి.

బస్సు ఖాసీనల్లా అనే లోయలోకి పడిపోయింది. ఈ ప్రాంతం జమ్మూకు 110 మైళ్ళ దూరంలో జమ్మూ—శ్రీనగర్ రోడ్డుపై వున్నది. క్షతగాత్రులను ఆసుపత్రికి చేర్చారు. బస్సులో 34 మంది వున్నారు. నిన్నరాత్రి కాంగానే రక్షణ కార్యక్రమాలు నిలుపుదలచేశారు. నేటి వుదయం తిరిగి ప్రారంభించారు. ఒక "క్రేన్"ను కూడా తీసుకుని వచ్చారు.

రష్యాతో భారత్ ఆర్థిక చర్చలు

రెండు బృందాలు మాస్కో చేరిక

మాస్కో, సెప్టెంబర్ 23 : భారత—సోవియెట్ దేశాల మధ్య ఆర్థిక రంగంలో సహకారానికై చర్చలు జరుపటానికి రెండు భారత ప్రతినిధి వర్గాలు మాస్కో చేరాయి. వీటిలో ఒకదానికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఆర్. గాడ్గిల్, రెండవదానికి శ్రీ కె.డి. మాలవ్య నాయకులు.

కేరళకు రిజర్వు దళాల తరలింపు సమర్థనీయం

రాష్ట్రంతో సంప్రతించ నవసరంలేదని కేంద్ర న్యాయశాఖామంత్రి ప్రకటన

కొచ్చిన్, సెప్టెంబర్ 23 : గత గురువారంనాడు జరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల లాంఛనప్రాయపు సమ్మె సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేసిన విధంగా, ఏ రాష్ట్రానికైనా కొన్ని అత్యవసరమైన కేంద్ర ప్రభుత్వ సంస్థల పరిరక్షణకుగాను రిజర్వు పోలీసు దళాలను తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్రం సంప్రతించవలసిన బాధ్యత ఏమీలేదని కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ గోవిందమీనన్ నిన్న ప్రకటించారు.

రాజ్యాంగంలోని 365వ అధికరణం కింద విదేశీ దురాక్రమణ లేక అంతరంగిక కల్లోల పరిస్థితి నుంచి ప్రతిరాష్ట్రాన్ని పరిరక్షించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి కలదని ఆయన అన్నారు. అంతరంగికంగా ఏర్పడే కల్లోలాలకు రాష్ట్రప్రభుత్వం మద్దతు వున్నప్పుడుకాని, విదేశీ దురాక్రమణతో రాష్ట్ర ప్రభుత్వం కుమ్మక్కు అయినప్పుడుకాని సంప్రతింపుల ప్రశ్న వుండదని ఆయన అన్నారు.

కేరళలో మూడురోజులపాటు పర్యటించేందుకు న్యాయశాఖామంత్రి నిన్న ఉదయం విమానంలో ఇక్కడకు వచ్చారు.

కేంద్రప్రభుత్వోద్యోగులసమ్మె విషయంలో అత్యవసరసర్వీసులకు వ్యతిరేకంగా తలపెట్టిన చర్యలను తాము బలపరస్తున్నామని, రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్స్‌ను గౌరవించబోమని కేరళ ప్రభుత్వం ప్రకటించిందని, ఇదిగా కేరళ ప్రభుత్వం రాజ్యాంగంలో సూచించిన విధంగా విధుల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వంతో సహకరించడానికి వ్యతిరేకించిందని ఆయన పేర్కొన్నారు.

అల్లర్లు అంటే అర్థం వీధులలో పోరాటమే కానక్కరలేదని, సమ్మె సందర్భంలో కేరళలో విధి నిర్వహణలోగల వ్యక్తులను ఎన్నుకుని పోవడంకూడా దీనికిందే వస్తుందని ఆయన వివరించారు.

శాంతి భద్రతలు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినవని, అంతరంగికంగా జరిగే అల్లర్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలన్న కేరళ ముఖ్యమంత్రి అభిప్రాయం వాస్తవంకాదని ఆయన అన్నారు.

కేంద్ర రిజర్వు పోలీసు దళం పార్లమెంటు చట్టం కింద రూపొందినదని, రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూలులో "కేంద్ర సాయుధ దళాలు" అన్న శీర్షికలో కేంద్రం జాబితాలోనిదని పేర్కొనబడినదని, ఈ షెడ్యూలులో రాష్ట్ర జాబితాలో పేర్కొన్న శాంతి భద్రతల అంశం ఈ కేంద్ర సాయుధ దళాలకు మినహాయింపబడిందని ఆయన చెప్పారు. అందువల్ల రాష్ట్ర పరిఆర్డినెన్స్‌లను ఉపేక్షించవలసివస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పుడు కేరళలో కేంద్ర ప్రభుత్వ సంస్థల పరిరక్షణకు కేంద్ర రిజర్వు పోలీసులను పంపడంద్వారా కేంద్రం తీసుకున్న చర్య ఎంతమాత్రం అసాధారణంకాదని ఆయన వివరించారు.

"రాష్ట్రంలో అంతగా ముఖ్యంకాని కొన్ని రంగాలలో సమ్మెలు జరిగినప్పుడు మార్క్సిస్ట్ పార్టీ నాయకులైన గల కేరళ ప్రభుత్వం తీసుకొన్నచర్యలకంటే, తంతి, తపాలా, రైల్వేల వంటి అత్యవసర సర్వీసుల విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న చర్య తీవ్రమని నేను అనుకోడంలేదు అందువల్ల, రాష్ట్రప్రభుత్వం సమాయి నిరాకరణదోరణి అధికారంలో వున్న పార్టీల తీవ్రధోరణి నాలా చెడ్డది. ఇది సమాయ ఏ రాజకీయ కారణకు ఉదాహరణ మాత్రమేకాక, ఇక్కడ ప్రజల శ్రేయస్సుపట్ల రాష్ట్రప్రభుత్వానికి అసక్తిలేదనికూడా సూచిస్తున్నది" అని ఆయన ప్రకటించారు.

ఇతర సందర్భాలలో ఇతర రాష్ట్రాలలోకూడా కేంద్రరిజర్వు పోలీసుదళాలు వినియోగించబడినవని ఆయన తెలిపారు.

కేంద్రప్రభుత్వ సంస్థల నిర్వహణ విషయంలో అల్లర్లు జరిగితే కేంద్రప్రభుత్వం నిస్సహాయస్థితిలో వుండగలదని, రాష్ట్ర ప్రభుత్వంపై భారపడులుపడని అనుకోరాదని ఆయన అన్నారు. ఆర్డినెన్స్ నిబంధనల అమలులో కేంద్రప్రభుత్వానికి సహాయపడడానికి కేరళ ప్రభుత్వం అయిష్టంగా వున్నట్టు దాని ప్రకటనలు తెలుపుతున్నవని ఆయన చెప్పారు.

కురుక్షేత్రంలో 5 లక్షల మంది స్నానాలు

కురుక్షేత్ర, సెప్టెంబర్ 23 : సూర్యగ్రహణం సందర్భంగా పవిత్ర కురుక్షేత్ర జలాలలో నిన్న 5 లక్షల మంది స్త్రీలు, పురుషులు, పిల్లలు స్నానం చేశారు.

కురుక్షేత్ర జలాశయం ఒడ్డునగల గీతామందిర్‌నుండి గణగణమంటూ గంటలు మోగాయి. దిక్కులు పిక్కటిల్లేటట్లు శంఖారావములు వినవచ్చాయి.

పండితుల వేదమంత్రాల పఠనం మధ్య సాయంత్రం 4.40 గంటలకు సూర్యగ్రహణం ప్రారంభం కాగానే వేలాది భక్తులు రెండు జలాశయాలలోనూ స్నానాలు ప్రారంభించారు.

సూర్యగ్రహణం సమయంలో జలశయాలలో స్నానం చేసినవారికి వెయ్యి యజ్ఞాలు చేసిన పుణ్యం దక్కుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. నేటి సూర్యగ్రహణం కలియుగంలో అతి ముఖ్యమైన వాటిలో ఒకటి అని పండితులు చెబుతున్నారు. ఈ కారణంగా విశేషంగా యాత్రికులు వచ్చారు.

జలంధర్, సెప్టెంబరు 23 : పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన రాగానే గిల్ మంత్రివర్గంలో రెవిన్యూ మంత్రిగా ఉంటూ ఉండిన ఖేర్‌చంద్ గుప్తాకు తిరిగి తన పాత వృత్తిని అవలంబించవలసిన అవసరం ఏర్పడింది. భటిండా డిప్యూటీ కమిషనర్‌కు యీ మాజీ మంత్రి తాము అర్జీలు పెట్టుకునే వృత్తి నెరపేటందుకు లైసెన్సు యివ్వమని అర్జీ పెట్టుకున్నారు. మంత్రిగా పూర్వం ఈయన అర్జీ వ్రాస్తూ ఉండేవారు.

కేంద్ర ఉద్యోగుల ప్రతీకార చర్య

నిబంధనలమేరకు : ని: ఆంధ్రలోని కేంద్ర సిబ్బందిచే 24 నప్రభుత్వచర లనిరసనదినం

హైదరాబాద్, సెప్టెంబరు 23 : సమ్మె చేసిన ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వ చర్య కారణంగా నిరసనగా ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్ర ఉద్యోగులు ప్రతీకార చర్యలను తీసికోవలసినట్లు కేంద్ర ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి చెప్పారు ఈ ఉద్యోగులు నిబంధనలమేరకు పని ప్రారంభించి, ఈ నెల 26న ప్రభుత్వ శిక్షా చర్యల వ్యతిరేక దినంగా పరిగణించగలరని ఆయన అన్నారు.

ఇక్కడ నిన్న జరిగిన ఉద్యోగుల సభలో శ్రీ రెడ్డి మాట్లాడుతూ, సంయుక్త కార్యాచరణ సంఘం నిర్ణయాలను వివరించి, పోరాటం రెండవ దశకు ఎవరికి వారు సమాయత్తం కావలసివచ్చిందనీ, తుదకు నిరవధిక సమ్మెకుకూడా సిద్ధం కావలసిందనీ ఉద్యోగులను కోరారు.

తమ తమ కార్యాలయాలవద్ద లంచ్ వేళలలోను, పని గంటలు పూర్తయిన తర్వాతను ఈ నెల 26 వరకు ప్రదర్శనలు జరుపవలసినదిగా ఉద్యోగులను కార్యాచరణ సంఘం ఆదేశించింది. అందరు కేంద్ర ఉద్యోగులకు సంబంధించి ఒక సభను ఏర్పాటు చేయవలసినదిగా కేంద్ర కార్యాచరణ మండలి సూచించింది.

పోలీసు కాల్పులలో 26 మంది మరణించారని శ్రీ రెడ్డి అన్నారు. సమ్మెలో పాల్గొనని ఉద్యోగులను వేధింపులు చేయకుండా, వారిని కూడా తమతో కలుపుకొనడానికి ప్రయత్నించాలని ఉద్యోగులను శ్రీ రెడ్డి కోరారు.

కాలికట్‌లో 300 మంది రైల్వే ఉద్యోగులపై కేసులు

కాలికట్ : సమ్మె సందర్భంగా సుమారు మూడు వందలమంది రైల్వే ఉద్యోగులపై ఇరవై కేసులను రైల్వే పోలీసులు నమోదు చేశారు.

అస్సాం సర్కిలులో ఉద్యోగుల సంఘం చెప్పినట్లు తంతి, తపాలాశాఖ ఉద్యోగులు ఎవ్వరూ ఇంతవరకు బస్తర్ కాలేదని ఎన్నత అధికార వర్గాలవారు షిల్లాంగ్ చెప్పారు. అయితే తంతి, తపాలా బోర్డు ఆదేశాల ప్రకారం సస్పెన్షన్ నోటీసులను, పనివుండుంచి తొలగిస్తూ నోటీసులను జారీ చేస్తున్నట్లు ఈ వర్గాలవారు చెప్పారు.

గోవాలోని తంతి, తపాలా ఉద్యోగుల సంఘం సభ్యులంతా (3, 4 తరగతుల ఉద్యోగులు సహా) సమావేశమై నిన్నటినుంచి నిబంధనల మేరకు పనిచేయాలని నిశ్చయించుకున్నారు.

కేంద్ర ఉద్యోగుల పోరాటంలో సమైక్యతను వ్యక్తం చేసేందుకు ఈ నెల 28న ఢిల్లీలో, ఒక బహిరంగసభ జరపాలని వివిధ రాజకీయ పార్టీల, కార్మిక సంఘాల ప్రతినిధులు నిన్న నిర్ణయించారు.

చక్కెరపై కంట్రోలు పూర్తిగా రద్దుకు ఆంధ్ర ప్రభుత్వ సుముఖత

హైదరాబాద్, సెప్టెంబరు 23: చక్కెరపై కంట్రోలును పూర్తిగా తొలగించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.

అయితే, ఒక వేళ పాక్షిక కంట్రోలు విధానాన్ని కొనసాగించే పక్షంలో, చక్కెర కంట్రోలు ధర (కిలో 1—70)కు, స్వేచ్ఛా మార్కెట్ ధర కిలోకు 3 నుంచి 3—50)కు గల తేడాను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఢిల్లీలో నేడు, రేపు జరిగే ముఖ్యమంత్రుల, ఆహార మంత్రుల సమావేశంలో చక్కెరపట్ల రాష్ట్ర ప్రభుత్వ విధానం వెల్లడి కాగలదు.

ఆర్డినెన్సు అమలుకు కేరళ సంసిద్ధత:

అయితే తమ వైఖరి మారలేదని నంబూద్రిపాద్

త్రివేండ్రం, సెప్టెంబరు 23: అత్యవసర సర్వీసుల ఆర్డినెన్సుద్వారా గైకొనవలసిన చర్యలన్నింటికీ గైకొంటున్నట్లు కేరళ ప్రభుత్వం సెప్టెంబరు 18వ కేంద్రానికి వ్రాసిన లేఖవలన కేంద్ర ఉద్యోగుల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారినట్లుగాదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నిన్న ఇచ్చట పేర్కొన్నారు.

రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆహార మంత్రుల సమావేశంలో పాల్గొనటానికి ఢిల్లీ వెళ్ళటానికి ముందు శ్రీ నంబూద్రిపాద్ విలేఖరులతో ప్రసంగించారు. ఆయనతోబాటు రాష్ట్ర ఆహార మంత్రి శ్రీమతి గౌరీ కూడా వెడుతున్నారు.

సమ్మె ముందు ఉద్యోగులను అరెస్టు చేయటం అనవసరం అని రాష్ట్ర ప్రభుత్వం భావించి ఆ మేరకు కేంద్రం జారీ చేసిన ఆదేశం పాటించవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

"సమ్మె విషయంలో ఏమీ చేయకుండా వుండాలని మేము భావించలేదు. మా రాష్ట్ర పోలీసు బలగాన్నంతా సిద్ధంగా వుండవలసిందిగా హెచ్చరించాము. సమ్మె రోజు ప్రశాంతంగా గడిచి పోయేటట్లు చూడటమే మా బాధ్యత" అని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

ఆర్డినెన్సు రాజ్యాంగ విహితంకాదు అని ఎవరూ అనజాలరు. అయితే రాజ్యంగ ధర్మం ప్రకారం తుది నిర్ణయపు బాధ్యత కేంద్రానిదే అయినప్పటికీ రాష్ట్రాన్ని సంప్రదించటం సబబు.

"దేవుడే దిక్కు"

కేంద్రం ఈ విధంగా ఏకపక్షంగా వ్యవహరిస్తూ, రాష్ట్రాలలో కటినంగా వ్యవహరించదలచుకుంటే "ఈ అభాగ్య దేశానికి దేవుడే దిక్కు" అని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

కేంద్ర రిజర్వు పోలీసు దళాన్ని తమ రాష్ట్రానికి పంపటం విషయంలో గూడ తమ వ్యతిరేకత కొన్ని షరతులతో కూడినది అని కేరళ ముఖ్యమంత్రి అన్నారు. కొన్ని సందర్భాలలో కేంద్ర రిజర్వుదళం రావటం అనివార్యం. అయితే సమ్మె సందర్భంలో రిజర్వు దళాన్ని పంపిన పద్ధతినే తాము వ్యతిరేకిస్తున్నట్లు ఆయన వివరించారు.

సమ్మె సందర్భంలో ఢిల్లీలోకంటే కూడా కేరళలో పరిస్థితి మెరుగుగా వున్నది. సమ్మెలో పాల్గొన బోతున్నారనే నేరంపై కొందరిని అరెస్టుచేసి, కేసులు పెట్టటం రాష్ట్ర ప్రభుత్వానికి నచ్చలేదు. ఈ విషయాన్నే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలిపింది అని ఆయన వివరించారు.

ఆర్డినెన్సు వుల్లంఘింపబడినట్లు కేంద్ర ప్రభుత్వాధికారుల వద్దనుండి ఫిర్యాదులు అందగానే పోలీసులు కేసులు నెట్టారు. విద్రోహ చర్యలపట్ల రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటుంది అని ఆయన అన్నారు.

కేరళకు కేంద్ర రిజర్వు పోలీసు బలగాన్ని పంపటంలో అక్రమం ఏదీలేదని కేంద్ర న్యాయమంత్రి శ్రీ గోవింద మీనన్ చేసిన ప్రకటనపై ఒక విలేఖరి శ్రీ నంబూద్రిపాద్ దృష్టికి తీసుకుని రాగా, శ్రీ మీనన్ స్థాయికల రాజకీయ నాయకుడు కేంద్ర—రాష్ట్ర సంబంధాలను మొత్తంగా దృష్టిలో పెట్టుకుని ఆలోచించాలి అని అన్నారు.

కేంద్ర రిజర్వు పోలీసు దళాన్ని పంపటం వంటి విషయాలలో రాష్ట్రంతో కేంద్రం సంప్రదించాలని మాత్రమే తాము భావిస్తున్నట్లు ఆయన చెబుతూ, ఈ విషయంలో దేశ వ్యవహారాల మంత్రి రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించారేమో కనుగొనవలసిందిగా తాము శ్రీ గోవిందమీనన్‌ను కోరుతున్నట్లు శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

తమ ఉద్యోగుల సమ్మె సందర్భంలో ఒక వైఖరి, కేంద్ర ఉద్యోగుల సమ్మె సందర్భంలో వేరొక వైఖరి కేరళ ప్రభుత్వం అవలంభించినట్లు చేసిన విమర్శలకు శ్రీ నంబూద్రిపాద్ సమాధానం చెబుతూ, రాష్ట్ర ఉద్యోగులతో సంప్రదింపులు జరిపి వారి సమస్యలను పరిష్కరించినట్లు ఆయన అన్నారు.

కేంద్ర ఉద్యోగుల సమ్మె విషయంలో కొన్ని రాష్ట్రాలపై తమ నిర్ణయాలను రుద్దిన కేంద్ర ప్రభుత్వం, కేరళకు ఆహారం సరఫరా చేయజాలమని చెప్పిన రాష్ట్రాలను ఏమీచేయజాలక పోతుందని కేరళ ముఖ్యమంత్రి నిమర్శించారు.

చెక్ పై రష్యా దురాక్రమణ సమర్థించలేదు

చెకోస్లవేకియాకు సేనలు పంపిన రష్యా చర్యలు సమర్థించినప్పుడు, కేరళకు కేంద్ర రిజర్వు దళం వచ్చినప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తారు అని ఒక విలేఖరి ప్రశ్నించారు.

రష్యా చర్య దురదృష్టకరమనీ, గర్హనీయమని మార్క్సిస్టు పార్టీ స్పష్టం చేసింది. అయితే పశ్చిమ జర్మనీలో తల ఎత్తుతున్న దుష్టశక్తుల దృష్ట్యా రష్యా చర్య తప్పనిసరి చర్య, లేక తప్పనిసరి దుష్టచర్య అని తమ పార్టీ భావిస్తున్నట్లు శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

రవీంద్ర ఆర్ట్ పిక్చర్సు 'బంగారు గాజులు'

ప్రయోజన స్కీము దివ్యక్షములు 26-9-68

దినపత్రికలో చూడండి



అవునా నిజమేనా ఆశ్చర్యమేనా ఆనందమేనా ఆనందమేనా ఆనంద